RNI : APTEL/25/A0108

www.mahinewsindia.com

# మహి న్యూస్

MAHI NEWS

epaper: https://epaper.mahinewsindia.com

తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్,తెలంగాణ. సంపుటి : 02 సంచిక : 26, ఎడిటర్ : నీలి రామసుబ్బయ్య, పేజీలు : 8, వెల రూ. 2, /- బుధవారం - 29 - ఏప్రిల్ - 2026

published From : YSR Kadapa. circulated by Kurnool I Anantapuram I Chitoor I East & West Godavari I Guntur I Krishna I Nellore I Srikakulam I Visakhapatnam I Vijayanagaram I Prakasham & Hyderabad and Telangana

విలేకరులు కావలెను

మహి న్యూస్

ఆంధ్రప్రదేశ్‌లో వెలువడుతున్న మహి న్యూస్ తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ, మండలాల విలేకరులు కావలెను. తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలను రాయగలిగి ఉన్న వారికి, వార్తలను టైపు చేయగలిగి ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

-: సంప్రదించండి :-

9059585898

## 'ఆగేది లేదు.. 30 రోజుల్లోనే మళ్లీ'



- వైట్‌హౌస్ కరస్పాండెంట్స్ విందులో కాల్పుల కలకలం రేగి, ఉగ్రవాద ముప్పు పొంచి ఉన్నా.. అగ్రరాజ్య అధినేత డొనాల్డ్ ట్రంప్ మాత్రం ఏమాత్రం వెనక్కి తగ్గడం లేదు.

వైట్‌హౌస్ కరస్పాండెంట్స్ విందులో కాల్పుల కలకలం రేగి, ఉగ్రవాద ముప్పు పొంచి ఉన్నా.. అగ్రరాజ్య అధినేత డొనాల్డ్ ట్రంప్ మాత్రం ఏమాత్రం వెనక్కి తగ్గడం లేదు.వాషింగ్టన్ హిల్టన్ హోటల్‌లో అర్ధాంతరంగా ఆగిపోయిన 'వైట్ హౌస్ కరస్పాండెంట్స్ అసోసియేషన్' మిగతా 2లో

## ఇజ్రాయెల్ సైన్యానికి నెతన్యాహు గ్రీన్ సిగ్నల్

- పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరోసారి భగ్గుమన్నాయి.



- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చొరవతో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం పొడిగించిన కొద్ది రోజులకే ఇజ్రాయెల్, హిజ్బుల్లా మధ్య దాడులు మళ్లీ మొదలయ్యాయి.

జెరూసలేం: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరోసారి భగ్గుమన్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చొరవతో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం పొడిగించిన కొద్ది రోజులకే ఇజ్రాయెల్, హిజ్బుల్లా మధ్య దాడులు మళ్లీ మొదలయ్యాయి. కాల్పుల విరమణ ఉల్లంఘనలకు పాల్పడ్డారంటూ మిగతా 2లో

### ఇంధన కొరత ఏర్పడినందుకు

## చంద్రబాబు సిగ్గుపడాలి: షర్మిల

ఇంధన సంక్షోభంపై.. వైఎస్ షర్మిల సంచలన డిమాండ్

సమీక్షలు, సలహాలతో ఇంధన కొరత తీరదన్న షర్మిల

రాష్ట్రంలో 70 శాతం బంకులు మూతపడ్డాయని వ్యాఖ్య

కూటమి ప్రభుత్వ పాలనా వైఫల్యమని ఆరోపణ



రాష్ట్రంలో నెలకొన్న పెట్రోల్, డీజిల్ కొరతపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల తీవ్రంగా స్పందించారు. కేవలం సమీక్షలు, సలహాలతో ఇంధన కొరత తీరదని, 24 గంటల డెడ్ లైన్‌తో ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాల ని ఆమె డిమాండ్ చేశారు. మిగతా 2లో

### కేంద్ర పథకాల అమలులో

## ఏపీ ముందంజ

- ★ క్షేత్రస్థాయిలో సరఫరాను పర్యవేక్షించాలని కలెక్టర్లకు ఆదేశం
- ★ ప్రతీ 3 గంటలకు నివేదిక ఇవ్వాలని ఉన్నతాధికారులకు సూచన
- ★ కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- ★ విద్యుత్ శాఖపై ఆయన సమీక్ష నిర్వహించారు.
- ★ రాష్ట్రంలో విద్యుత్ కొనుగోలు ఖర్చులను తగ్గించి, వినియోగదారులపై భారం తగ్గించడమే తమ లక్ష్యమని సీఎం చంద్రబాబు అన్నారు.
- ★ యూనిట్ విద్యుత్ కొనుగోలు ధరను 4.60 రూపాయలకు తగ్గించేలా పక్కా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.
- ★ సంప్రదాయ ఇంధన వనరుల కంటే పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిని భారీగా పెంచడం ద్వారా దీర్ఘకాలిక ప్రయోజనాలు పొందవచ్చని చంద్రబాబు స్పష్టం చేశారు.
- ★ ఇంధన రంగంలో వస్తున్న అత్యాధునిక మార్పులపై పరిశోధనలు చేసేందుకు రాష్ట్రంలో ఒక ప్రత్యేక ఎనర్జీ యూనివర్శిటీని ఏర్పాటు చేయాలని చంద్రబాబు సూచించారు.

**మా లక్ష్యం అదే.. విద్యుత్ కొనుగోళ్లపై సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు**

**రాష్ట్రంలో ప్రత్యేక ఎనర్జీ యూనివర్శిటీ**

**"ప్రజలను ఇబ్బంది పెడితే అనుమతులు కట్"**

**రాష్ట్రంలో ఇంధన కొరతపై సీఎం చంద్రబాబు సమీక్ష**



రాష్ట్రంలో విద్యుత్ కొనుగోలు ఖర్చులను తగ్గించి, వినియోగదారులపై భారం తగ్గించడమే తమ లక్ష్యమని సీఎం చంద్రబాబు అన్నారు. విద్యుత్ శాఖపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ యూనిట్ విద్యుత్ కొనుగోలు ధరను 4.60 రూపాయలకు తగ్గించేలా పక్కా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సంప్రదాయ ఇంధన వనరుల కంటే పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిని భారీగా పెంచడం ద్వారా మిగతా 2లో

### మహిళా బిల్లుపై ప్రత్యేక అసెంబ్లీ ఎందుకు?

## బహిరంగ చర్చకు సిద్ధమా?



- మహిళా బిల్లుపై ప్రత్యేక అసెంబ్లీ సమావేశం సరికాదన్న సీపీఐ
- విపక్షాలను ఎండగట్టడం కాదని, బహిరంగ చర్చకు రావాలని డిమాండ్
- చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ప్రభుత్వానికి రామకృష్ణ సూచన
- డీలిమిటేషన్‌తో బిల్లును ముడిపెట్టి మోదీ డ్రామాలాడుతున్నారని విమర్శ

మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు వైఖరిని సీపీఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ తప్పుబట్టారు. మిగతా 2లో

### సింగపూర్‌లో డిజిటల్ పాలనపై

## ఏపీ మంత్రుల అధ్యయనం..

**'స్వర్ణాంధ్ర-2047' లక్ష్యంగా అడుగులు**

- ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రణాళికల్లో భాగంగా సింగపూర్‌లో జరుగుతున్న ఏపీ మంత్రుల ఉన్నత స్థాయి శిక్షణ కార్యక్రమం సోమవారంతో విజయవంతంగా ముగిసింది.
- ఏడో రోజున సింగపూర్ ప్రభుత్వ డిజిటల్ పరివర్తన, పౌర సేవల్లో సాంకేతికత వినియోగంపై మంత్రుల బృందం సమగ్ర అధ్యయనం చేసింది



సింగపూర్ ప్రభుత్వం అనుసరిస్తున్న 'డిజిటల్ టు ది కోర్, అండ్ సర్వ్ విత్ హార్ట్' అనే నినాదం మంత్రులను విశేషంగా ఆకర్షించింది. సింగపూర్ ప్రభుత్వ టెక్నాలజీ విభాగంలో సుదీర్ఘ అనుభవం ఉన్న టాన్ ఎంగ్ ఫెంగ్ మంత్రులకు అక్కడి డిజిటల్ వ్యూహాల గురించి వివరించారు. మిగతా 2లో

### దేశంలో ఏపీలో తప్ప

## ఏ రాష్ట్రంలోనూ లేని ఇంధన కొరత

**రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత కృతిమ సృష్టి**

- పెట్రోల్ డీలర్లతో కూటమి నాయకుల కుమ్మక్కు
- ఎన్నికల తర్వాత ఇంధన ధరలు పెరుగుతాయనే ఊహాగానాలు
- అలా వినియోగదారులను దోచుకునే కుట్రకు వ్యూహ రచన
- డీజిల్ దొరక్క మత్స్యకారులు, ఆటో కార్మికులకు ఉపాధి కరువు
- రాష్ట్రంలో 70 శాతం పెట్రోల్ బంకులకు నో స్టాక్ బోర్డులు




తాడేపల్లి. నెల్లూరు:రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న ఇంధన కొరత కూటమి ప్రభుత్వ కృతిమ సృష్టి మాత్రమే అని, పెట్రోల్ బంకుల డీలర్లతో కూటమి నాయకులు కుమ్మక్కై ఎన్నికలు అయిపోయిన వెంటనే ఇంధన ధరలు పెంచితే వినియోగదారులను మిగతా 2లో

### ఇప్పుడు వెళ్తున్నా..

## మళ్లీ ఆరోజు తిరిగి వస్తా



- ⌘ మే 4న బెంగాల్‌లో మిఠాయిలు పంచుతాం
- ⌘ బీజేపీ సీఎం ప్రమాణ స్వీకారానికి తాను బెంగాల్ వస్తానన్న మోదీ
- ⌘ దేశ ప్రజలే తన కుటుంబమని వెల్లడి
- ⌘ టీఎంసీ హయాంలో నేరస్థులు స్వేచ్ఛగా తిరుగుతున్నారని విమర్శలు

మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత రాష్ట్రమంతా మిఠాయిలు మిగతా 2లో

### సరఫరా లోపాల వల్లే

## కొన్ని బంకులు మూతపడ్డాయి




- ▸▸ ఏపీలో పలు చోట్ల పెట్రోల్ బంకుల మూత... క్లారిటీ ఇచ్చిన మంత్రి నాదెండ్ల
- ▸▸ రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత లేదన్న మంత్రి నాదెండ్ల
- ▸▸ కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- ▸▸ పెట్రోల్ బంకుల మూసివేతపై నివేదిక కోరిన సీఎం చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్, డీజిల్‌కు ఎలాంటి కొరత లేదని, ప్రజలు ఆందోళన చెందవద్దని పౌరసరఫరాల శాఖ మంత్రి మిగతా 2లో

- ➢ రాష్ట్రంలో వాహనదారులు గత మూడు రోజులుగా పెట్రోల్, డీజిల్ దొరక్క బంకుల వద్ద క్యూలు కడుతున్నారని, సరకుల రవాణా నిలిచి పోయిందని, కూలీలు పనుల్లేక ఇబ్బందులు పడుతున్నారని, అయినా 45 ఏళ్ల ఇండస్ట్రీ అని చెప్పుకునే చంద్రబాబు మాత్రం మొద్దు నిద్రపోతున్నారని వైఎస్సార్సీపీ నేత, మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) మచిలీపట్నంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్లో ధ్వజమెత్తారు.
- ➢ కేంద్రం తమ చేతుల్లో ఉందని చెప్పుకునే చంద్రబాబు... దాన్ని రాష్ట్రాన్ని చమురు ఇబ్బందుల నుంచి గట్టెక్కించడానికి ఎందుకు వాడటం లేదని పేర్ని నాని ప్రశ్నించారు.
- ➢ పేర్ని నాని ఇంకేమన్నారంటే..ఆంధ్రప్రదేశ్ లో గత మూడు రోజులుగా జనం పెట్రోల్, డీజిల్ కొరతతో ఇబ్బందులు పడుతున్నారు.
- ➢ 45 ఏళ్ల ఇండస్ట్రీ అని, దేశంలోనే నా కంటే అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి లేదని, ప్రధాని మోడీకి కూడా నాకన్నా ఎక్కువ ముందుచూపు లేదని చంద్రబాబు చెప్పుకుంటుంటారు.

### 'చమురు కష్టాల నుంచి జనాన్ని

## గట్టెక్కించలేరా బాబూ'

**కూటమి ప్రభుత్వంపై పేర్ని నాని ధ్వజం**

**కృష్ణా జిల్లాలోని మచిలీపట్నం నవీన్ మిట్టల్ కాలనీ**

**వీళ్ల కోతలకు రాష్ట్రంలో సొరకాయలు చాలవు.**

**ఏపీకి ఏముందని అడిగితే మా నాన్న చంద్రబాబు ఉన్నాడు**




రాష్ట్రంలో వాహనదారులు గత మూడు రోజులుగా పెట్రోల్, డీజిల్ దొరక్క బంకుల వద్ద క్యూలు కడుతున్నారని, సరకుల రవాణా నిలిచి పోయిందని, కూలీలు పనుల్లేక ఇబ్బందులు పడుతున్నారని, అయినా 45 ఏళ్ల ఇండస్ట్రీ మిగతా 2లో

### చేసేదేమీ లేక 'గూగుల్'

## క్రెడిట్ చోరీకి యత్నిస్తున్నారు




- ❖ విశాఖకు గూగుల్ రావడం వెనుక లోకేష్ కృషి ఉందన్న అనురాధ
- ❖ గూగుల్ ప్రాజెక్టును వైసీపీ అడ్డుకోవాలని చూసిందని ఆరోపణ
- ❖ ఇప్పుడు క్రెడిట్ దొంగిలించేందుకు వైసీపీ ప్రయత్నిస్తోందని ఆగ్రహం

విశాఖపట్నంకు ప్రపంచ ప్రఖ్యాత సంస్థ గూగుల్ ఏఐ హబ్ రావడం వెనుక ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ మిగతా 2లో

RNI : APTEL/25/A0108
www.mahinewsindia.com
# మహా న్యూస్
తెలుగు దినపత్రిక
epaper: https://epaper.mahinewsindia.com



## ‘ఆగేది లేదు.. 30 రోజుల్లోనే మళ్లీ’

(డబ్ల్యూహెచ్‌సీఏ) వార్షిక విందును రాబోయే 30 రోజుల్లోనే తిరిగి నిర్వహిస్తామని ఆయన ప్రకటించారు. ఇలాంటి బెదిరింపులు, దాడులు తన ముందస్తు ప్రణాళికలను ఏమాత్రం మార్చలేవని ఆయన స్పష్టం చేశారు.శనివారం రాత్రి జరిగిన ఈ ఘటనపై మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చాయి. విందులో పాల్గొన్న వందలాది మంది అతిథులు భోజనం చేయడం మొదలు పెట్టిన తరుణంలోనే.. బాంకెట్ హాల్ వెలుపల అకస్మాత్తుగా కాల్పుల శబ్దం వినిపించింది. దీంతో భద్రతా సిబ్బంది అప్రమత్తమై అధ్యక్షుడిని, ఆయన కుటుంబ సభ్యులను హూటాహుటిన సురక్షిత ప్రాంతానికి తరలించారు. విందు మధ్యలోనే ఆగిపోవడంతో అటు మీడియా వర్గాల్లో, ఇటు రాజకీయ ప్రముఖుల్లో నిరాశ నెలకొన్నప్పటికీ.. ట్రంప్ మాత్రం దాన్ని కొనసాగించాలని చెప్పారు. ఎవరొచ్చినా సరే నేను ఇక్కడి నుంచి కదలనంటూ పట్టుబట్టారు. కానీ సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లే.. సార్ మనం ఇక్కడి నుంచి వెళ్లిపోదామని చెబుతూ అక్కడి నుంచి తీసుకెళ్లారు. ఇలా సురక్షిత ప్రాంతానికి చేరిన తరుణంలోనే మరో 30 రోజుల్లోనే ఈ విందు మళ్లీ నిర్వహిస్తామని ప్రకటించారు.భద్రతాపరమైన ఇంతటి పెద్ద ప్రమాదం జరిగిన తర్వాత.. మళ్లీ అదే స్థాయిలో ఈ ఈవెంట్‌ను నిర్వహించడం సాధ్యమేనా అన్న ప్రశ్నకు సీక్రెట్ సర్వీస్ అధికారులు అత్యంత ధీమాతో సమాధానం అచ్చారు. అమెరికా సెక్యూరిటీ సర్వీస్ డైరెక్టర్ సీన్ కర్రన్ మీడియాతో మాట్లాడుతూ.. “అధ్యక్షుడు, క్యాబినెట్ మంత్రులు పాల్గొనే కార్యక్రమాల్లో భద్రతను పర్యవేక్షించడం మాకు నిత్యకృత్యం. ఇలాంటి సవాళ్లను మేము ప్రతిరోజూ ఎదుర్కొంటాము” అని పేర్కొన్నారు. భద్రతా వలయాలను మరింత పటిష్టం చేసి, ఈ ఈవెంట్‌ను విజయవంతంగా పూర్తి చేస్తామనే భరోసా ఇచ్చారు.తన రెండో పదవీకాలంలో మీడియా ప్రతినిధులతో సయోధ్య కుదుర్చుకోవడం కోసం ట్రంప్ ఈ విందులో పాల్గొనాలని నిర్ణయించుకున్నారు. అయితే షూటింగ్ ఘటనతో ఈ ప్రహసనం ఆగిపోయినా.. 30 రోజుల గడువు విధించడం ద్వారా ట్రంప్ తన మొండి ధైర్యాన్ని చాటుకున్నారు. సాధారణంగా ఇలాంటి ఘటనల తర్వాత భద్రతా సమీక్షల పేరుతో నెలల తరబడి కార్యక్రమాలు వాయిదా పడుతుంటాయి. కానీ ట్రంప్ మాత్రం ఏమాత్రం ఆలస్యం చేయకూడదని నిర్ణయించుకోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

## ఇజ్రాయెల్ సైన్యానికి నెతన్యాహు గ్రీన్ సిగ్నల్

ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు.. లెబనాన్‌లోని హిజ్బుల్లా స్థావరాలపై భారీ దాడులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో సరిహద్దుల్లో ఎప్పుడు ఏం జరుగుతుందోనని ప్రపంచం ఉత్కంఠగా ఎదురుచూస్తోంది.ఇజ్రాయెల్ ఉత్తర ప్రాంతం, అలాగే దక్షిణ లెబనాన్‌లోని తమ సైనిక స్థావరాలపై హిజ్బుల్లా రాకెట్లు, డ్రోన్లతో దాడులకు దిగడాన్ని ఇజ్రాయెల్ తీవ్రంగా పరిగణించింది. ఈ చర్యను బహిరంగ ఒప్పంద ఉల్లంఘనగా అభివర్ణిస్తూ, లెబనాన్‌లోని హిజ్బుల్లా లక్ష్యాలపై దాడులు చేయాలని శనివారం నెతన్యాహు ఇజ్రాయెల్ రక్షణ దళాలను (ఐడీఎఫ్) ఆదేశించారు. తమ భూభాగంపైకి వచ్చిన వైమానిక లక్ష్యాలను విజయవంతంగా అడ్డుకున్నామని సైన్యం ప్రకటించింది.ఇజ్రాయెల్ తాజా దాడుల్లో దక్షిణ లెబనాన్‌లో ఆరుగురు మరణించినట్లు లెబనాన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. నబతియే జిల్లాలోని యోహ్మోర్ అల్-షకీఫ్ గ్రామంలో జరిగిన రెండు వేర్వేరు దాడుల్లో ఒక ట్రక్కు, మోటార్ సైకిల్ ధ్వంసమై నలుగురు ప్రాణాలు కోల్పోగా, బింట్ జుబైల్ జిల్లాలోని సఫాద్ అల్-బత్తిఖ్ లో జరిగిన మరో దాడిలో ఇద్దరు మృతి చెందారు, 17 మంది గాయపడ్డారు. ఆయుధాలు తరలిస్తున్న సాయుధ వాహనాలను, హిజ్బుల్లా ఆపరేటివ్‌లను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు చేసినట్లు ఇజ్రాయెల్ సైన్యం స్పష్టం చేసింది.మరోవైపు, ఇజ్రాయెల్ దాడులకు ప్రతీకారంగానే తాము దక్షిణ లెబనాన్‌లోని ఇజ్రాయెల్ ఆర్మీ వాహనంపై దాడి చేశామని, ఇది కేవలం ఆత్మరక్షణ చర్య మాత్రమేనని హిజ్బుల్లా సమర్థించుకుంటోంది. ఏప్రిల్ 17న ప్రారంభమై, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటనతో ఇటీవల పొడిగించిన ఈ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉద్దేశపూర్వకంగా విచ్ఛిన్నం చేస్తున్నారని ఇరుపక్షాలు ఒకరినొకరు నిందించుకుంటున్నాయి. తాజా హింసతో ఈ శాంతి ఒప్పందం ప్రశ్నార్థకంగా మారింది.

## మహిళా బిల్లుపై ప్రత్యేక అసెంబ్లీ ఎందుకు?
## బహిరంగ చర్చకు సిద్ధమా?

ఈ మేరకు ఆయన ప్రకటన విడుదల చేశారు.మహిళా రిజర్వేషన్ బిల్లుపై చర్చించేందుకు ప్రత్యేకంగా అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పాటు చేసి, విపక్షాలను ఎండగడతామని సీఎం చంద్రబాబు నాయుడు చెప్పడం సరికాదన్నారు. ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే, అన్ని రాజకీయ పార్టీలను ఆహ్వానించి బహిరంగ చర్చకు సిద్ధం కావాలని ఆయన డిమాండ్ చేశారు.మహిళా బిల్లు విషయంలో ప్రతిపక్షాల వైఖరిని ప్రజల ముందు ఉంచేందుకు ప్రత్యేక అసెంబ్లీ సెషన్ ఏర్పాటు చేస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించిన నేపథ్యంలో రామకృష్ణ ఈ వ్యాఖ్యలు చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు 2023లోనే పార్లమెంటు ఆమోదం పొందగా, ఆ బిల్లును ఇన్నాళ్లు పెండింగ్‌లో పెట్టిన ప్రధాని మోదీ, ఇప్పుడు డీలిమిటేషన్‌తో ముడిపెట్టి డ్రామాలాడుతున్నారని విమర్శించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రతిపక్షాలను రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నారని రామకృష్ణ అన్నారు.డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర నష్టం జరుగుతుందని అందరూ చెబుతున్నా.. సీఎం చంద్రబాబుకు మాత్రం మోదీ, అమిత్‌షాలు ఏమి చెబితే అదే వేదవాక్కుగా కనిపించడం విచారకరమని రామకృష్ణ తన ప్రకటనలో పేర్కొన్నారు. మహిళా బిల్లు అంశాన్ని రాజకీయ లబ్ధి కోసం కాకుండా, దాని అమలుపై దృష్టి పెట్టాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు.

## ఇప్పుడు వెళ్తున్నా.. మళ్లీ ఆరోజు తిరిగి వస్తా

పంచుతామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి తాను తిరిగి బెంగాల్ వస్తానని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో నేడు బారక్‌పూర్‌లో ఏర్పాటు చేసిన చివరి ర్యాలీలో మాట్లాడుతూ, బీజేపీ అధికారంలోకి వస్తుందనే ఉత్సాహంతో తాను ఢిల్లీకి వెళుతున్నానని అన్నారు.తాను హెలిప్యాడ్ దిగి వస్తుంటే దాదాపు 2 కిలోమీటర్ల మేర ప్రజలు ఎదురుచూస్తూ ఉన్నారని తెలిపారు. తనను ఆశీర్వదించడానికి ఇంతమంది ప్రజలు వస్తారని ఊహించలేదని అన్నారు. రాజకీయాల్లోకి వచ్చి బీజేపీలో చేరిన తర్వాత ఒక కార్యకర్తగా పార్టీ ఏది చేయమన్నా అది చేశానని అన్నారు. తనకు ప్రత్యేకంగా ఒక కుటుంబం అంటూ లేదని, దేశ ప్రజలే తన కుటుంబమని వ్యాఖ్యానించారు.గత నాలుగు దశాబ్దాలుగా తాను దేశంలోని ప్రతి ప్రాంతంలో పర్యటిస్తున్నానని మోదీ అన్నారు. ఈ రోడ్డు షోలే తనకు పుణ్యయాత్రలని వ్యాఖ్యానించారు. నాడు టీఎంసీ అధికారంలోకి రావడానికి కారణమైన ‘మా-మాటి-మనుష్’ నినాదాన్ని వారు వదిలివేశారని ఆరోపించారు. ఎన్నికల ప్రచారం సమయంలో వారు ఒక్కసారి కూడా ఈ నినాదాన్ని ప్రస్తావించకపోవడం ఆశ్చర్యంగా ఉందని అన్నారు.ఆ పార్టీ నేతలు రాష్ట్రాభివృద్ధిని పక్కన పెట్టి దూషణలు, బెదిరింపు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. టీఎంసీ పాలనలో మహిళలపై గతంలో ఎన్నడూ లేనివిధంగా దాడులు జరిగాయని మండిపడ్డారు. నేరస్థులు స్వేచ్ఛగా తిరుగుతున్నారని ఆరోపించారు. తాము అధికారంలోకి రాగానే నిందితులను వదిలిపెట్టేది లేదని ప్రధాని మోదీ అన్నారు.పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల రెండో విడత ప్రచారానికి మరి కొద్ది గంటల్లోనే తెరపడనుంది. ర్యాలీలు, రోడ్‌షోలతో విస్తృత ప్రచారం సాగించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ (గ్రీవీ వీశీఒఱ) సోమవారం నాడు బరాక్‌పూర్‌లో నిర్వహించిన ప్రచార ర్యాలీలో పాల్గొన్నారు. రాష్ట్రంలో బీజేపీ చక్కటి ఫలితాలు సాధిస్తుందనే నమ్మకం ఉందని చెప్పారు. బెంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేయనుందనే సంకేతాలు ఇస్తూ, బీజేపీ ప్రమాణస్వీకార కార్యక్రమానికి మళ్లీ వస్తానని ప్రధాని తెలిపారు.‘ఈ ఎన్నికలకు సంబంధించి ఇదే నా చివరి ప్రచార ర్యాలీ. మే 4న ఫలితాలు వెలువడిన తర్వాత బీజేపీ ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారానికి కచ్చితంగా వస్తాననే నమ్మకంతో తిరిగి వెళ్తున్నారు. హెలిపాడ్ నుంచి నేను రెండు కిలోమీటర్లు ప్రయాణం చేసి ఇక్కడకు వచ్చాను. దారికి రెండు వైపులా వేలాది మంది ప్రజలు బారులు తీరారు. ఇంత పొద్దున్నే జనం పెద్ద సంఖ్యలో నన్ను ఆశీర్వదించడానికి వస్తారని ఊహించలేదు’ అని మోదీ ఆనందం వ్యక్తం చేశారు.అధికార తృణమూల్ కాంగ్రెస్‌పై మోదీ విమర్శలు గుప్పించారు.

## చేసేదేమీ లేక ‘గూగుల్’ క్రెడిట్ చోరీకి యత్నిస్తున్నారు

అవిరళ కృషి ఉందని, అయితే ఇప్పుడు ఆ క్రెడిట్‌ను దొంగిలించేందుకు వైసీపీ నీచంగా ప్రయత్నిస్తోందని ఏపీ శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఒకప్పుడు గూగుల్ ప్రాజెక్టును అడ్డుకునేందుకు కోర్టుల్లో పిటిషన్లు వేసి, వ్యతిరేకించిన వారే నేడు సిగ్గులేకుండా క్రెడిట్ కోసం పాకులాడుతున్నారని, ‘క్రెడిట్ చోరీ’ వైసీపీ సిద్ధాంతమని ఆమె విరుచుకుపడ్డారు. సోమవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు.ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ, “ఉత్తరాంధ్రను ఆర్థికంగా, సాంకేతికంగా అగ్రగామిగా నిలపాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పం. 2014లోనే విశాఖను గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ హబ్‌గా మార్చేందుకు ఆయన పునాదులు వేశారు. ఆయన కృషితో ఎన్నో అంతర్జాతీయ సంస్థలు తరలివచ్చి, వేలాది మంది యువతకు ఉద్యోగాలు వచ్చాయి. కానీ, 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక ఉత్తరాంధ్ర అభివృద్ధి పూర్తిగా స్తంభించింది.

## సరఫరా లోపాల వల్లే కొన్ని బంకులు మూతపడ్డాయి

నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. రాష్ట్రంలోని కొన్ని పెట్రోల్ బంకులు ‘నో స్టాక్’ బోర్డులు పెట్టడం, ప్రజలు క్యూలలో నిలబడటం వంటి పరిణామాలపై ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. కేవలం సరఫరా లోపాల కారణంగానే కొన్నిచోట్ల ఇబ్బందులు తలెత్తాయని, ఇంధన నిల్వలకు లోటు లేదని ఆయన తెలిపారు. కొందరు వ్యాపారులు ఉద్దేశపూర్వకంగా కృత్రిమ కొరతను సృష్టిస్తూ బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడుతున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సరఫరా వ్యవస్థకు ఆటంకాలు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఆయిల్ డిపోలతో పాటు ప్రైవేట్ కంపెనీల అవుట్‌లెట్లను కూడా జిల్లా అధికారులు నిరంతరం తనిఖీ చేయాలని సూచించారు. పెట్రోల్ బంకుల వద్ద శాంతిభద్రతల సమస్యలు రాకుండా పోలీసులతో సమన్వయం చేసుకోవాలని కోరారు.ఈ అంశంపై ఎంపీ పురందేశ్వరి కూడా స్పందిస్తూ, కొన్ని ఏజెన్సీలు కృత్రిమ కొరత వాతావరణాన్ని సృష్టిస్తున్నాయని విమర్శించారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని, పెట్రోల్ బంకుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆమె సూచించారు.కాగా, రాష్ట్రంలో పెట్రోల్ బంకుల మూసివేతలపై సాయంత్రంలోగా నివేదిక సమర్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

## కేంద్ర పథకాల అమలులో ఏపీ ముందంజ

దీర్ఘకాలిక ప్రయోజనాలు పొందవచ్చని చంద్రబాబు స్పష్టం చేశారు.ఇంధన రంగంలో వస్తున్న అత్యాధునిక మార్పులపై పరిశోధనలు చేసేందుకు రాష్ట్రంలో ఒక ప్రత్యేక ఎనర్జీ యూనివర్శిటీని ఏర్పాటు చేయాలని చంద్రబాబు సూచించారు. భవిష్యత్తు అంతా విద్యుత్ వాహనాలదేనని , వీటి వినియోగంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులకు తెలిపారు. పర్యావరణ హితమైన రవాణా వ్యవస్థను ప్రోత్సహించడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించవచ్చని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వ పథకాలైన పీఎం సూర్య ఘర్, కుసుమ్ (ఖఖూఖవీ) అమలులో ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉండాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత కాలంలోగా చేరుకునేలా కార్యాచరణ ఉండాలని, క్షేత్రస్థాయిలో ఈ పథకాల ప్రయోజనాలను ప్రజలకు చేరవేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. విద్యుత్ శాఖలో జవాబుదారీతనం పెంచడం ద్వారా మెరుగైన సేవలు అందించాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.రాష్ట్రంలో నెలకొన్న పెట్రోల్, డీజిల్ కొరతపై ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతరం అధికారులకు దిశానిర్దేశం చేస్తున్నారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు ఆయన సోమవారం నాడు కూడా ఉన్నతాధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇంధన సరఫరాను సాధారణ స్థితికి తెచ్చేందుకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు తక్షణమే ఆయిల్ డిస్పాచ్ సెంటర్లకు స్వయంగా వెళ్లి సరఫరాను పర్యవేక్షించాలని సీఎం ఆదేశించారు. జిల్లాల్లో పరిస్థితులను ఆర్టీజీ సెంటర్ ద్వారా నిరంతరం గమనిస్తూ, ప్రతీ 3 గంటలకు ఒకసారి తనకు నివేదిక అందించాలని మంత్రులను, అధికారులను ఆదేశించారు. ఆయిల్ డిపోల నుంచి రిటైల్ బంకులకు ట్యాంకర్లు ఎలాంటి జాప్యం లేకుండా చేరేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఎవరైనా బ్లాక్ మార్కెట్‌కు పాల్పడినా, కృత్రిమ కొరత సృష్టించాలని చూసినా వారిపై కఠిన చర్యలు తప్పవని చంద్రబాబు హెచ్చరించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు.ఈ టెలీకాన్ఫరెన్స్‌లో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, పలు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, సివిల్ సప్లైస్ ఉన్నతాధికారులు, పెట్రోలియం కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయిల్ కంపెనీల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇంధన కొరతపై అధికారులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.గత కొన్ని రోజులుగా పెట్రోల్ బంకులకు క్రెడిట్ సౌకర్యాన్ని నిలిపివేయడంపై న్యూజా, ఖాజా , దూజా ప్రతినిధులను ఆయన నేరుగా ప్రశ్నించారు. ఈ నిర్ణయం వల్ల ప్రజలు, ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనిని ఎంతమాత్రం సహించేది లేదని స్పష్టం చేశారు.

**నివేదికలు వద్దు, ఫలితాలు కావాలి!**

సమావేశంలో ఆయిల్ కంపెనీల ప్రతినిధులు సాంకేతిక అంశాలు , అంతర్గత విధానాల గురించి వివరిస్తూ నివేదికలు సమర్పించేందుకు ప్రయత్నించగా, సీఎం చంద్రబాబు వాటిని తోసిపుచ్చారు. “నాకు నివేదికలు వద్దు, క్షేత్రస్థాయిలో ఫలితాలు కావాలి. బంకులకు ఇంధన సరఫరా సజావుగా సాగాలి” అని ఆయన కరాఖండిగా చెప్పారు. ప్రజలకు ఇబ్బంది కలకుండా క్రెడిట్ సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.

**అనుమతులపై పునరాలోచన**

ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని ఉపయోగించుకుంటూ, అవసరమైన సమయంలో ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం సరైంది కాదని సీఎం అభిప్రాయపడ్డారు. కంపెనీలు తమ మొండి వైఖరిని వీడకపోతే, రాష్ట్రంలో వారు నడుపుతున్న కార్యకలాపాలకు సంబంధించిన అనుమతులు, ఇతర సౌకర్యాల విషయంలో ప్రభుత్వం తీవ్రమైన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని, అవసరమైతే అనుమతులను పునరాలోచించాల్సి వస్తుందని హెచ్చరించారు. రేపటిలోగా రాష్ట్రంలో డీజిల్, పెట్రోల్ సప్లై పెరగాలని, ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యను చక్కదిద్దేందుకు టాస్క్ ఫోర్స్, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని అధికారుల్ని ఆదేశించారు. ప్రతీ బంక్ వద్ద రెవెన్యూ, పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయాలని, బ్లాక్ లో అమ్మకాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, తెల్లారేసరికి ఎక్కడా నో స్టాక్ బోర్డులు కనిపించకూడదని ఆదేశాల్లో పేర్కొన్నారు.“చనిపోయిన శవానికి ఎంత అలంకరణ చేసినా ప్రయోజనం ఉండదు.. బీఆర్ఎస్ పరిస్థితి కూడా ఇప్పుడు అలాగే ఉంది” అంటూ విరుచుకుపడ్డారు.పదేళ్ల అహంకార పూరిత పాలన వల్లే ప్రజలు ఆ పార్టీని తిరస్కరించారని, దాని మనుగడే ప్రశ్నార్థకమైం దని వ్యాఖ్యానించారు. ఇదే క్రమంలో కల్వకుంట్ల కవిత ప్రకటించిన కొత్త పార్టీపై పరోక్షంగా సెటైర్లు వేస్తూ.. రాష్ట్రంలో కొత్త పార్టీ పెట్టాల్సిన అవసరమే లేదని, అసలు ఉన్న పార్టీయే (బీఆర్ఎస్) ఉంటుందో, ఊడుతుందో తెలియని స్థితిలో ఉందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర రాజకీయాల్లో కొత్త పార్టీలకు ప్రజలు అవకాశం ఇవ్వరని ఆయన ధీమా వ్యక్తం చేశారు.రాష్ట్రంలో కొత్త పార్టీ పెట్టాల్సిన అవసరం ఏముందని సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇవాళ శాసనమండలిలో నూతన ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం సీఎం రేవంత్ మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్‌లో మాట్లాడుతూ..బీఆర్ఎస్ పార్టీ భవిష్యత్తుపై ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో పెను దుమారం రేపుతున్నాయి. చనిపోయిన శవానికి ఎంత అలంకరణ చేసినా ప్రయోజనం ఉండదు.. బీఆర్ఎస్ పార్టీ పరిస్థితి కూడా ఇప్పుడు అలాగే ఉందని అన్నారు. ఆ పార్టీకి ఇక భవిష్యత్తు లేదని, దాని మనుగడ ప్రశ్నార్థకమైందని కామెంట్ చేశారు.గత పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ నాయకులు అధికారాన్ని అడ్డం పెట్టుకుని అహంకారంతో వ్యవహరించారని, అందుకే ప్రజలు వారిని భరించలేక అధికారం నుంచి దించేశారని సీఎం గుర్తు చేశారు. రాష్ట్రంలో కొత్త పార్టీకి అసలు పనే లేదని, ప్రస్తుతం ఉన్న బీఆర్ఎస్ పార్టీనే ఉంటుందా.. ఊడుతుందా అనే స్థితికి చేరుకుందని కవిత పెట్టిన కొత్త పార్టీపై పరోక్షంగా సీఎం రేవంత్ రెడ్డి సెటైర్లు వేశారు.ఎమ్మెల్సీలుగా మంత్రి అజారుద్దీన్, ప్రొ.కోదండరామ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఇవాళ వారి చేత శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ ప్రమాణం చేయించారు.ఈ ప్రమాణ స్వీకారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు హాజరయ్యారు. కాగా గత కొంత కాలంగా తెలంగాణ గవర్నర్ కోటా ఎమ్మెల్సీల భర్తీ తీవ్ర ఉత్కంఠ రేపిన సంగతి తెలిసిందే. ఈ కోటాలో రాష్ట్ర మంత్రి మహమ్మద్ అజారుద్దీన్, ప్రొఫెసర్ కోదండరామ్?ల నియామకానికి రాష్ట్ర కేబినెట్ ఆమోదించినా ఈ ఫైల్ గవర్నర్ వద్ద ఇన్నాళ్లు పెండింగ్?లో ఉంది.

## ‘చమురు కష్టాల నుంచి జనాన్ని గట్టెక్కించలేరా బాబూ’

అని చెప్పుకునే చంద్రబాబు మాత్రం మొద్దు నిద్రపోతున్నారని వైఎస్సార్సీపీ నేత, మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) మచిలీపట్నంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్లో ధ్వజమెత్తారు. కేంద్రం తమ చేతుల్లో ఉందని చెప్పుకునే చంద్రబాబు... దాన్ని రాష్ట్రాన్ని చమురు ఇబ్బందుల నుంచి గట్టెక్కించడానికి ఎందుకు వాడటం లేదని పేర్ని నాని ప్రశ్నించారు. పేర్ని నాని ఇంకేమన్నారంటే..ఆంధ్రప్రదేశ్ లో గత మూడు రోజులుగా జనం పెట్రోల్, డీజిల్ కొరతతో ఇబ్బందులు పడుతున్నారు. 45 ఏళ్ల ఇండస్ట్రీ అని, దేశంలోనే నా కంటే అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి లేడని, ప్రధాని మోడీకి కూడా నాకన్నా ఎక్కువ ముందుచూపు లేదని చంద్రబాబు చెప్పుకుంటుంటారు. ఆయన కుమారుడు లోకేష్ ను అడిగితే ఏపీకి ఏముందని అడిగితే మా నాన్న చంద్రబాబు ఉన్నాడు చాలు అంటారు. వీళ్ల కోతలకు రాష్ట్రంలో సొరకాయలు చాలవు. ఇన్ని డబ్బాలు కొట్టుకునే వాళ్లు రాష్ట్రాన్ని ఎందుకింత దుస్థితిలోకి నెడుతున్నారు?పెట్రోల్, డీజిల్ లకు పెట్రోల్ బంకుల్లో జనం బారులు తీరితే మీకు కనపడేది క్యూలు మాత్రమే .. కానీ ఈ ఆగచాట్ల మాటున పేద, మధ్యతరగతి జనాల బతుకులు నలిగిపోతున్నాయన్న స్పృహ చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్‌కు లేకుండా పోతోంది. పౌరసరఫరాలశాఖ అధికారులతో నిన్న సీఎం చంద్రబాబు సమీక్ష పెట్టిన తర్వాత చమురు కష్టాలు ఇంకా పెరిగాయి. ఇవాళ కూరగాయలు, మామిడి పళ్లు, సరుకులు రవాణా చేయాలంటే డీజిల్ లేని పరిస్థితి నెలకొంది. డీజిల్ లేక కాంక్రీట్ మిక్సర్లు ఆడటం లేదు, కూలీలకు పని దొరకట్లేదు, లిఫ్ట్ లు ఆడట్లేదు. ఇదంతా బ్లాక్ మార్కెటీర్లకు పండగలా మారింది. రాష్ట్రంలో సమస్యలు పరిష్కరించలేని మీ అనుభవం ఎవరికి కావాలి?కేంద్రంలో నడుస్తున్న మోడీ ప్రభుత్వం మా భుజాల మీద ఉందని చంద్రబాబు చెప్తారు. ఆంధ్రప్రదేశ్ లో కూటమి ఎంపీల మీదే కేంద్ర ప్రభుత్వం నడుస్తున్నప్పుడు రాష్ట్రం కోసం మీ పలుకుబడి వాడలేరా ? చంద్రబాబు తన పలుకుబడిని హద్దుల్లేని అప్పులు తీసుకురావడానికి లేదా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల మీద ఈడీ సోదాలు చేయించడానికి వాడుతున్నారు. ఇది మేం చెప్పడం లేదు, సాక్ష్యాత్తు చంద్రబాబు తమ్ముడే చెప్తున్నారు. ప్రజల బాగోగులు పట్టించుకోని మీరు ప్రభుత్వాన్ని ఎందుకు నడుపుతున్నారు ? ఇక్కడ ఓటు కూడా లేని వాళ్లు ఆంధ్రప్రదేశ్ ఇన్ సేఫ్ హ్యాండ్స్ అని ప్రకటనలు చేస్తుంటారు. చంద్రబాబుకు ఉన్న అధికార బలాన్ని రాష్ట్రంలో సమస్యల పరిష్కారానికి కదా వాడుకోవాలి. కానీ చంద్రబాబు 45 ఏళ్ల అనుభవం ఎందుకూ పనికి రాకుండా పోతోంది. 2047కి రాష్ట్రాన్ని ఉద్ధరిస్తానంటున్న చంద్రబాబు.. ఇవాళ ప్రజల కష్టాలు చూడరా ? 2047 వరకూ ఎవరు బతికి ఉంటారు ? ఇప్పుడు బతికి ఉన్న సమస్యలు ముందు పరిష్కరించండి.రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరతతో జనం ఇబ్బందులు ఎదుర్కుంటుంటే... పది రోజుల నుంచి నారా లోకేష్ నాయుడు గారు కనిపించడం లేదంటున్నారు. పది రోజుల నుంచీ లోకేష్ కనబడరు, పవన్ కళ్యాణ్ కు ఆరోగ్యం బాగోదు, చంద్రబాబు చేయలేకపోతున్నారు. తక్షణం చంద్రబాబు మేల్కోవాలి. ఈ సొరకాయ కోతలు ఆపి మోడీతో మాట్లాడి రాష్ట్రంలో ఉన్న పెట్రోల్, డీజిల్ ఇబ్బందుల నుంచి ప్రజల్ని గట్టెక్కించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం., కరగ్రహారం జగనన్న లే అవుట్లను మాజీ మంత్రి పేర్ని నాని పరిశీలించారు. దీనిలో భాగంగా పేర్ని నాని మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ‘ ఎన్నికల ముందు చంద్రబాబు అబద్ధపు హామీలిచ్చారు. పేదలకు మూడు సెంట్లు ఇస్తానన్న హామీని విస్మరించారు. వైఎస్సార్, వైఎస్ జగన్ పేదవాడి సొంతింటి కల నెరవేర్చారు. పదివేల కోట్ల రూపాయలతో రాష్ట్రవ్యాప్తంగా 31 లక్షల సొంతింటి ఆకాంక్షను నెరవేర్చిన పార్టీ వైఎస్సార్‌సీపీ. మచిలీపట్నంలో 16 వేల మందికి ఒకే ప్రాంతంలో ఇళ్ల స్థలాలు అందించాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి జగనన్న కాలనీలను నిర్వీర్యం చేస్తోంది. జగనన్న కాలనీలో ఇంటి నిర్మాణాలు జరగని ఖాళీ స్థలాలను కొల్లు రవీంద్ర రద్దు చేస్తానని ప్రకటన చేయడం దారుణం. మచిలీపట్నంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జగనన్న ఇళ్ల స్థలాల లబ్ధిదారులకు వైఎస్సార్‌సీపీ తరపున హామీ ఇస్తున్నాం.ఏ ఒక్క లబ్ధిదారుడి స్థలాన్ని కూడా ప్రభుత్వం స్వాధీనం చేసుకోకుండా వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుంది. పేదల ఇళ్లను స్వాధీనం చేసుకుని కూటమి నేతలు లబ్ధి పొందాలనుకుంటున్నారు. కూటమి నేతల యత్నాలను అడ్డుకునేలా పేదల తరపున న్యాయపోరాటం చేసేందుకు మా పార్టీ సిద్ధంగా ఉంది. కూటమి దురాగత పాలనకు ఇప్పటికే రెండేళ్లు ముగిశాయి.

## సింగపూర్‌లో డిజిటల్ పాలనపై ఏపీ మంత్రుల అధ్యయనం..

**సింగ్‌పాస్ ప్రాముఖ్యం..**

సింగపూర్ పౌరులు, నివాసితులకు అందించే అత్యంత సురక్షితమైన డిజిటల్ గుర్తింపు కార్డు సింగ్‌పాస్. దీని ద్వారా ప్రభుత్వ సేవలను అత్యంత వేగంగా, భద్రంగా ఎలా పొందవచ్చో మంత్రులు తెలుసుకున్నారు.

**హెల్త్‌హబ్..**

పౌరుల సమగ్ర మెడికల్ రికార్డ్స్, వైద్య చరిత్రను డిజిటల్ రూపంలో భద్రపరిచే యాప్ హెల్త్‌హబ్. ఎక్కడ ఉన్నా తమ ఆరోగ్య సమాచారాన్ని చూసుకునే వెసులుబాటు కల్పించే ఈ విధానంపై ఆసక్తి కనపరిచారు. నగర పాలనలో డిజిటల్ పబ్లిక్ సర్వీస్ విధానాలను ఎలా అనుసంధానం చేయాలనే అంశంపై చర్చించారు.

**స్వర్ణాంధ్ర - 2047 విజన్..**

సింగపూర్‌లో నేర్చుకున్న ఉత్తమ విధానాలను ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ముఖ్యంగా ‘స్వర్ణాంధ్ర - 2047’ విజన్‌లో భాగంగా రాష్ట్రంలో డిజిటల్ మౌలిక సదుపాయాల కల్పన, పారదర్శకమైన, వేగవంతమైన డిజిటల్ పౌర సేవలు, ఆరోగ్య రంగంలో సమగ్ర డిజిటల్ డేటా నిర్వహణ వంటి అంశాలపై దృష్టి సారించనున్నారు. ఏడు రోజుల పాటు జరిగిన ఈ శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన మంత్రులకు సింగపూర్ కోపరేషన్ ఎంటర్‌ప్రైజెస్ ప్రతినిధులు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా తమకు విలువైన సమాచారాన్ని అందించిన టాన్ ఎంగ్ ఫెంగ్‌ను మంత్రులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.తెలిపారు. నాలుగు కోట్ల గొంతులను ఏకం చేసి విప్లవ శంఖం మోగించిన ధిక్కార వేదిక, సమైక్య సంకెళ్లను తెంచి స్వరాష్ట్ర కాంక్షను సాకారం చేసిన యుద్ధ గీతిక బీఆర్ఎస్ అన్నారు. పదేళ్ల పాలనతో ఉద్యమ తెలంగాణను ఉజ్వల తెలంగాణగా తీర్చిదిద్దిన అభివృద్ధి పతాక, తెలంగాణ జాతి ఆత్మగౌరవ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన గులాబీ దీపిక, ప్రజల విశ్వాసానికి ప్రతీక అని పేర్కొన్నారు.పాపపు పాలనలో ప్రజల జీవితాలు నలిగిపోతున్న వేళ, ప్రజల గుండెల్లో మార్మోగుతున్నది ఒక్కటే నినాదం.. సంక్షేమం అడుగంటి, అభివృద్ధి నిలిచిపోయి, అరాచకం తాండవం చేస్తున్న కాలంలో వినిపిస్తున్నది ఒక్కటే ఆవాజ్.. ‘రేవంత్ పోవాలి.. కేసీఆర్ రావాలి’ అనేది జనంలో మార్మోగుతోందని స్పష్టం చేశారు. పోరాటాల పునాది మీద పుట్టి, ప్రజల విశ్వాసంతో ఎదిగి, ప్రతి గుండెలో నాటుకుపోయిన గులాబీ శక్తి మన బీఆర్ఎస్. గులాబీ జెండా సగర్వంగా ఎగిరే రోజు ఎంతో దూరంలో లేదన్నారు. నిలిచిపోయిన తెలంగాణ ప్రగతి రథం మళ్లీ పరుగులు తీసే రోజు ఎంతో దూరంలో లేవని పేర్కొన్నారు.

## దేశంలో ఏపీలో తప్ప ఏ రాష్ట్రంలోనూ లేని ఇంధన కొరత

దోచుకునేందుకు కాచుకుని కూర్చున్నారని మాజీ మంత్రులు వెల్లంపల్లి శ్రీనివాస్, కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మూడు రోజులుగా 70 శాతం పెట్రోల్ బంకులకు నో స్టాక్ బోర్డులు కనిపిస్తున్నా, ముఖ్యమంత్రి సమీక్ష చేసి సమస్యను పరిష్కరించకుండా అధికారులపై ఆగ్రహం, ఆవేశం అంటూ మీడియలో లీకులిస్తున్నాడని వారు ఆరోపించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని ఇంధన కొరత ఏపీలో మాత్రమే ఉందని గుర్తు చేశారు. తానే ఉండి ఉంటే, కరోనా వచ్చేదా? అని డాంభికాలు పలికిన చంద్రబాబు ఇప్పుడు ఏం సమాధానం చెబుతారని వెల్లంపల్లి శ్రీనివాస్, కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రశ్నించారు.రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ప్రజలకు క్యూలైన్ కష్టాలు తప్పడం లేదు. రైతులు విత్తనాలు, ఎరువుల కోసం.. జనం వంట గ్యాస్ కోసం క్యూలైన్లలో వేచి ఉండే దుస్థితి రాగా, ఇప్పుడు వాహనదారులకు ఆ కష్టాలు మొదలయ్యాయి. వరి కోతల సమయంలో డీజిల్ కొరత కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మత్స్యకారులు వేటకు వెళ్లే పరిస్థితి కనిపించక జనజీవనం స్తంభించిపోతోంది. కేంద్రంలో భాగస్వామ్యం లేకపోయినా తమిళనాడు, కర్నాటక, తెలంగాణలో ఇంధనం పుష్కలంగా దొరుకుతున్నా డబుల్ ఇంజిన్ సర్కార్ అని చెప్పుకుంటూ కొరత ఎందుకొచ్చిందో చంద్రబాబు సమాధానం చెప్పాలి.గడిచిన మూడు రోజులుగా రాష్ట్రంలో పెట్రోలు కోసం వినియోగదారులు కిలోమీటర్ల పొడవునా పెట్రోలు బంకుల వద్ద బారులు తీరుతున్న పరిస్థితులున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా ఉండటం లేదు. చీమ చిటుక్కుమంటే పబ్లిసిటీ కోసం మీడియా ముందుకొచ్చే చంద్రబాబు, పవన్ కళ్యాన్, లోకేష్‌లు ఎక్కడ చూసినా పెట్రోల్ బంకులు దగ్గర నోస్టాక్ బోర్డులు దర్శనమిస్తుంటే ఎందుకు పట్టించుకోవడం లేదు? వైయస్సార్సీపీ ఎంపీలు కేంద్ర మంత్రిని కలిసి పెట్రోల్ కొరతపై ప్రశ్నిస్తే మేం ఎక్కడా లోటు చేయడం లేదని సమాధానం చెప్పారు. పైగా దేశంలో ఏపీలో తప్ప ఎక్కడా పెట్రోల్ కొరత కనిపించడం లేదు. ఎన్డీఏ కూటమిలో కీలక భాగస్వాములుగా ఉండి, డబుల్ ఇంజిన్ సర్కార్ అని చెప్పుకునే చంద్రబాబు ఇంధన కొరతకు ఏం సమాధానం చెబుతారు? రాష్ట్రంలో 4500 పెట్రోల్ బంకులుంటే కనీసం 70 శాతం బంకుల్లో నోస్టాక్ బోర్డులు కనిపిస్తున్నాయి.విజయవాడ నగరంలోనే సగం బొంకులు మూసేశారు. కార్లకు రూ.1000, బైకులకు రూ.200కు మించి పెట్రోల్ పోయడం లేదు. ఇంధన కొరతతో జన జీవనం స్తంభించిపోయింది. ఇండిగో విమానాలు ఆగిపోతే తనకే మాత్రం సంబంధం లేకపోయినా మంత్రి నారా లోకేష్ సమీక్ష చేశాడని ఎల్లో మీడియా ఊదరగొట్టింది.

## ఇంధన కొరత ఏర్పడినందుకు చంద్రబాబు సిగ్గుపడాలి: షర్మిల

రాష్ట్రంలో 70 శాతం బంకులు మూతపడటం అత్యంత దారుణమని, దీనిని అత్యవసర పరిస్థితిగా గుర్తించి సరఫరాను పునరుద్ధరించాలని కోరారు.“దేశంలో ఎక్కడా లేని ఇంధన కొరత ఏపీలోనే ఏర్పడినందుకు చంద్రబాబు సిగ్గుపడాలి. ప్రజలను ఎర్రటి ఎండలో కిలోమీటర్ల మేర నిలబెట్టడం కూటమి పాలనా వైఫల్యానికి నిదర్శనం” అని షర్మిల మండిపడ్డారు. మోదీకి మద్దతు ఇచ్చి ప్రధాని పీఠంపై కూర్చోబెట్టినా రాష్ట్రానికి ఇంధన కష్టాలు రావడం బాధాకరమన్నారు. ఇంధన కొరత వల్ల నిత్యావసర వస్తువుల ధరలు పెరిగే ప్రమాదం ఉందని, ప్రభుత్వం వెంటనే నిద్రమత్తు వీడాలని హెచ్చరించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే అత్యవసర పరిస్థితిగా గుర్తించాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన తాము డిమాండ్ చేస్తున్నామని వైఎస్ షర్మిల అన్నారు.రాష్ట్రంలో నెలకొన్న పెట్రోల్ కొరతపై ఆమె స్పందించారు. డిమాండ్‌కి తగ్గ సప్లై ఉండేలా చర్యలు చేపట్టాలని, 24 గంటల డెడ్ లైన్‌లా ప్రభుత్వం పని చేయాలని ఆమె తెలిపారు. ఇంధనం కొరతకు లోపం ఎక్కడుందో గుర్తించాలన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరగకుండా అప్రమత్తం అవ్వాలని సూచించారు. ఇంధనం కొరత ప్రభావం ప్రజా జీవనంపై పడకుండా చూడాలన్నారు. రాష్ట్రంలో ఇంధన సంక్షోభంపై కూటమి ప్రభుత్వం వెంటనే నిద్రమత్తు వీడాలని చెప్పారు. అమ్మకాలు, ఆందోళనల పేరుతో మసిపూసి మారేడు కాయ చేయాలని చూస్తే కుదరదని హెచ్చరించారు.“సమీక్షలు, సలహాలతో ప్రజల ఇంధన కొరత తీరదు చంద్రబాబు. పెట్రోల్ లేదు. డీజిల్ లేదు. అసలు రాష్ట్రంలో ప్రభుత్వమే లేదు. ప్రజలకు కనీసం ఫ్యుయల్ కొరత లేకుండా చూడలేనోళ్లు..రాష్ట్రాన్ని ఉద్ధరిస్తారట. ఉట్టికి ఎగరలేనమ్మ.. ఆకాశానికి ఎగురుతా అన్నట్లుంది కూటమి ప్రభుత్వ తీరు. దేశంలో ఎక్కడా లేని ఇంధనం కొరత ఏపీలోనే ఏర్పడినందుకు చంద్రబాబు గారు సిగ్గుపడాలి. రాష్ట్ర ప్రజలకు ఇంధన కష్టం కూటమి ప్రభుత్వం విధించిన శాపం. సరిపడా ఇంధనం అందక ప్రజలు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. ఎర్రటి ఎండలో జనాలను కిలోమీటర్ల మేర నిలబెట్టడం. పెట్రోల్, డీజిల్ లేదని నో స్టాక్ బోర్డులు తగిలించడం కూటమి పాలనా వైఫల్యానికి నిదర్శనం. 70 శాతం బంకులు బంద్ పెట్టడం అత్యంత దారుణం. మోడీకి మద్దతు ఇచ్చి ప్రధాని పీఠంపై కూర్చోబెట్టిన రాష్ట్రానికి ఈ దుస్థితి పట్టడం బాధాకరం.” అని వైఎస్ షర్మిల విమర్శించారు.కొందరు ప్రచారం చేస్తున్నారని, అలాంటి అపోహలు పెట్టుకోవద్దని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. “ప్రజలు ఇచ్చే ప్రతి సమాచారం అత్యంత గోప్యంగా ఉంటుంది. ఏ ప్రాంతంలో ఎలాంటి అవసరాలు ఉన్నాయి, ఉపాధి అవకాశాలు ఎక్కడ కల్పించాలనే విషయంలో ప్రభుత్వానికి ఒక స్పష్టత రావడానికి ఈ వివరాలు దోహదపడతాయి తప్ప, పథకాల కోతకు కాదు” అని ఆయన వివరించారు. మే 10 వరకు స్వీయ గణన పోర్టల్ అందుబాటులో ఉండనుండగా.. మే 11 నుంచి జూన్ 9 వరకు మొదటి దశలో భాగంగా ఎన్యూమరేటర్లు నేరుగా ఇంటింటికీ వచ్చి వివరాలు సేకరిస్తారు.దేశాభివృద్ధికి జనాభా గణన అత్యంత కీలకమని, ప్రజలు ఎలాంటి అపోహలకు తావివ్వకుండా తమ వివరాలను నమోదు చేయాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏ ప్రాంతంలో ఎలాంటి అవసరాలు ఉన్నాయి, ఉపాధి అవకాశాలు ఎక్కడ కల్పించాలనే స్పష్టత కోసమే ఈ వివరాలు సేకరిస్తాం తప్ప, పథకాల కోతకు కాదు” అని భరోసా ఇచ్చారు.

## ద్రవిడ నమూనా వల్లే తమిళనాడు రెండంకెల వృద్ధి సాధించింది



చెన్నై : బిజెపి పాలిత రాష్ట్రాల కంటే తమిళనాడు రెండంకెల వృద్ధిని సాధించింది. 2025-26 సంవత్సరం తమిళనాడు వృద్ధి రేటు 10.83 శాతం, 2024-25 సంవత్సరంలో 11.19 శాతం వృద్ధి రేటు నమోదైంది. ఈ సమాచారాన్ని ఓ ఆంగ్ల పత్రిక లెక్కలతో సహా వార్తను ప్రచురించింది. ఈ వార్త క్లిప్‌ను తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్ సోషల్ మీడియా ఎక్స్‌లో పోస్టు చేశారు. ఈ సందర్భంగా తమినాడు చేపట్టిన ద్రవిడ నమూనా వల్లే రెండంకెల వృద్ధి సాధ్యమైందని ఆయన ప్రశంసించారు. ప్రజా మద్దతు వల్లే ఇది సాధ్యమైందని ఆయన అన్నారు. కాగా, 'ద్రావిడ నమూనా విలక్షణమైనది. అది ఇప్పుడు గణాంకాలతో నిరూపితమైంది. వృద్ధి సాధించాలని మేము మూడేళ్లలో పునాది వేశాము. వరుసగా రెండు సంవత్సరాలు రెండంకెల వృద్ధిని సాధించాము. ఈ పురోగతికి తమిళనాడు ప్రజలే కారణం. మీ కృషికి, మాపై ఉంచిన నమ్మకానికి మా ధన్యవాదాలు' అని స్టాలిన్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ఇది కేవలం ప్రారంభమే. మీ మద్దతుతో ఈ పురోగతి మరింత వేగవంతమవుతుంది. మేము భారతదేశంలో పోటీ పడటం లేదు. తమిళనాడు దక్షిణాసియాకు నాయకత్వం వహిస్తుంది అని ఆయన పోస్టులో తెలిపారు. తమిళనాడు పర్రిశమల శాఖ మంత్రి టిఆర్‌బి రాజా పనితీరు, పరిశ్రమలకు ప్రాధాన్యతనిచ్చే విధానాలు, ఎం.కె. స్టాలిన్ నేతృత్వంలోని స్థిరమైన పాలన వల్లే రెండంకెల వృద్ధి సాధ్యమైందని అన్నారు. స్టాలిన్ ఈసందర్భంగా రాజా పనితీరును ప్రశంసించారు. ప్రపంచ వాణిజ్య ప్రతికూలతలు ఉన్నప్పటికీ తమిళనాడు అభివృద్ధి నమూనా స్థిరమైన ఫలితాలను అందిస్తోందని స్టాలిన్ నొక్కి చెప్పారు. ద్రావిడ నమూనా నినాదాల మీద కాకుండా ఫలితాల మీద దృష్టి పెడుతుందని అన్నారు. వరుసగా రెండు సంవత్సరాలు రెండంకెల వృద్ధి సాధించామన్నది ప్రచారం కాదు. ఇవి వాస్తవ సంఖ్యలు అని స్టాలిన్ పోస్టులో పేర్కొన్నారు. ఈ వృద్ధికి సంబంధించి తమిళనాడు పర్రిశమల శాఖ మంత్రి టిఆర్‌బి రాజా 025-26 సంవత్సరం తమిళనాడు వృద్ధి రేటు 10.83 శాతం, 2024-25 సంవత్సరంలో 11.19 శాతం వృద్ధి రేటు నమోదైందదని, ఇది సగటు వృద్ధి రేటు 7.4 కంటే ఎక్కువ అని ఎక్స్‌లో పోస్టు చేశారు.


## చైనా, రష్యా నేతలతో రాజ్‌నాథ్‌సింగ్ చర్చలు



బిష్కెక్ (కిర్గిజికిస్తాన్) : ఏప్రిల్ 28న కిర్గిజిస్తాన్ రాజధాని బిష్కెక్‌లో షాంఘై సహకార సంస్థ రక్షణ మంత్రుల సమావేవం జరుగుతుంది. ఈ సమావేశానికి భారత రక్షణ శాఖామంత్రి రాజ్‌నాథ్‌సింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చైనా ప్రతినిధి, పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ నేవీకి కమాండర్‌గా పనిచేసిన డాంగ్ జున్ తో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ పర్యటన సందర్భంగా, రాజ్‌నాథ్ సింగ్ రష్యా రక్షణ మంత్రి ఆంద్రీ బెలోసోవ్‌తోనూ సంభాషించారు. ఈ ఉన్నత స్థాయి దౌత్యపరమైన చర్చలు ప్రారంభం కావడానికి ముందు, రాజ్‌నాథ్ సింగ్ విక్టరీ స్క్వేర్ వద్ద పుష్పగుచ్ఛం ఉంచి అమరవీరులకు నివాళులర్పించారు. కాగా, తాజాగా జరుగుతున్న ఎస్‌సిఓ సమావేశంలో సభ్య దేశాల రక్షణ మంత్రులు అంతర్జాతీయ శాంతి, ఉగ్రవాద నిరోధక చర్యలు, కూటమిలో రక్షణ సహకారాన్ని పెంపొందించడం వంటి కీలక అంశాలపై చర్చించనున్నారు. పశ్చిమ ఆసియాలో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ ఏడాది శిఖరాగ్ర సమావేశం జరుగుతున్నట్లు రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

## 'అమరావతి నుండి హైదరాబాద్ కు బుల్లెట్ ట్రైన్ రాబోతుంది

- కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్



విశాఖ : ' అమరావతి నుండి హైదరాబాద్ కు బుల్లెట్ ట్రైన్ రాబోతుంది - అని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. మంగళవారం విశాఖ జిల్లా తర్లువాడలో గూగుల్ ఎఐ డేటా సెంటర్ నిర్మాణానికి భూమి పూజ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ .... " పిఎం మోడి, సిఎం చంద్రబాబు విజన్‌కు సెల్యూట్ చేస్తున్నా. యువనేత లోకేశ్ ఎనర్జీ నాయకత్వం అద్భుతం. సమస్యలకు పరిష్కారం చూపడంలో యువనేతలకు ఆయన ఆదర్శం. ఎఐ డేటా హబ్ ప్రాజెక్టు నిర్మాణంపై లోకేశ్‌కు చక్కటి స్పష్టత ఉంది. తయారీ రంగంలోనూ నూతన ఆవిష్కరణలు వస్తున్నాయి. గూగుల్ వంటి పెద్ద సంస్థలు విశాఖకు రావడం శుభపరిణామం. కేంద్రం నుంచి సహకారం అందించడంలో వెనకడుగు లేదు. మారుతున్న కాలంలో ఎలక్ట్రానిక్స్ తయారీ అత్యంత కీలకంగా మారింది. ఎలక్ట్రానిక్స్ తయారీ హబ్‌గా ఇప్పుడు భారత్‌ను ప్రపంచం గుర్తిస్తోంది. ఎలక్ట్రానిక్స్ సరఫరా గొలుసులో ఇప్పుడు భారత్‌ది కీలకపాత్ర. సెమీ కండక్టర్ల తయారీ ప్రపంచంలో కీలకపాత్ర పోషిస్తోంది. డాలర్ విలువైన చిప్ దొరకకపోతే మిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తి ఆగిపోతుంది. డబులింజిన్ సర్కారులో ఏపీకి రైల్వే నిధులు భారీగా పెరిగాయి. గతంలో ఉమ్మడి ఏపీలో కేవలం రూ.800 కోట్ల రైల్వే నిధులు వచ్చేవి. ఇప్పుడు ఒక్క ఎపి కే రూ.10 వేల కోట్లకు పైగా నిధులు వస్తున్నాయి. ప్రస్తుతం రూ.లక్షల కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులు ఎపి కి ఉన్నాయి. రైల్వే నెట్‌వర్క్‌లో ఎపి లో వందశాతం ఎలక్ట్రిఫికేషన్ పూర్తయింది. జూన్ 1న దక్షిణ కోస్తా రైల్వేజోన్ ప్రారంభమవుతుంది. 1,759 కిలోమీటర్ల రైల్వేట్రాక్ ఇప్పటికే పూర్తయింది. 3,300 కిలోమీటర్ల రైల్వేట్రాక్ నిర్మాణం జరుగుతోంది. అమరావతి నుంచి హైదరాబాద్‌కు బుల్లెట్ ట్రైన్ రాబోతోంది. కేవలం 70 నిమిషాల్లో అమరావతి నుంచి హైదరాబాద్‌కు వెళ్లొచ్చు." అని అశ్వనీ వైష్ణవ్ ప్రసంగించారు.

## రేవంత్.. వారితో ఫోన్లు హ్యాక్ చేయిస్తున్నావా?: హరీష్



హైదరాబాద్: తెలంగాణలో ప్రశ్నించే గొంతులపై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతోందని ఆరోపించారు మాజీ మంత్రి హరీష్ రావు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూర్ఖత్వం హిట్లర్‌ను మించిపోయిందని ఎద్దేవా చేశారు. కొంత మంది ఐపీఎస్‌లు తమ ఫోన్లను హ్యాక్ చేస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి హరీష్ రావు తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'రైతులు, రాష్ట్ర ప్రజల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదు. ఎవరు మాట్లాడితే వాళ్లపై కేసులు పెడుతున్నారు. మన్నే క్రిశాంక్‌తో పాటు ఏడుగురిపై అక్రమ కేసు పెట్టారు. ప్రశ్నించే గొంతులపై కాంగ్రెస్ అక్రమ కేసులు పెడుతుంది. ఓ కేసులో అనుముల హనుమంత రెడ్డి అనే వ్యక్తిని ఎందుకు అరెస్ట్ చేయలేదు అని అడిగితే కేసు పెడతారా?. రేవంత్ రెడ్డి అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారు. కేసులతో గొంతు నొక్కలేవు. కొంత మంది ఐపీఎస్‌లు మా ఫోన్లను హ్యాక్ చేస్తున్నారు. ఇంటి ముందు ఉన్న సీసీ కెమెరాలను హ్యాక్ చేస్తున్నారు. బెంగళూరు నుంచి హ్యాకర్లను తెచ్చి మాపై నిఘా పెడుతున్నారు. అలాంటి అధికారులు జాగ్రత్త. మీరు రిటైర్డ్ అయిన మిమ్మల్ని వదలం. రేవంత్ సగం కాలం పూర్తయ్యింది. ఇంకా మిగిలి ఉన్న సగ కాలం అయిన మంచిగా పని చేయాలి. రైతుల సమస్యలను రాష్ట్రంలో పట్టించుకునే నాధుడే లేడు. ఆనాడు తాలు తీస్తే తోలు తీస్తా అన్న రేవంత్ రెడ్డి ఇప్పుడు ఎటు పోయాడు?. యాసంగి పంటకు బోనస్ ఇస్తారా లేదా రేవంత్ సమాధానం చెప్పాలి. రైతుల కష్టాలు ఈ ప్రభుత్వానికి పట్టవా?. జూబ్లీహిల్స్ ప్యాలెస్ ఏసీలో కూర్చుంటే సమస్యలు ఎలా తెలుస్తాయి?. రేవంత్ మళ్ళీ గెలిచేది లేదు. ఉన్నన్ని రోజులు అయిన మంచిగా పని చేయాలి' అని వ్యాఖ్యలు చేశారు.

# కాసుల కోసమే కృత్రిమ కొరత?

- గ్రేటర్ హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో వాహన చోదకులతో కిక్కిరిసిన ఓ పెట్రోల్ బంకు
- బెంగాల్ రెండోదశ పోలింగ్ తర్వాత భారీగా పెట్రో చార్జీలు పెంచుతారని ప్రచారం
- అందుకే బంకులకు చమురు సంస్థలు సరఫరా తగ్గించినట్లు ఆరోపణలు
- ధరలు పెరిగాక అమ్మకానికి డీలర్లు సైతం పెట్రోల్, డీజిల్ నిల్వ చేస్తున్న వైనం
- ఫలితంగా హైదరాబాద్ సహా వివిధ జిల్లాల్లో వాహనదారులకు తప్పని పెట్రో కష్టాలు
- కొరత లేదంటున్న రాష్ట్ర ప్రభుత్వం.. చమురు సంస్థలే ఇవ్వట్లేదంటున్న డీలర్లు



హైదరాబాద్: రాష్ట్రంలో మళ్లీ ఇంధన కొరత ఆందోళనకు గురిచేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా పెట్రోల్ బంకుల వద్ద వాహనదారులు, వ్యవసాయ అవసరాల కోసం రైతులు పెట్రోల్, డీజిల్ కోసం గంటల తరబడి పడిగాపులు కాస్తున్నారు. హైదరాబాద్ సహా ప్రధాన పట్టణాలు, జిల్లాల్లోని పలు పెట్రోల్ బంకుల ముందు కార్లు, టూవీలర్ల క్యూలు కిలోమీటర్ల మేర కనిపిస్తున్నాయి. తెరిచిన పెట్రోల్ బంకుల వద్ద వాహనాలను క్రమబద?ధకరించేందుకు ట్రాఫిక్ పోలీసులు శ్రమిస్తున్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. హైదరాబాద్ లిబర్టీ వద్ద గల ఓ పెట్రోల్ బంక్ వద్ద ఏకంగా ఎస్పై స్థాయి అధికారితోపాటు ట్రాఫిక్ పోలీసులు పరిస్థితిని పర్యవేక్షిస్తూ కనిపించారు. మరోవైపు పౌర సరఫరాల శాఖ పెట్రోల్, డీజిల్ కొరత లేదని చెబుతుండగా మరి బంకుల్లో 'నో స్టాక్'బోర్డులు ఎందుకు దర్శనమిస్తున్నాయని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. డీలర్ల సంఘం మాత్రం చమురు కంపెనీల వల్లే పెట్రోల్, డీజిల్ కొరత ఏర్పడిందని ఆరోపిస్తుంది.

### నష్టాలు తగ్గించుకొనే వ్యూహం?

అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు పెరగ్గా దేశంలో మాత్రం ఐదు రాష్ట్రాల ఎన్నికల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం పెట్రో చార్జీల పెంపు జోలికి వెళ్లలేదు. దీంతో ప్రభుత్వరంగ చమురు సంస్థలైన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ), హిందుస్తాన్ పెట్రోలియం (హెచ్‌పీ), భారత్ పెట్రోలియం (బీపీ) తీవ్ర నష్టాలు చవిచూస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో పశ్చిమ బెంగాల్‌లో రెండోదశ పోలింగ్ ప్రక్రియ ఈ నెల 29న సాయంత్రం ముగుస్తుండటంతో ఆ వెంటనే పెట్రోల్, డీజిల్ ధరలను భారీగా పెంచే అవకాశం ఉందన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ సంకేతాలు ముందే అందడంతో చమురు సంస్థలు ఇప్పటి నుంచే నష్టాలను నివారించుకొనే ప్రయత్నం చేస్తున్నాయని.. అందులో భాగంగానే సరఫరాను తగ్గించి 'కృత్రిమ కొరత'సృష్టిస్తున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. డీలర్లు పెట్టిన ఇండెంట్ ప్రకారం కాకుండా కావాలనే తగ్గించి పెట్రోల్, డీజిల్ సరఫరా చేస్తున్నాయన్న వాదన వినిపిస్తోంది. మరోవైపు ఏపీలో కొద్ది రోజులుగా పెట్రోల్, డీజిల్‌కు తీవ్ర కొరత నెలకొనడంతో రాష్ట్రంలోని వాహనదారులు ముందుజాగ్రత్తగా తమ వాహనాలను ట్యాంక్ ఫుల్ చేయించుకోవడానికి బంకుల ముందు క్యూకట్టడం వల్ల కూడా ఇంధనం ముందే నిండుకుంది. దీంతో చాలా చోట్ల బంకుల్లో నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి.


### డీలర్ల గోల్‌మాల్‌తో పెరిగిన కొరత..

రెండ్రోజుల్లో పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయనే ఉద్దేశంతో కొందరు డీలర్లు ఇంధన కొరత పేరుతో అక్రమాలకు పాల్పడుతున్నారన్న ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. బంకుల్లో స్టాక్ ఉన్నప్పటికీ ధరలు పెరిగాక విక్రయించి మరింతగా సొమ్ము చేసుకోవాలనే దురుద్దేశంతో కొందరు డీలర్లు కావాలనే పెట్రోల్, డీజిల్‌ను నిల్వ చేస్తున్నారని వాహనదారులు ఆరోపిస్తున్నారు. హైదరాబాద్‌లో ఆదివారం వరకు లేని ఇంధన కొరత సోమవారం ఒక్కసారే కనిపించడం వెనుక డీలర్ల 'ముందు చూపు'కూడా ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు తాము డబ్బు చెల్లించినప్పటికీ చమురు సంస్థల నుంచి ఇంధనం రావట్లేదని డీలర్ల సంఘం నేత అమరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. కంపెనీల సరఫరా గొలుసులో లోపాల వల్ల తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్పారు.

### ఇంధన కొరత లేదు: పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్

రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత లేదని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. సోషల్ మీడియాలోని తప్పుడు వార్తలు, వదంతులను నమ్మొద్దని.. ఇంధన నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని వివరించారు. పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర నేతృత్వంలో అధికారులు ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలతో సమన్వయం చేసుకుంటూ సరఫరాలో అంతరాయం లేకుండా చూస్తున్నారని పేర్కొన్నారు. సోమవారం మధ్యాహ్నం 4 గంటల వరకు రాష్ట్రంలో 74.43 లక్షల లీటర్ల పెట్రోల్, 1.10 కోట్ల లీటర్ల డీజిల్ సరఫరా అయిందన్నారు. ప్రజలు భయాందోళనలకు గురికాకుండా బాధ్యతగా వ్యవహరించాలని.. అవసరానికి మించి ఇంధనం కొని నిల్వ చేయొద్దని సూచించారు. బంకుల సిబ్బంది, పోలీసులకు సహకరించి రద్దీని నివారించాలని కోరారు. కృత్రిమ కొరత, అక్రమ నిల్వలు లేదా భయాందోళనలు సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫిర్యాదులు, సమస్యల కోసం 1967 హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలన్నారు.

# ఉబుసుపోని పనులు



ఉబుసుపోని మనుషులు రకరకాల పనులు చేస్తారు. ఉబుసుపోని పనులకు అర్థం, పరమార్థం ఉండవు. ఉబుసుపోని మనుషులు నలుగురూ ఒకే చోటుకు చేరితే పోసుకోలు కబుర్లతో కాలక్షేపం చేస్తారు. కుదిరితే చతుర్ముఖ పారాయణాన్ని ప్రారంభిస్తారు. ఒంటరిగా ఉన్నప్పుడు ఉబుసుపోని మనుషులు-- అభిరుచి మేరకు పుస్తక పఠనంలోనో, కళాసాధనలోనో నిమగ్నమవుతారు. అంతటి అభిరుచులేవీ లేకుంటే, ఊరకే పడక్కుర్చీలో కూర్చునో, మంచంమీద వాలిపోయో పగటికలలు కంటారు. ఉబుసుపోని మనుషులకు పొరపాటున అదృష్టం బాగుండని అర్భక శ్రోతలెవరైనా దొరికితే, ఆవకాయ నుంచి అంతర్జాతీయ వ్యవహారాల వరకు అనర్గళంగా ప్రసంగించి, మేధాప్రదర్శన చేస్తారు. ఉబుసుపోని మనుషులు ఇది చేస్తారు, అది చేయరని నియమాలేమీ లేవు. ఉబుసుపోని సందర్భాల్లో మనుషులు తమ బుద్ధికి తోచిన పనులు చేస్తారు. ఉబుసుపోనితనం, దానివల్ల కలిగే విసుగు మనిషిని కుదురుగా ఉండనివ్వవు. రోజులు రొడ్డగొట్టుడుగా మారిపోయినప్పుడు; దినచర్యలో మార్పు లేనప్పుడు; జీవితంలో ఉత్తేజం లోపించినప్పుడు; బతుకు బొత్తిగా నిరర్థకంగా మారిపోయిందని అనిపించినప్పుడు-- మనిషికి ఉబుసుపోనితనం ఏర్పడుతుంది. దానివల్ల విసుగు పుడుతుంది. విరామ సమయాలను అర్థవంతంగా గడపలేని దుఃస్థితి తటస్థిస్తుంది. విశ్రాంతి మనశ్శాంతిని ఇవ్వలేని పరిస్థితి వాటిల్లుతుంది. ఉబుసుపోనితనం గురించి తత్త్వవేత్తలు, మనస్తత్త్వవేత్తలు, సాహితీవేత్తలు అనేక నిర్వచనాలను ఇచ్చారు. కొందరు ఉబుసుపోనితనంలోని సానుకూలతలను చూశారు. ఇంకొందరు ఉబుసుపోనితనాన్ని బూచిలా చూశారు. ఆధునిక మానసికశాస్త్ర పరిశోధకులు ఉబుసుపోనితనం మీద ఇప్పటికీ పరిశోధనలు సాగిస్తున్నారు. 'ఉబుసుపోనితనం నైతికవాదులకు ఒక గడ్డు సమస్య. నిజానికి లోకంలో జరిగే సగానికి సగం పాపాలు ఉబుసుపోనితనం పట్ల భయం వల్ల జరిగేవే' అన్నాడు ఇంగ్లిష్ తత్త్వవేత్త బెర్ట్రాండ్ రసల్. 'ఉబుసుపోనితనం: కోరికల కోసం కోరిక' అన్నాడు సుప్రసిద్ధ రష్యన్ రచయిత లియో టాల్‌స్టాయ్. 'ఉబుసుపోనితనం-- అనుభవం గుడ్డు పెట్టే కలల పక్షి' అన్నాడు జర్మన్ తత్త్వవేత్త వాల్టర్ బెంజమిన్. 'ఉబుసుపోనితనం మీద కాస్తంత దృష్టి పెడితే, అది నమ్మశక్యం కానంత ఆసక్తికరంగా ఉంటుంది' అన్నాడు అమెరికన్ వైద్య నిపుణుడు జాన్ కాబత్‌జిన్. బహుశా, ఈ మేధావులంతా తమ తమ జీవితాల్లోని ఉబుసుపోనితనంతోనే ఇన్నిన్ని పరిశోధనలు సాగించి ఉంటారు. ఉబుసుపోని స్థితిలో ఖాళీగా ఉన్న మనిషి బుర్రను 'దయ్యాల కార్ఖానా'తో పోల్చాడు ఇంగ్లిష్ రచయిత జాన్ బున్యన్. ఉబుసుపోని ఖాళీ సమయాన్ని పనికిమాలిన సమయంగా చాలామంది పరిగణిస్తారు. కానీ, ఉబుసుపోనితనానికి కూడా ప్రయోజనాలు ఉన్నాయని చెబుతుంది ఆధునిక మనస్తత్త్వ శాస్త్రం. ఉబుసుపోని స్థితిలోనే మనిషిలోని సృజనాత్మకత రెక్కలు తొడుక్కుంటుందని ఇంగ్లండ్‌లోని సెంట్రల్ లాంకషీర్ వర్సిటీకి చెందిన మనస్తత్త్వ శాస్త్రవేత్తలు శాండీ మాన్, రెబెక్కా కాడ్‌మన్ కనుగొన్నారు. ఉబుసుపోని స్థితిలోనే ప్రఖ్యాత శాస్త్రవేత్త అల్బర్ట్ ఐన్‌స్టీన్ సాపేక్ష సిద్ధాంతం సహా పలు అద్భుత ఆవిష్కరణలు చేశాడని చెబుతారు. 'మనిషిలోని జిజ్ఞాసకు, సృజనశీలతకు ఉబుసుపోనితనమే ఉత్ప్రేరకం' అని 'యాపిల్' వ్యవస్థాపకుడు స్టీవ్ జాబ్స్ చెబుతుండేవాడు. ఉబుసుపోనితనం గురించి డేనిష్ తత్త్వవేత్త సోరెన్ కీర్కగార్డ్ దాదాపు రెండు శతాబ్దాల కిందటే 'ద పవర్ ఆఫ్ నథింగ్‌నెస్'లో చర్చించాడు. ఇందులో ఆయన 'ఉబుసుపోనితనం అన్ని దుర్మార్గాలకూ మూలం' అని అభిప్రాయపడ్డాడు. ఉబుసుపోనితనంతో చాలామంది అర్థంలేని పనులు చేస్తుంటారు. అక్కడక్కడా కొందరు అనర్థకరమైన పనులు కూడా చేస్తుంటారు. ఇటీవల థాయ్‌లాండ్‌లో మాటినా అనే ఇరవై రెండేళ్ల ఉబుసుపోని కుర్రాడు ఏమీ తోచక అడవికి నిప్పుపెట్టి, కార్చిచ్చును రగిల్చాడు. ఉబుసుపోనితనం మనిషితో ఎంతటి పనైనా చేయిస్తుంది. అంతమాత్రాన ఉబుసుపోనితనం అనర్థాలకు హేతువు అని నిర్ధారణకు రావడం మాత్రం నిర్హేతుకమే అవుతుంది. ఉబుసుపోనితనమే లేకుంటే, ఐన్‌స్టీన్ వంటి శాస్త్రవేత్తల ఆవిష్కరణలు ఉండేవేనా?!

# ఏపిలో 'పెట్రో' కటకట!



స్వోత్కర్షలకూ, చేదు వాస్తవాలకూ మధ్య తేడా ఎంత ఉంటుందో తెలియజెప్పే వైనమిది. 'మా రాష్ట్రానికి రండి... పెట్టుబడులు పెట్టండి. మా సంస్కరణలు ఎలా పనిచేస్తున్నాయో స్వయంగా మీరే తెలుసుకోండి' అంటూ శనివారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముంబై నగరంలో జరిగిన ఒక అవార్డుల ఉత్సవంలో గప్పాలు కొట్టుకున్న క్షణానికే రాష్ట్రం మొత్తం ఇంధన కొరతతో అల్లాడిపోయింది. అన్ని జిల్లాల్లోనూ బంకులముందు ఆ రోజు ఉదయానికే 'నో స్టాక్' బోర్డులు ప్రత్యక్షమై జనం దిక్కుతోచని స్థితిలో పడ్డారు. పెట్రోల్, డీజిల్ దొరక్క వేలాది ట్రావెల్ బస్సులు, లారీలు, ఇతర వాహనాలు రోడ్లపై నిలిచాయి. అనేకచోట్ల ట్రాఫిక్ స్తంభించిందని సమాచారం. వందలాదిమంది పిల్లలు, వృద్ధులు ఎటూపోలేక మండుటెండల్లో మలమలమాడారు. ఇప్పటికీ మారిందేమీ లేదు. ఇంత జరిగినా ఇదేమిటని ఆరా తీసే నాథుడు కరువయ్యాడు. కొందరు మంత్రులు పాలనలో పాఠాలు నేర్చుకొస్తామని దేశాలు పట్టిపోయారు. ముఖ్యమంత్రి అగమేఘాలపై మరో రాష్ట్రానికి వెళ్లారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పక్క రాష్ట్రంలో అస్వస్థత నుంచి కోలుకుంటున్నారు. పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ వ్యక్తిగత విషాదంలో ఉన్నారు. మామూలు సమయాల్లో సర్వజ్ఞ సింగభూపాలుడి మాదిరి సకల శాఖల్లోనూ పెత్తనం చేసే 'రెడ్‌బుక్' మంత్రి లోకేశ్ మాత్రం ఆచూకీ లేకుండాపోయారు! రాష్ట్రంలో సంస్కరణల సంగతలావుంచి, పాలన ఎంత ముదనష్టంగా మారిందో చెప్పడానికి ఇంతకు మించిన సాక్ష్యం అవసరమా! సామాజిక మాధ్యమాలు తిరగేస్తే, చానెళ్లు వీక్షిస్తే ఈ అరాచకాన్ని అరక్షణంలో 'స్వయంగా' తెలుసుకునే సౌలభ్యం ఉండగా... ఎంత తెలివితక్కువవారైనా అందుకోసం పెట్టుబడి పేరుతో కోట్లాది రూపాయలు వదుల్చుకునే సాహసం చేస్తారా? అధికారంలోకి రావడానికి ముందే రాష్ట్రవ్యాప్తంగా అరాచకానికి తెరలేపి, ఇప్పటికీ దాన్ని వదలకుండా కొనసాగిస్తున్న ఘనులకు ఇంధన కొరతపై కనీస జ్ఞానం కరువైందంటే దిగ్భ్రాంతికరం. ఆదివారం క్యాంపు కార్యాలయం నుంచి సీఎం అధికారులతో చర్చించారనీ, మూడు రోజుల ముందే సమస్య వచ్చిపడుతోందని తెలిసినా పట్టించుకోలేదేమని ప్రశ్నించారనీ మీడియాలో కథనాలు ప్రత్యక్షమయ్యాయి. మారుమూల ప్రాంతాల్లో సైతం ఏం జరుగుతున్నదో స్వయంగా తెలుసుకుంటున్నానని చెప్పుకునే సీఎంకు ఇలా ప్రశ్నించటానికి సిగ్గుండాలి. వారు విఫలమయ్యారు సరే... కానీ తనలోని 'హైటెక్ నిపుణుడు' ఏమైనట్టు? పోనీ ఈ సమీక్ష తర్వాతైనా పరిస్థితి మారిందా? లేదే! సమస్య మూలాలపై సీఎం మొదలుకొని ఎవరికీ సరైన అవగాహన లేదని వారి మాటలు చూస్తే అర్థమవుతుంది. మూడు రోజుల కిందటే సమస్య ఉందని బాబు అంటే... రాష్ట్రంలో కావలసినంత స్టాక్ ఉందని మంత్రి నాదెండ్ల చెబుతున్నారు! కేవలం వదంతులవల్ల జనం ఒక్కసారిగా రావటంతో 'సరఫరా లోపం' ఏర్పడిందని కొట్టిపారేస్తున్నారు. ఎవర్ని నమ్మాలి? వీరి అయోమయం కారణంగా సాధారణ జనం మాత్రమే కాదు... రైతులు సైతం అగచాట్లు పడుతున్నారు. వ్యవసాయం, రవాణా, ఆక్వా రంగాలు కూడా డీజిల్ లభించక గుడ్లు తేలేస్తున్నాయి. కోల్డ్ స్టోరేజిలు సరేసరి. ఉత్పత్తులు నాశనమై, రైతులు నష్టపోతే ఈ పాలకులకు వారిని ఆదుకునేపాటి ఉదారతైనా ఉండదు. నిజానికి ఏపీ మెరుగైన స్థితిలో ఉండాలి. కర్ణాటకలోని పాదూరు, మంగళూర్‌లతో పాటు విశాఖలో కూడా వ్యూహాత్మక చమురు నిల్వలుంటాయి. విశాఖకు 13 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం ఉంది. అంతర్జాతీయంగా సమస్యలొచ్చినా ఈ నిల్వలవల్ల పదిరోజులపాటు దేశం నిశ్చింతగా ఉండొచ్చంటారు. ఇక విశాఖ చమురు శుద్ధి కర్మాగారానికి రోజుకు 3 లక్షల బ్యారెళ్ల సామర్థ్యం ఉంది. అంటే ఏడాదికి కోటీ 50 లక్షల మెట్రిక్ టన్నులు. పైగా మాది 'డబుల్ ఇంజన్ సర్కార్'ని చెప్పుకుంటారు. కేంద్రంలో ఎన్డీయే సర్కారు వీరి దయాదాక్షిణ్యాలపైనే సాగుతోంది. మరి ఏ రాష్ట్రంలోనూ లేని కొరత ఏపీకే ఎందుకొచ్చినట్టు? పాలన మరిచి అరాచకాన్నే నమ్ముకుంటే, స్వోత్కర్షలకూ, స్తోత్రపాఠాలకూ అలవాటుపడితే జరిగేది ఇదే. ఈ బాపతు పాలకుల్ని ఏం చేయాలో, ఎక్కడ కూర్చోబెట్టాలో జనం గ్రహిస్తేనే రాష్ట్రం బాగుపడుతుంది.

మహా న్యూస్
తెలుగు దినపత్రిక
బుధవారం - 29 - ఏప్రిల్ - 2026

# టైప్ 2 డయాబెటిస్ వచ్చే ముందు మన శరీరంలో కనిపించే లక్షణాలు ఇవే..!



ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం అధిక శాతం మంది గుండె జబ్బుల బారిన పడుతున్న విషయం తెలిసిందే. కోవిడ్ అనంతరం హార్ట్ ఎటాక్‌ల బారిన పడుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగిందని సర్వేలు చెబుతున్నాయి. అయితే ఇలా ఎందుకు జరుగుతోంది అన్న విషయంపై ఇప్పటికీ చాలా వరకు స్పష్టత లేదు, కానీ గుండె జబ్బుల మరణాలు అందరినీ కలవర పెడుతున్నాయి. చాలా మందికి గుండె జబ్బులు వచ్చేందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. అయితే గుండె జబ్బులతోపాటు ప్రస్తుతం చాలా మందికి టైప్ 2 డయాబెటిస్ కూడా వస్తోంది. ఏటా ప్రపంచ వ్యాప్తంగా టైప్ 2 డయాబెటిస్ బాధితుల సంఖ్య కూడా గణనీయంగా పెరుగుతోంది. భారత్‌లో ఈ సంఖ్య మరీ అధికంగా ఉందని గణాంకాలు చెబుతున్నాయి. అందుకనే భారత్‌ను ప్రస్తుతం డయాబెటిస్‌కు ప్రపంచ రాజధానిగా చెబుతున్నారు. అయితే టైప్ 2 డయాబెటిస్ వచ్చేందుకు అనేక కారణాలు ఉంటున్నాయి.

## డయాబెటిస్ వచ్చేందుకు కారణాలు..

టైప్ 2 డయాబెటిస్ ప్రస్తుతం చాలా మందికి వస్తోంది. ఇందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. అస్తవ్యవస్తమైన జీవనశైలిని ఇందుకు ప్రధాన కారణంగా చెబుతున్నారు. సరైన ఆహారపు అలవాట్లను కలిగి ఉండకపోవడం, జంక్ ఫుడ్‌ను అధికంగా తినడం, పోషకాలు ఉండే ఆహారాలను తీసుకోకపోవడం, రాత్రి పూట ఆలస్యంగా భోజనం చేయడం, ఆలస్యంగా నిద్రించడం, నిద్ర సరిగ్గా పోకపోవడం, ఒత్తిడి, ఆందోళన వంటి అనేక కారణాల వల్ల టైప్ 2 డయాబెటిస్ వస్తోంది. అయితే టైప్ 2 డయాబెటిస్ వచ్చిన తరువాత బాధ పడడం కన్నా రాక ముందే దాన్ని నివారించాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే ప్రీ డయాబెటిస్ దశలో ఉన్నప్పుడే మన శరీరం మనకు పలు లక్షణాలను సంకేతాలను తెలియజేస్తుంది. టైప్ 2 డయాబెటిస్ రావడానికి ముందే మనకు కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. వాటిని గమనించడం ద్వారా ముందుగానే జాగ్రత్త పడితే టైప్ 2 డయాబెటిస్ రాకుండా అడ్డుకోవచ్చు. ఆరోగ్యంగా ఉండవచ్చు.

## లక్షణాలు..

టైప్ 2 డయాబెటిస్ వచ్చే ముందు బరువు సడెన్‌గా తగ్గుతారు. గాయాలు, పుండ్లు నెమ్మదిగా మానుతాయి. లేదా ఎంత కాలం ఉన్నా అవి అసలు మానవు. తీవ్రమైన నీరసం, అలసట ఉంటాయి. చిన్న పని చేసినా సులభంగా అలసిపోతారు. విపరీతమైన దాహం ఉంటుంది. తరచూ మూత్ర విసర్జనకు వెళ్లాల్సి వస్తుంది. రాత్రి పూట మూత్ర విసర్జనకు నిద్రకు ఆటంకం కలుగుతుంది. అలాగే అతిగా ఆకలి ఉంటుంది. చర్మం దురదలు పెట్టి దద్దుర్లు వస్తాయి. మూడ్ మారుతుంది. డిప్రెషన్ బారిన పడతారు. ఒత్తిడి, ఆందోళన అధికంగా ఉంటాయి. తల తిరిగినట్లు అనిపిస్తుంది. కొందరికి వికారం, వాంతికి వచ్చినట్లు ఉండడం వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. ఇలా ఆయా లక్షణాలు కనిపిస్తే ఏమాత్రం నిర్లక్ష్యం చేయకూడదు. వెంటనే డాక్టర్‌ను కలిసి షుగర్ టెస్టులు చేయించుకోవాలి. షుగర్ పెరిగినట్లు తేలితే వెంటనే చికిత్స తీసుకోవాలి. దీంతో టైప్ 2 డయాబెటిస్ రాకుండా జాగ్రత్త పడవచ్చు.

## ఈ జాగ్రత్తలను పాటించాలి..

టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు డాక్టర్లు ఇచ్చే మందులను వాడడంతోపాటు ఆహారం విషయంలోనూ అనేక మార్పులు చేసుకోవాలి. దీంతో వ్యాధి త్వరగా తగ్గే అవకాశాలు ఉంటాయి. షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. సాధారణంగా ఏ డయాబెటిస్ ఉన్నవారికి అయినా సరే ఉదయం భోజనం చేయకముందు షుగర్ లెవల్స్ 80 నుంచి 110 మధ్య ఉండాలి. అదే ఉదయం బ్రేక్ ఫాస్ట్ చేసిన తరువాత అయితే షుగర్ లెవల్స్ 110 నుంచి 150 మధ్య ఉండాలి. అంతకు మించితే దాన్ని డయాబెటిస్ అంటారు. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు రోజూ వ్యాయామం చేయాలి. కనీసం 30 నిమిషాల పాటు అయినా సరే తేలికపాటి వాకింగ్ చేస్తుంటే ఉపయోగం ఉంటుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతాయి. అలాగే తాజా పండ్లు, కూరగాయలను అధికంగా తినాలి. ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు ఉండే ఆహారాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. తెల్లని పదార్థాలను తినడం తగ్గించాలి. రాత్రి పూట త్వరగా భోజనం చేసి త్వరగా నిద్రించాలి. ఇలా ఆయా జాగ్రత్తలను పాటిస్తుంటే షుగర్ లెవల్స్‌ను నియంత్రణలో ఉంచుకోవచ్చు. ఆరోగ్యంగా ఉండవచ్చు.

# భారత్‌లో ఏఐ జాబ్స్ బూమ్: 59.5% పెరిగిన నియామకాలు

భారతదేశంలో ఏఐ ఇంజనీరింగ్ ఉద్యోగ నియామకాలు వైఓవై ం59.5% వృద్ధిని సాధించాయి. యూఎస్, యూకే, ఫ్రాన్స్, జర్మనీలతో సహా అధ్యయనం చేసిన మార్కెట్లలోకెల్లా ఇది అత్యధికం. ప్రముఖ మెట్రో నగరాలుగా బెంగళూరు ,హైదరాబాద్ నియామకాల వేగాన్ని కొనసాగిస్తున్నప్పటికీ, ఈ వృద్ధి క్రమంగా వాటిని దాటి విజయవాడ వంటి వర్ధమాన నగరాలకు కూడా విస్తరిస్తోంది. భారతదేశంలో ఎస్‌ఎంబిల నడుమ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఏఐ నైపుణ్యాలలో ఏఐ ఏజెంట్లు, ఏఐ ప్రొడక్టివిటీ, అజూర్ ఏఐ స్టూడియో ఉన్నాయి. ఇవి ఆచరణాత్మక, అమలు-కేంద్రీకృత సామర్థ్యాలకు పెరుగుతున్న డిమాండ్‌ను ప్రతిబింబిస్తున్నాయి. ఇండియా, ఏప్రిల్ 25, 2026: లింక్డ్ఇన్ యొక్క నూతన ఏఐ లేబర్ మార్కెట్ రిపోర్ట్ 2026 ప్రకారం, భారతదేశంలో ఏఐ ప్రతిభ నియామకాలు ఇయర్ ఆన్ ఇయర్ (వైఓవై) 59.5% పెరిగాయి. ప్రపంచ ఏఐ కేంద్రంగా బెంగళూరు అగ్రస్థానంలో కొనసాగుతున్నప్పటికీ, ఏఐ ప్రతిభ నియామకాల వేగంలో మార్పును ఈ నివేదిక వెల్లడిస్తుంది. హైదరాబాద్ (ం51%) మరియు విజయవాడ (ం45.5%) వంటి నగరాల్లో ఏఐ ఇంజనీరింగ్ నియామకాలలో బలమైన వృద్ధి కనిపిస్తోంది. ఇది టైర్-2 మరియు టైర్-3 మార్కెట్లలో అవకాశాలు విస్తృతంగా వ్యాపిస్తున్నాయని సూచిస్తోంది. వివిధ పరిశ్రమలు, కంపెనీలలో ఏఐ వినియోగం పెరగడం, ఏఐ నిపుణుల కోసం డిమాండ్‌ను వేగవంతం చేస్తోంది. అన్ని స్థాయిల సంస్థలలోనూ ఏఐని వేగంగా స్వీకరించడం వల్ల ఏఐ ఇంజనీరింగ్ నియామకాలలో వృద్ధి చోటుచేసుకుంటోంది. మౌలిక సదుపాయాలు, పాలనా విధానాలు మరియు భారీ స్థాయి నిర్వహణ కోసం పెట్టుబడులు పెడుతూ, ఏఐ నిపుణులలో అత్యధిక వాటాను నియమించుకుంటూ భారీ సంస్థలు తమ అగ్రస్థానాన్ని కొనసాగిస్తున్నాయి. అదే సమయంలో, చిన్న మరియు మధ్య తరహా వ్యాపారాలు వేగంగా పుంజుకుంటున్నాయి; ఇవి ప్రాథమిక స్థాయి ప్రయోగాత్మకత మరియు సంస్థాగత స్థాయి స్వీకరణ మధ్య వారధిగా నిలుస్తున్నాయి. ఏఐ వినియోగం విస్తరిస్తున్న కొద్దీ, వివిధ పరిశ్రమల అంతటా ఏఐ నిపుణుల లభ్యత కూడా పెరుగుతోంది. తయారీ రంగంలో, భారతదేశంలో ఏఐ ఇంజనీరింగ్ నిపుణుల సంఖ్య నాలుగు రెట్లు వృద్ధి చెందింది, ఇది 2025 నాటికి 2.0 శాతానికి చేరుకుంటుందని అంచనా. లింక్డ్ఇన్ ఇండియా ఇంజనీరింగ్ హెడ్ మలై లక్ష్మణన్ మాట్లాడుతూ "వాస్తవ ప్రపంచ వినియోగానికి నేరుగా ముడిపడి ఉన్న ఏఐ ఏజెంట్లు మరియు ఉత్పాదకత సాధనాల వంటి అనువర్తిత ఏఐ నైపుణ్యాలలో మేము బలమైన




వృద్ధిని చూస్తున్నాము. ఇంజనీర్లకు, ఆచరణాత్మకమైన, ప్రత్యక్ష నైపుణ్యాలను పెంపొందించుకోవడంపై దృష్టి పెట్టడానికి మరియు ఏఐని రోజువారీ పనివిధానాలలో ఏకీకృతం చేయడానికి ఇది ఒక స్పష్టమైన సంకేతం. అన్ని పరిమాణాల పరిశ్రమలు, సంస్థలలో దీని స్వీకరణ వేగవంతం అవుతున్నందున, ప్రయోగాల దశ నుండి ఆచరణ దశకు మారగలిగే వారే ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవడానికి ఉత్తమ స్థితిలో ఉంటారు" అని అన్నారు.

అప్లైడ్ ఏఐ నైపుణ్యాల వైపు మళ్లడం అన్ని రంగాలలోనూ నియామకాలను పునర్నిర్మిస్తోంది

ఏఐ ఏజెంట్లు, ఏఐ ప్రొడక్టివిటీ, అజూర్ ఏఐ స్టూడియో, ఇంటిలిజెంట్ ఏజెంట్స్ ,ఆటోమేటెడ్ ఫీచర్ ఇంజనీరింగ్ వంటి నైపుణ్యాలకు ఎస్‌ఎంబి రంగంలో డిమాండ్ బలంగా వుంది . ఇది నిపుణులు తమ కెరీర్‌లను భవిష్యత్తుకు సిద్ధం చేసుకోవడానికి తప్పనిసరిగా పెట్టుబడి పెట్టాల్సిన సామర్థ్యాలను సూచిస్తుంది. తయారీ వంటి పరిశ్రమలలో, ఉపాధి అవకాశాలను బలోపేతం చేయడానికి ఏఐ ఏజెంట్లు మరియు ఏఐ ప్రాంప్టింగ్ కీలక నైపుణ్యాలుగా ఉద్భవిస్తున్నాయి. లింక్డ్ఇన్ ఇండియా ఇంజనీరింగ్ హెడ్, మలై లక్ష్మణన్, పెరుగుతున్న ఏఐ అవకాశాలను ఇంజనీర్లు అందిపుచ్చుకోవడంలో సహాయపడే చిట్కాలను పంచుకున్నారు:

డిమాండ్‌లో ఉన్న ఏఐ సామర్థ్యాలను పెంపొందించుకోండి: మీ పరిశ్రమలోని యజమానులు ఎక్కువగా కోరుకుంటున్న ఏఐ సాధనాలు, డేటా, మరియు అనువర్తిత సమస్య-పరిష్కారం వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాలలో నైపుణ్యాలను పెంపొందించుకోవడంపై దృష్టి పెట్టండి. మీ ఏఐ -ఆధారిత ఉద్యోగ అన్వేషణలో లక్ష్యంగా ఉండండి: మీ నైపుణ్యాలు ఉద్యోగ అవసరాలకు దగ్గరగా సరిపోయే విధులకు ప్రాధాన్యత ఇవ్వండి మరియు మీరు ఆ ఉద్యోగానికి సరిపోతారో లేదో ముందుగానే అంచనా వేయడానికి ఏఐ సాధనాలను ఉపయోగించండి. లింక్డ్ఇన్ జాబ్ మ్యాచ్ వంటి ఫీచర్లు, మీ ప్రొఫైల్ ఒక ఉద్యోగానికి ఎంతవరకు సరిపోతుందో చూపిస్తాయి. దీనివల్ల మీరు విజయం సాధించే అవకాశాలు ఎక్కువగా ఉన్న అవకాశాలపై దృష్టి పెట్టడానికి సహాయపడుతుంది.

వాస్తవ ప్రపంచ అప్లికేషన్ ను ప్రదర్శించండి: సమస్యలను పరిష్కరించడానికి , ఫలితాలను అందించడానికి మీరు ఏఐ పద్ధతులను ఎలా ఉపయోగించారో చూపించే ప్రాజెక్ట్‌లు, సాధనాలు మరియు ఉదాహరణలను హైలైట్ చేయండి. Loveable లేదా Replit వంటి మీరు ఉపయోగించే ఏఐ సాధనాల ద్వారా మీ నైపుణ్యాలను ధృవీకరించడం కూడా, యజమానులు మీ సామర్థ్యాలను త్వరగా చూడటానికి సహాయపడుతుంది.

# ప్రతి మూడు ఉద్యోగాల్లో ఒకదానిపై ఏఐ ప్రభావం




కృత్రిమ మేధస్సు తో ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ వ్యవస్థలో పెనుమార్పులు సంభవించబోతున్నాయని తాజా అంతర్జాతీయ అధ్యయనం హెచ్చరించింది. సుమారు ప్రతి మూడు ఉద్యోగాల్లో ఒకదానిలో 50 శాతం కంటే ఎక్కువ పనులు జనరేటివ్ ఏఐ ద్వారా అభివృద్ధి (ఆగ్మెంటేషన్) చెందే అవకాశం ఉందని ఈ పరిశోధన వెల్లడించింది. అమెరికాలోని మిన్నెసోటా రాష్ట్ర ఉద్యోగ ధోరణులపై చేసిన ఈ అధ్యయనం.. వేగంగా మారుతున్న భారతీయ జాబ్ మార్కెట్‌కు కూడా వర్తిస్తుంది. రాబోయే కాలంలో పని విధానంలో రాబోయే నిర్మాణాత్మక మార్పులకు సిద్ధంగా ఉండాలని పరిశ్రమలను ఈ నివేదిక హెచ్చరిస్తోంది.

## భారతీయ వర్సిటీ భాగస్వామ్యం

మిన్నెసోటాలోని యూనివర్సిటీ ఆఫ్ సెయింట్ థామస్, నార్త్ స్టార్ పాలసీ యాక్షన్ సంస్థలతో కలిసి భారత్‌కు చెందిన వోక్సెన్ విశ్వవిద్యాలయం ఏఐ రీసెర్చ్ సెంటర్ ఈ పరిశోధనలో కీలక పాత్ర పోషించింది. ఈ భాగస్వామ్యంలో భాగంగా రూపొందించిన 'GenAI Job Intelligence Dashboard'విధాన నిర్ణేతలకు, పరిశ్రమలకు దిక్సూచిలా మారనుంది. వోక్సెన్ ఎంబీఏ విద్యార్థులు సాక్షి పాఠక్, హేమాంగ్ జోషి ఈ డ్యాష్‌బోర్డ్ రూపకల్పనలో డా. అమిత్ కుమార్ బాల్, డా. పూజిత కొండపాకల మార్గదర్శకత్వంలో పాలుపంచుకున్నారు.

సంక్లిష్టమైన ఉద్యోగ డేటాను సులభంగా అర్థమయ్యేలా విశ్లేషించే ఈ ప్లాట్‌ఫామ్, ఏఐ ప్రభావం చూపే ఉద్యోగాలను గుర్తించడంలోనూ, మారుతున్న నైపుణ్య అవసరాలను ట్రాక్ చేయడంలోనూ సహాయపడనుంది. ఈ అధ్యయనం ప్రకారం, ఏఐ వల్ల ఉద్యోగాలు కోల్పోతారనే ఆందోళన కంటే, పనుల స్వరూపం మారుతుందనే అంశాన్ని గమనించాలని నిపుణులు సూచిస్తున్నారు. 'ఏఐ అంటే ఉద్యోగ నష్టం కాదు, పనుల పునర్నిర్వచనం, కొత్త అవకాశాల సృష్టి' అని వోక్సెన్ ఏఐ రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ డా. హేమచంద్రన్.కె పేర్కొన్నారు. ఏఐ సాంకేతికతకు అనుగుణంగా తమ నైపుణ్యాలను మార్చుకోలేని సంస్థలు భవిష్యత్తులో వెనుకబడే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా వర్క్‌ఫ్లో మార్పులు, డేటా ఆధారిత నిర్ణయాలు, ప్రతిభా వ్యూహాల్లో ఈ మార్పు స్పష్టంగా కనిపిస్తోంది.

## రీ-స్కిల్లింగ్ అనివార్యం!

వ్యాపార సంస్థలు ఏఐని విస్తృతంగా అవలంబిస్తున్న తరుణంలో రీ-స్కిల్లింగ్ (మళ్లీ నైపుణ్యం పొందడం), మానవ వనరుల ప్రణాళిక, విద్యా విధానాల సమన్వయం అత్యవసరంగా మారాయి. విద్యాసంస్థలు కేవలం సిద్ధాంతాలకే పరిమితం కాకుండా, వోక్సెన్ విద్యార్థుల మాదిరిగా నిజజీవిత డేటాతో పని చేస్తూ భవిష్యత్ సవాళ్లకు సిద్ధం కావాలని ఈ ప్రాజెక్టు స్పష్టం చేస్తోంది. అదే సమయంలో, ఆవిష్కరణలకు, ఉద్యోగుల సంక్షేమానికి మధ్య సమతుల్యత పాటిస్తూ, బాధ్యతాయుతమైన ఏఐ వినియోగాన్ని ప్రోత్సహించాలని ఈ అధ్యయనం ప్రభుత్వాలను, సంస్థలను కోరుతోంది.

# స్నాన యంత్రం

## హ్యూమన్ వాషింగ్ మెషీన్ ఇది ధర 3 కోట్లు

అధునాతన సాంకేతికత, ఆవిష్కరణలకు నిలయమైన జపాన్‌లో మరో వినూత్న సాధనం రూపుదిద్దుకుని విశ్వవిపణిలోకి అడుగుపెట్టింది. హాయిగా నచ్చిన సంగీతం వింటూ, సినిమా చూస్తూ కేవలం 15 నిమిషాల్లో అత్యంత శుభ్రంగా స్నానం పూర్తిచేయాలనుకునే వారి కోసం ' ఏ సైన్స్ కో' సంస్థ ప్రపంచంలోనే తొలిసారిగా మానవ వాషింగ్ మెషీన్‌ను మార్కెట్లోకి తీసుకొచ్చింది. ఇటీవల ఒసాకా నగరంలో 'ఎక్స్‌పో-2025'లోనూ దీని నమూనాను ప్రదర్శించగా ఇప్పుడిది మార్కెట్లోకి వచ్చింది. దీని ధర మూడు కోట్ల రూపాయలు.

## కష్టపడకుండా చక్కటి స్నానం

ఎలాంటి ఇబ్బంది లేకుండా హాయిగా స్నానంకానిచ్చేలా ఈ వాషింగ్ మెషీన్‌ను డిజైన్‌చేశారు. చూడ్డానికి యుద్ధవిమాన కాక్‌పిట్‌లాగా తోచినా ఇది వాస్తవానికి పారదర్శక పదార్థంతో చేసిన ఒక పాడ్. 2.3 మీటర్ల పొడవైన ఈ పాడ్‌లో తల కాస్తంత ఎత్తులో ఉండేట్లు పడుకున్నాక పైన మూత మూసుకుంటుంది. సగం వరకు గోరువెచ్చని స్వచ్ఛమైన నీరు నిండాక అత్యంత వేగంతో నీరు శరీరమంతా చిమ్ముతుంది. వేగం ధాటికి చర్మం మీది మట్టి, మృతకణాలు చెల్లాచెదురవుతాయి. ఈ నీటికి బ్యాక్టీరియావంటి హానికారక సూక్ష్మజీవులను చంపేసే ఔషధ గుణముంది. అసౌకర్యంగా అనిపిస్తే మనసును ఆహ్లాదపరచడానికి ఎదురుగా ఎల్‌ఈడీ తెరలు సిద్ధంగా ఉంటాయి. నచ్చిన పాట, సినిమా, సంగీతం వెనువెంటనే వినే ఏర్పాట్లు ఉన్నాయి. శరీర ఉష్ణోగ్రతకు తగ్గట్లు నీటి వేడిశాతం మారుతుంది. తుంపర్లు సైతం తమ వంతు కృషిచేస్తూ స్నానంచేసే వ్యక్తి బడలికను పోగొడతాయి. అత్యంత సూక్ష్మ బుడగలు చర్మం మీది మృతకణాలు, చెడు రసాయనాలు, జిడ్డును మటుమాయం చేస్తాయి. ఈ మొత్తం స్నానపర్వం 15 నిమిషాల్లోనే ముగుస్తుంది. శరీరంలో ఏ భాగంలో ఇంకా మురికి ఉండిపోయిందో అప్పటికప్పుడు తనిఖీచేసే బయోమెట్రిక్ స్కానర్లను సైతం ఈ వాషింగ్ మెషీన్‌లో అమర్చారు. దీంతో అసమగ్రంగా స్నానం కానిచ్చేశామన్న భావన అస్సలు కలగదు.

## మూడింటి కలబోత

స్నానం, స్పా, ఆరోగ్య స్కానింగ్.. ఇలా మూడింటి కలబోతగా తయారైన ఈ వాషింగ్ మెషీన్‌కు మిరాయ్ నింజెన్ సెంటకుకీ అని పేరు పెట్టారు. జపనీస్ భాషలో మిరాయ్ అంటే భవిష్యత్తు, నింజెన్ అంటే మనిషి, సెంటకుకీ అంటే శుభ్రపరచడం. పూర్తిస్థాయిలో ఆటోమేటిక్‌గా పనిచేసే వ్యక్తిగత స్నానగదిలా ఇప్పుడిది ఇంటర్నెట్‌లోనూ హల్‌చల్ చేస్తోంది. 3 కోట్లరూపాయలు పెట్టి కొనే వ్యక్తులు ప్రపంచవ్యాప్తంగా పెద్దసంఖ్యలో ఉన్నారని కంపెనీ అధికారప్రతినిధి సచికో మయూకురా చెప్పారు. విలాసవంత రిసార్ట్‌లు, లగ్జరీ హోటళ్లు, రెస్టారెంట్లు, వెల్‌నెస్ సెంటర్లు, సంపన్నులు దీనిని కొనేందుకు అమితాసక్తి కనబరుస్తున్నారని ఆమె వెల్లడించారు.



RNI : APTEL/25/A0108
మహి న్యూస్
తెలుగు దినపత్రిక
epaper: https://epaper.mahinewsindia.com
బుధవారం - 29 - ఏప్రిల్ - 2026

## బీసీ రిజర్వేషన్లపై మే 1న 'డెడికేటెడ్ కమిషన్' బహిరంగ విచారణ

శ్రీకాకుళం, మహి న్యూస్, ఏప్రిల్ 28: స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల ఖరారుకు సంబంధించి ప్రభుత్వం నియమించిన 'డెడికేటెడ్ కమిషన్' మే 1వ తేదీన జిల్లాలో పర్యటించనుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. రిటైర్డ్ ఐ.ఏ.ఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా అధ్యక్షతన ఏర్పడిన ఈ కమిషన్, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 'ట్రిపుల్ టెస్ట్' నిబంధనలను అనుసరిస్తూ బీసీల వెనుకబాటుతనంపై క్షేత్రస్థాయిలో అనుభవాధారిత పరిశోధన నిర్వహించనుంది. ఇందులో భాగంగా మే 1న ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కుల సంఘాలు, ప్రజా ప్రతినిధులు, ఆసక్తి గల వ్యక్తుల నుంచి నేరుగా వినతిపత్రాలను స్వీకరిస్తారని, అనంతరం మధ్యాహ్నం 3.00 గంటల నుంచి కమిషన్ బృందం క్షేత్ర పర్యటన చేపడుతుందని ఆయన వివరించారు. జిల్లాలోని బీసీ కుల సంఘాల ప్రతినిధులు, మేధావులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ తమ విన్నపాలను వ్రాతపూర్వకముగా కమిషన్‌కు అందజేయాలని కలెక్టర్ సూచించారు. వినతిపత్రాలు కేవలం స్థానిక సంస్థల్లో బీసీల స్థితిగతులు, రిజర్వేషన్ల శాతానికి సంబంధించిన అంశాలకే పరిమితమై ఉండాలని, ప్రతిపాదనలతో పాటు తగిన సాక్ష్యాధారాలు లేదా పత్రాల నకళ్లను జతచేయాలని కోరారు. నిర్ణీత సమయంలో కలెక్టరేట్‌కు చేరుకుని కమిషన్ ప్రతినిధులను కలిసి తమ సామాజిక వర్గాల వెనుకబాటుతనంపై స్పష్టమైన గణాంకాలు, వాస్తవ వివరాలను సమర్పించాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ విజ్ఞప్తి చేశారు.

## బ్యాంకింగ్ సేవలు, సైబర్ భద్రతపై అవగాహన కలిగి ఉండాలి

### కోవిడ్ అనాథలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన




శ్రీకాకుళం, మహి న్యూస్, ఏప్రిల్ 28: భవిష్యత్తు అవసరాల దృష్ట్యా ప్రతి ఒక్కరికీ ఆర్థిక అంశాలపై కనీస అవగాహన ఉండాలని ముఖ్యంగా బ్యాంకింగ్ సేవలు, పొదుపు పథకాల పట్ల అప్రమత్తంగా ఉంటూనే, సైబర్ మోసాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని జిల్లా లీడ్ మేనేజర్ పి. శ్రీనివాసరావు పేర్కొన్నారు. భారత ప్రభుత్వ మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో శ్రీకాకుళం జిల్లా శిశు సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక సదస్సు నిర్వహించారు. 'పిఎం కేర్ ఫర్ చిల్డ్రన్' లబ్ధిదారులైన కోవిడ్ అనాథ పిల్లలతో శ్రీనివాసరావు మాట్లాడుతూ.. అందుబాటులో ఉన్న వివిధ బ్యాంకింగ్ సేవలు, ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాల ప్రయోజనాలను వివరించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ భద్రత ప్రాధాన్యతను చెప్పారు. అనంతరం హెడ్ పోస్ట్ మాస్టర్ రంగారావు మాట్లాడుతూ.. తపాలా శాఖలో ఉన్న వివిధ రకాల పొదుపు పథకాలు, వాటి ద్వారా చేకూరే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. జిల్లా మహిళా, శిశు సంక్షేమ, సాధికారత అధికారిణి ఎస్. సువర్ణ పిల్లలతో ముచ్చటించారు. ఆర్థిక క్రమశిక్షణతో పాటు సమాజంలో మంచి ప్రవర్తనతో మెలిగి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆమె ఆకాంక్షించారు. ప్రభుత్వ పథకాలను అందిపుచ్చుకుని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మిషన్ కోఆర్డినేటర్ ఉమామహేశ్వరి, డి సి పి ఓ కె.వి.రమణ, బాలల రక్షణ అధికారులు ఇప్పిలి లక్ష్మీ నాయుడు, మెట్ట మల్లేశ్వరరావు, తలే లక్ష్మణరావు పాల్గొన్నారు. వీరితో పాటు సిబ్బంది ధర్మాన సీతారాములు, మధుర మీనాక్షి, జనార్దన్, అరుణ, గీత, శ్రీనివాస రావు, పిల్లల సంరక్షకులు హాజరయ్యారు.

## రెడ్ క్రాస్ సేవలు అభినందనీయం

### ఎస్‌పీడీ బి. శ్రీనివాసరావు



శ్రీకాకుళం, మహి న్యూస్, ఏప్రిల్ 28: సమాజహితం కోసం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని సర్వశిక్షా అభియాన్ రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. శ్రీనివాసరావు కొనియాడారు. మంగళవారం ఆయన శ్రీకాకుళంలోని రెడ్ క్రాస్ థలసేమియా బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూజన్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా రెడ్ క్రాస్ కోశాధికారి కనుగుల దుర్గా శ్రీనివాసరావు సెంటర్ పనితీరును వివరిస్తూ.. గత ఏడాది మే నెలలో రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా వర్చువల్‌గా, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ సమక్షంలో ఈ కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ కేంద్రం ద్వారా 451 మంది థలసేమియా బాధితులకు ఉచితంగా రక్తాన్ని ఎక్కించడంతో పాటు మందులను కూడా పంపిణీ చేస్తున్నామని కోశాధికారి పేర్కొన్నారు. బాధితులతో పాటు వచ్చే వారికి ఉచిత భోజనం, ప్రయాణ ఖర్చులు కూడా సంస్థే భరిస్తోందని వివరించారు. దాతలు, కార్పొరేట్ సంస్థలు సి.ఎస్.ఆర్ నిధుల ద్వారా ఈ చిన్నారుల మందుల ఖర్చులకు సహకరించాలని ఆయన కోరారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ.. రెడ్ క్రాస్ సంస్థ సమాజ స్థాపనలో కీలక పాత్ర పోషిస్తోందని, ఇలాంటి సేవా కార్యక్రమాల్లో తనను భాగస్వామిని చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వారి కుటుంబ సభ్యుల చేతుల మీదుగా చిన్నారులకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సెక్రటరీ బి. మల్లేశ్వరరావు, మేనేజింగ్ కమిటీ సభ్యులు పి. వైకుంఠరావు, ఎం. కళ్యాణ్ చక్రవర్తి, ప్రోగ్రామ్ మేనేజర్ జి. రమణ, యాక్టివ్ మెంబర్ వి. శ్రీవర్ధన్, అకౌంట్స్ మేనేజర్ బి. సతీష్, సిబ్బంది కె. అనురాధ, బి. రాజేశ్వరి, ఎం. శ్యామలత, ఎం. వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## మే 3 నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

శ్రీకాకుళం, మహి న్యూస్, ఏప్రిల్ 28: మే 3న జరగనున్న నీట్ పరీక్ష కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తెలిపారు. జిల్లాలోని నాలుగు ప్రధాన కేంద్రాల్లో మొత్తం 1,951 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారన్నారు. ఆర్జీయూకేటీ, ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల, కేంద్రీయ విద్యాలయ, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో పరీక్షా నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలను జాయింట్ కలెక్టర్ పర్యవేక్షించారు. అభ్యర్థులకు తాగునీరు, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేస్తూ, పరిసర ప్రాంతాల్లో నిషేధాజ్ఞలు అమలు చేయాలని నిర్ణయించారు. అభ్యర్థుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సు సర్వీసులతో పాటు, అత్యవసర వైద్య సేవల కోసం ప్రతి కేంద్రం వద్ద అంబులెన్స్ సౌకర్యాన్ని అందుబాటులో ఉంచనున్నారు. పరీక్షా సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, నిబంధనలను కచ్చితంగా పాటించాలని అధికారులకి స్పష్టం చేశారు.

## ఈనెల 30న రసాయన విపత్తులపై మాక్ ఎక్సర్సైజ్




శ్రీకాకుళం, మహి న్యూస్, ఏప్రిల్ 28: విపత్తుల వేల శాఖల మధ్య సమన్వయం ముఖ్యమని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరక్టర్ ప్రఖార్ జైన్ తెలిపారు. మంగళవారం అన్ని జిల్లాల వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో విపత్తులు సంభవించే సమయంలో తీసుకోవాలిసిన చర్యలపై టేబుల్ టాప్ ఎక్సర్సైజ్ నిర్వహించారు. శ్రీకాకుళం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విపత్తుల సమయంలో పాల్గొనే అత్యంత ప్రాధాన్య శాఖల జిల్లా అధికారులు సూచనలను జారీ చేశారు. ముఖ్యంగా ఈనెల 30వ తేదీన రాష్ట్రంలోని 21 జిల్లాలలో రసాయన విపత్తుల సమయంలో తీసుకోవలసిన చర్యలపై మాక్ ఎక్సర్సైజ్ నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈమాక్ ఎక్సర్సైజులో రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ, జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ, పోలీస్ ,వైద్య ఆరోగ్య ,పరిశ్రమల ,రవాణా తదితర శాఖలు పాటించవలసిన ప్రామాణిక నిర్వహణ పద్ధతి (ఎస్ ఓ పి)పై విపులంగా చర్చించారు. విపత్తుల సమయంలో ప్రజలు పాటించాల్సిన విషయాలపై సమగ్ర అవగాహన కలిగించాలని పేర్కొన్నారు. రసాయన విపత్తులు సంభవించే సమయంలో వాటి స్థాయిని లెక్కించుట కొరకు కావలసిన అన్ని పరికరములను మాక్ ఎక్సర్సైజ్ నందు ఏర్పాటుచేయాలని పేర్కొన్నారు. విపత్తుల వేల జిల్లాలో ఇన్సిడెంట్ కమాండర్లుగా జిల్లా కలెక్టర్లు, స్థానిక ఇన్సిడెంట్ కమాండర్లుగా సంబంధిత రెవిన్యూ డివిజనల్ అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రమాద సమయాల్లో తక్షణ చర్యలు , శాఖల మధ్య సమన్వయం, పూర్తి అవగాహన ముఖ్యమని పేర్కొన్నారు. క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలింపు, మెడికల్ టీంలు సిద్ధంగా ఉండాలన్నారు. కాలుష్యం ఎంత వరకు వ్యాప్తి చెందుతుందో అంచనా వేసి హాట్ ,వార్మ్ ,కోల్డ్ జోన్ గా గుర్తించాలని తెలియజేశారు. బాధితులను ఆస్పత్రులకు తరలించుటకు గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసి తరలించాలన్నారు. 30వ తేదీన ఉదయం 8 గంటలకు రెడ్డీస్ ల్యాబ్ లో మాక్ డ్రిల్ ప్రారంభించాలన్నారు. పరిసర ప్రాంతాల ప్రజలకు పూర్తి అవగాహన కలిగే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా నుండి ఆర్డీఓ కె. సాయి ప్రత్యూష, డిపిఎం రాము, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రాంబాబు, జిల్లా అగ్నిమాపక అధికారి మోహనరావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. రవిబాబు, రవాణా శాఖ ఎంవిఐ గంగాధర్ , పరిశ్రమల శాఖ ఎడి గురునాథరావు, వైద్య ఆరోగ్య శాఖ నుండి డాక్టర్ సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# దశ మారనున్న హౌస్ గణేష్ చెరువు

### జలధార – జల హారతిలో పనులు మంజూరు



గుంటూరు, మహి న్యూస్, ఏప్రిల్ 28 : జలధార – జల హారతి కార్యక్రమం నీటి వసతుల రూపురేఖలను మార్చనుంది. జిల్లాలో 12 వందలకు పైగా ఉన్న చెరువులను గుర్తించి పనులను చేసి నీటి నిల్వను చేయుటకు చర్యలు చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా గ్రామస్థాయి ప్రణాళికలు రూపొందించడం జరిగింది. దీర్ఘకాలంగా ఎటువంటి పనులకు నోచుకోక నీరు నిలువ కాకుండా నిరుపయోగంగా కనిపిస్తున్న చెరువులు కొద్ది రోజుల్లో జలాలతో తొణికిసలాడనుంది. ప్రతి చెరువును పూర్తిస్థామధ్యంలో నీటి నింపాలని పచ్చదనం పెంచాలని జిల్లా యంత్రాంగం యోచిస్తుంది. ఇందులో భాగంగా

ఫిరంగిపురం మండలం హౌస్ గణేష్ గ్రామంలో మధ్య తరహా నీటిపారుదల చెరువుగా ఉన్న హౌస్ గణేష్ చెరువును గుర్తించడం జరిగింది. దీర్ఘకాలంగా ఎటువంటి ఆదరణకు నోచుకోని ఈ చెరువు దశ మారనుంది. కొండవీడు రిజర్వు అటవీ ప్రాంతం నుండి వరద నీరు వచ్చి ఈ చెరువులోకి చేరుతుంది.

### 3.80 చదరపు కిలోమీటర్ల మేరా క్యాచ్

మెంట్ ప్రాంతం ఈ చెరువుకు ఉంది. 1,140 మీటర్ల చెరువుగట్టు, రెండు వేల మూడు వందల నుండి రెండు వేల ఐదు వందల మీటర్ల మేర నీటిపారుదల కాలువ కలిగి ఉంది.1,586 క్యూసెక్కుల వరద నీటిని గరిష్టంగా విడుదల చేసే సామర్థ్యం ఈ చెరువుకు ఉంది. 14.73 ఎం.సి.ఎఫ్.టి నీటి సామర్థ్యం కలిగిన హౌస్ గణేష్ చెరువు 109 ఎకరాల భూగర్భంతో 192 ఎకరాల రిజిస్టర్ ఆయా కట్టు కలిగి ఉంది. ఈ చెరువును పూర్తి స్థాయిలో నీటి సామర్థ్యాన్ని నిలుపుదల చేయుటకు మిగులు నీరు పారుదలకు అవసరమగు మరమ్మతులు చేయడం, తూర్పు దిశగా ఉన్న చెరువుగట్లను బలోపేతం చేయడం, శిథిలావస్థలో ఉన్న స్లూయిష్ పునరుద్ధరణ చేయడం, ఫీడర్ ఛానల్ ను పునరుద్ధరణ చేయడం, చెరువు పూడికలు తీయడం అవసరమని గుర్తించడం జరిగింది. ఇందుకు రూ.76 లక్షల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా వేయడం జరిగింది. జలధార – జల హారతి కార్యక్రమంలో భాగంగా ఈ పనులను మంజూరు చేయడం జరిగింది.

### "జలధార – జలహారతి" కార్యక్రమంలో

జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ ఏప్రిల్ 18న చెరువు పనులకు శ్రీకారం చుట్టారు. పెద్ద ఎత్తున చేపట్టడం జరిగింది. ఫీడర్ ఛానల్ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నారు. చెరువులో గరిష్టంగా నీటి నిల్వలు నింపుటకు ఫీడర్ ఛానల్ప్రా ముఖ్యత అందరికీ తెలిసిందే. క్యాచ్మెంట్ ఏరియా నుండి ఫీడర్ ఛానల్ ద్వారా చెరువులలో నీరు చేరడం జరుగుతుంది. ఫీడర్ ఛానల్ లలో ఎక్కడ ఆటంకం కలగకుండా నేరుగా నీటి ప్రవాహం ఉండే విధంగా అన్ని చర్యలు చేపట్టారు. మరమ్మతులు పూర్తి చేయడం వలన గరిష్ట నీటి నిల్వ జరిగే రిజిస్టర్ ఆయకట్టుకు సాగునీరు అందడమే కాకుండా, అదనపు ఆయకట్టుకు కూడా నీరు అందే అవకాశం పుష్కలంగా ఉంది. అధికారుల సైతం ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షణ చేస్తూ త్వరితగతిన పూర్తి చేయుటకు చర్యలు చేపడుతున్నారు. జల ధార జల హారతి కార్యక్రమం జిల్లా రూపురేఖలు మారుటకు ఒక మంచి అవకాశంగా నిలుస్తుందటంలో సందేహం లేదు. జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రతి నీటి వసతిని గుర్తించి దాన్ని పూర్తి సామర్థ్యంతో నింపుటకు కృషి చేస్తున్నామన్నారు. ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచుటకు అన్ని చర్యలు చేపడతామని చెప్పారు.

## జిల్లాలో పెట్రోల్, డీజల్ లకు కొరత లేదు




శ్రీకాకుళం, మహి న్యూస్, ఏప్రిల్ 28: జిల్లాలో పెట్రోల్, డీజిల్ లకు కొరత లేదని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడించారు. మంగళవారం శ్రీకాకుళం నగరంలో గల బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఇండియన్ ఆయిల్ బంక్, రైతు బజార్ పక్కన గల ఇండియన్ ఆయిల్ బంక్, డే అండ్ నైట్ దగ్గర గల హెచ్ పీ బంకులను ఆయన సందర్శించారు. ఆయిల్ అయిపోక ముందే ఇండెంటెడ్ పెట్టినందున వలన ఆయిల్ వెంటనే వచ్చిందని, బంకు యాజమానులను ఆయన అభినందించారు. నిన్న ఎంత ఆయిల్ వేయించారు.. ఈ రోజు ఎంత పెట్రోలు వేయించారో వాహన చోదకులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో 5 పెట్రోల్ బంకుల్లో ఆయిల్ లేకపోతే విశాఖపట్నం నుండి వెంటనే వచ్చిందన్నారు. అమ్ముకునే వారికి పెద్ద మొత్తంలో ఆయిల్ వేయవద్దని ఆదేశించారు. రైతు బజార్ వద్ద గల పెట్రోల్ బంకులో 8 వేల లీటర్లు అందుబాటులో ఉందన్నారు. ఆయిల్ ఉంటుండగానే పెట్రోల్ కంపెనీకి ఇండెంటెడ్ పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. అన్ని బంకుల్లో పెట్రోల్, డీజిల్ విక్రయాలు జరుగుతున్నట్లు చెప్పారు. కలెక్టరేట్ లో ఒక కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పెట్రోల్ బంకులు వద్ద ఒక విఆర్ఓ, పోలీసు ఉంటారన్నారు. కొన్ని బంకులకు ఒక స్పెషల్ ఆఫీసర్ ను నియమించినట్లు వివరించారు. పెట్రోల్, డీజిల్ లేదని ఎవరూ అసత్య ప్రచారం చేయొద్దన్నారు. మత్స్యకారులు, రైతులకు సంబంధించి సంబంధిత సచివాలయాల అసిస్టెంట్లు కూపన్లు జారీ చేస్తారని, వారు అందుబాటులో లేని యెడల బంకులు వద్ద ఉన్న విఆర్ఓ లు కూపన్లు జారీ చేస్తారన్నారు. విఆర్ఓ, సచివాలయాల సంబంధిత అసిస్టెంట్లు కో ఆర్డినేట్ చేసుకోవాలన్నారు. పెట్రోల్ డీజిల్ లకు ఏ విధమైన కొరత లేదన్నారు. అసిస్టెంట్ కలెక్టర్ హరి ఓం పాండియ, తదితరులు పాల్గొన్నారు.

## సహాయ కలెక్టర్‌గా హరిఓం పాండియా బాధ్యతల స్వీకరణ




శ్రీకాకుళం, మహి న్యూస్, ఏప్రిల్ 28: జిల్లా సహాయ కలెక్టర్ (శిక్షణ)గా 2025 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి హరిఓం పాండియా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో బాధ్యతలు చేపట్టిన ఆయన, అనంతరం జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. రాజస్థాన్‌లోని బికనీర్‌కు చెందిన హరిఓం పాండియా విద్యార్థి దశ నుంచే ప్రతిభ కనబరిచారు. బి.ఎ. ఎల్.ఎల్.బి పూర్తి చేసిన ఆయన, కేవలం 23 ఏళ్ల వయసులోనే తన తొలి ప్రయత్నంలోనే సివిల్ సర్వీసెస్ పరీక్షలో 160వ ర్యాంకు సాధించి ఐఏఎస్ అధికారిగా ఎంపికయ్యారు. ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు కేటాయించబడిన ఆయన, జిల్లా శిక్షణలో భాగంగా శ్రీకాకుళం జిల్లాకు విచ్చేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని భౌగోళిక పరిస్థితులు, ప్రభుత్వ పథకాల అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించి పాలనాపరమైన అంశాలపై అవగాహన పెంచుకోనున్నట్లు తెలిపారు. శ్రీకాకుళం జిల్లాలో శిక్షణ పొందడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు ఆయనను కలిసి అభినందనలు తెలియజేశారు.

## జిల్లాలో డ్రైడ్ అవుట్ బంకులు లేవు



గుంటూరు, మహి న్యూస్, ఏప్రిల్ 28 : జిల్లాలో డ్రైడ్ అవుట్ బంకులు లేవని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ తెలిపారు. మంగళవారం రాత్రి మంగళగిరిలో పలు పెట్రోల్ బంకులను జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 195 బంకులలో ఇంధనం అందుబాటులో ఉందని, ఎక్కడా డ్రైడ్ అవుట్ (ఇంధనం లేని) బంకులు లేవని స్పష్టం చేశారు. హెచ్.పి.సి.ఎల్, ఐ.ఓ.సి.ఎల్, బి.పి.సి.ఎల్ కంపెనీల అధికారులతో చర్చించామని, ఎటువంటి సమస్య ఉండదని అన్నారు. కొండపల్లి ఇంధన నిల్వల ప్రదేశాన్ని సందర్శించామని, ఇంధన నిల్వలు అందుబాటు పరిస్థితి ఆరా తీసామన్నారు. ఇంధన నిల్వలు సరిపడా ఉన్నాయని, ఎటువంటి ఆందోళన అవసరం లేదని స్పష్టం చేశారు. జిల్లాలో ప్రజలకు అవసరమైన మేరకు ఇంధన సరఫరా నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలు అపోహలకు లోనుకావద్దని కోరారు. పెట్రోల్ బంకుల్లో సరఫరా వ్యవస్థను పర్యవేక్షిస్తూ ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా పనిచేస్తోందని తెలిపారు.

## ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో రాష్ట్ర స్థాయి మాక్ డ్రిల్



తాళ్ళరేవు, మహి న్యూస్, ఏప్రిల్ 28: తాళ్ళరేవు మండలం గాడి మొగ గ్రామంలో ఈ నెల 30 నిర్వహించే అవగాహన మాకు డ్రిల్ సంబంధించి మంగళవారం తాళ్ళరేవు మండల పరిషత్ కార్యాలయంలో కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు.. సంబంధిత అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మల్లిబాబు మాట్లాడుతూ.. ప్రకృతి వైపరీత్యాల సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో రాష్ట్ర స్థాయి మాక్ డ్రిల్ సక్రమంగా నిర్వహించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఇందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని ఆయన సూచించారు. ముఖ్యంగా గ్రామస్తులకు మాకు డ్రిల్ పై అవగాహన కల్పించి అప్రమత్తం చేయాలన్నారు. ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు త్వరితగతిన చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం ఉండేలా చూడాలన్నారు. సమావేశంలో ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రాంబాబు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కీర్తి దాట్ల. మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## 30న జాబ్ మేళా

శ్రీకాకుళం, మహి న్యూస్, ఏప్రిల్ 28: నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ఈ నెల 30వ తేదీన ఉదయం 10 గంటలకు నగరంలోని బలగ రోడ్, హాస్పిటల్ జంక్షన్ వద్ద గల ప్రభుత్వ డీఎల్‌టీసీ, ఐటీఐ ప్రాంగణంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కొత్తలంక సుధ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో జరిగే ఈ మేళాలో పేటీఎం సంస్థ 95 ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ (పదో తరగతి అర్హత, వేతనం రూ.17,500), టీమ్ లీజ్ ఎస్‌బీఐ కార్డ్స్ సంస్థ 150 బ్రాంచ్ రిలేషన్‌షిప్ ఎగ్జిక్యూటివ్ (ఇంటర్ అర్హత, వేతనం రూ.18,000 – 25,000) పోస్టులను భర్తీ చేయనున్నాయి. 18 నుండి 35 ఏళ్ల మధ్య వయస్సు గల ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటా, విద్యార్హత ధ్రువపత్రాలు, ఆధార్ కార్డుతో హాజరుకావాలని, అలాగే తమ వివరాలను ఎఎఎ.అఎం.స్రశీజ.ఱఅ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు.

## పెనుశిల లక్ష్మీ నృసింహ స్వామి వారి దేవస్థానానికి కాణిపాకం దేవస్థానం నుండి పట్టు వస్త్రాలు సమర్పణ





చిత్తూరు జిల్లా కాణిపాకం ఏప్రిల్ 28.మహి న్యూస్,: చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం నుండి పెంచలకోన శ్రీ పెనుసిల లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానానికి స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా పట్టు వస్త్రాలను కాణిపాకం దేవస్థానం చైర్మన్ మణి నాయుడు, దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ అందించడం జరిగింది. అనంతరం లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న వీరికి దేవస్థానం వారు తీర్థప్రసాదాలను అందించడం జరిగింది. కానిపాకం ఆలయం వారికి లక్ష్మి నరసింహ స్వామి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పెంచలకోన దేవస్థానం ఈ.వో కోవూరు జనార్దన్ రెడ్డి, కాణిపాకం పాలకమండలి సభ్యురాలు అనసూయ, సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, అర్చకులు, వేద పండితులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలకు సత్వర పరిష్కారం

### మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు.

మైలవరం. ఏప్రిల్ 28. : ప్రజల వద్దకు పాలనను చేర్చి, ఎక్కడికక్కడే సమస్యలను పరిష్కరించేలా ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. రెడ్డిగూడెంలోని మండల పరిషత్తు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రజాదర్బారులో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు పాల్గొన్నారు. నిర్విరామంగా వినతులను స్వీకరించారు. ప్రజల సమస్యలను ఓపికగా విని వారి సమస్యల పరిష్కారం కోసం ఆదేశించారు. 47 మంది అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ. ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదన్నారు. అధికారులు ఎక్కడా నిర్లక్ష్యంగా ఉండకూడదన్నారు. ప్రజా సమస్యలకు నాణ్యమైన పరిష్కారాన్ని చూపించాలన్నారు. ఒకవేళ సమస్య పరిష్కారం కానీ పక్షంలో ఎందుకు పరిష్కారం కావడం లేదు దానికి సంబంధించిన విషయాలను కూడా ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రభుత్వ అధికార యంత్రాంగం ఎక్కడికక్కడ బాధ్యతతో పని చేయాలన్నారు. సమస్యల మూలాలను గుర్తించి శాశ్వత పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రజాదర్బారులో పోలీసు, రెవెన్యూ, పంచాయతీ రాజ్, విద్యుత్తు, రహదారుల అభివృద్ధి, వివిధ శాఖలకు సంభందించిన సమస్యలతో పాటు వ్యక్తిగత సమస్యలపై ప్రజలు ఆర్జీలు సమర్పించారు. అన్నేరావుపేటలో స్మశానవాటికకు రోడ్డు అభివృద్ధి చేయాలని, స్కూల్ భవనాలు నిర్మించాలని, రుద్రవరం – కుదప రోడ్డు మార్గంలో రెండు కల్వర్టులు నిర్మించాలని, గతంలో ఇళ్లస్థలాలు 1.5 సెంట్లు ఇచ్చారని, దాన్ని 3 సెంట్లుగా మార్చి ఇవ్వాలని, జెడ్పి హైస్కూల్ ప్రహరీ గోడ నిర్మించాలని, స్మశానవాటికలను అభివృద్ధి చేయాలని, ఎన్.ఎస్.పి కాల్వ గట్లుపై చెట్లను నరికిన వైనంపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లో జరిగిన పొరబాటు సరిదిద్దాలని, చిరుద్యోగం ఇప్పించాలని, హౌసింగ్ పథకం కింద ఇళ్ళు మంజూరు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని రవాణా చేయాలని, కాటాలో వ్యత్యాసం లేకుండా చూడాలని కోరగా అధికారులతో మాట్లాడి వెంటనే సమస్యలను పరిష్కారించారు. అధికారులు, ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా రూపొందించడమే లక్ష్యం

### –జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్

పుట్టపర్తి ఏప్రిల్ 28 : సత్యసాయి జిల్లా బ్యూరో: కలెక్టరేట్ లోని మినీ కన్ఫారెన్స్ హాలు నందు శ్రీ సత్యసాయి జిల్లాలో మాదక ద్రవ్యాల (నార్కోటిక్స్) నిర్మూలనకు కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి ఎన్–కార్డ్ కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ , ఇతర ఉన్నతాధికారులతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల రవాణా, వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. పాత కేసుల్లోని నిందితులపై నిరంతరం నిఘా ఉంచి, వారిని బైండోవర్ చేయాలన్నారు. అలాగే గ్రామాల్లో బెల్ట్ షాపులను పూర్తిగా నిర్మూలించాలని అధికారులను ఆదేశించారు. యువత డ్రగ్స్ బారిన పడకుండా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో అనంతపురం అసిస్టెంట్ కమిషనర్ ప్రసాద్, డీపీఈఓ గోవింద నాయక్, ఏఈఎస్ నరసింహులు మరియు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## తిరుచానూరులో అన్నప్రసాద కేంద్రాన్ని పరిశీలించిన టిటిడి ఈవో



తిరుచానూరు , మహి న్యూస్, ఏప్రిల్ 28: తిరుచానూరులోని తోళ్లప్ప గార్డెన్‌లో ఉన్న శ్రీ వేంకటేశ్వర నిత్య అన్నప్రసాద వితరణ కేంద్రాన్ని టిటిడి ఈవో ఎం. రవిచంద్ర మంగళవారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవో అన్నప్రసాద వితరణ విధానాన్ని సమగ్రంగా పరిశీలిస్తూ భక్తులతో నేరుగా మాట్లాడారు. అన్నప్రసాదాల నాణ్యత, సమయపాలన, సేవల నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు.



వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, తాగునీరు, రాత్రి వరకు వితరణ సమయాలపై అధికారులను ప్రశ్నించి వివరాలు సేకరించారు. అనంతరం అన్నప్రసాద భవనంలోని స్టోర్‌రూమ్, కోల్డ్ స్టోరేజ్, వంటగది, పరిశుభ్రతను పరిశీలించి కూరగాయలు, ఆకుకూరల నిల్వలపై సమీక్షించారు.



అదేవిధంగా, ఉపయోగంలో లేని ఫర్నిచర్, పనికిరాని యంత్రాలు, ఇనుము వ్యర్థాలను త్వరితగతిన డిస్పోజ్ చేసేలా నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు. సిబ్బందికి జీతభత్యాలు సకాలంలో అందుతున్నాయా, ఎలాంటి కోతలు ఉన్నాయా అనే అంశాలపై కూడా విచారణ జరిపారు. ఈ కార్యక్రమంలో సివిఎస్వో కే.వి. మురళీకృష్ణ, అన్నప్రసాద కేంద్రం అధికారి విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న

### - ఉప రాష్ట్రపతి సి పి రాధాకృష్ణన్



తిరుచానూరు,మహి న్యూస్, ఏప్రిల్ 28: భారత ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ మంగళవారం తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న



ఉపరాష్ట్రపతికి అర్చకులు సంప్రదాయబద్ధంగా ఇస్తికాపాల్ స్వాగతం పలికారు. ఆయన ఆలయంలోని




ధ్వజస్తంభానికి మొక్కుకుని శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆశీర్వాద మండపంలో టీటీడీ ఈవో ఎం. రవిచంద్ర అమ్మవారి ప్రసాదాలు అందజేసి శేష వస్త్రంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, టీటీడీ బోర్డు సభ్యులు జి.భానుప్రకాశ్ రెడ్డి, జేఈవో వి వీరబ్రహ్మం, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, సీవీఎస్వో మురళీకృష్ణ, తిరుచానూరు ఆలయ డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న భారత ఉప రాష్ట్రపతి



తిరుమల, మహి న్యూస్ ఏప్రిల్ 28 : భారత ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ మంగళవారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయం వద్దకు ఉపరాష్ట్రపతి చేరుకోగానే రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి తో బాటు టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, ఈవో



ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, సి వి ఎస్ ఓ మురళీకృష్ణలు ఆయనను సాదరంగా ఆహ్వానించగా, అర్చక బృందం ఆలయ మర్యాదలతో ఇస్తికఫాల్ స్వాగతం పలికారు. అనంతరం ధ్వజస్తంభానికి నమస్కరించుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. ఆ తర్వాత వకుళామాత, విమాన వేంకటేశ్వరస్వామి, భాష్యకార్ల సన్నిధి, యోగ నరసింహస్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందించారు. భారత ఉపరాష్ట్రపతికి టీటీడీ చైర్మన్ , ఈవో స్వామి వారి చిత్ర పటాన్ని, తీర్థప్రసాదాలను అందించారు.

### శ్రీ బేడీ ఆంజనేయ దర్శనం:

భారత ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ శ్రీవారి ఆలయం ఎదురుగా ఉన్న శ్రీ బేడి ఆంజనేయస్వామివారిని కూడా దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖుల్లో రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హరిజవహర్లాల్ టిటిడి బోర్డు సభ్యులు రామమూర్తి, భాను ప్రకాష్ రెడ్డి, జంగా కృష్ణమూర్తి, పలువురు రాష్ట్రస్థాయి , జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఆంధ్రజ్యోతి విలేఖరి హత్యను ఖండించిన మండల పాత్రికేయులు

### ఎస్ఐ ప్రసాద్ కు వినతిపత్రం అందజేసిన మండల పాత్రికేయులు.



చిత్తూరు జిల్లా/ బంగారుపాలెం ఏప్రిల్ 28.: చిత్తూరు జిల్లా వి.కోట ఆంధ్రజ్యోతి విలేఖరి జగన్మోహన్ రెడ్డి ని మంగళవారం ఉదయం కిరాయి రౌడీలు హత్య చేయడాన్ని నిరసిస్తూ బంగారుపాళ్యం మండల పాత్రికేయుల బృందం స్థానిక ఎస్సై ప్రసాద్ ను కలిసి మంగళవారం సాయంత్రం వినతిపత్రం అందజేశారు.నిందితులు ఎంతటి వారైనా సరే కఠినంగా శిక్షించాలని, ఈపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉమాపతి,శివ,శంకర్,చాను, రంగనాథ్, ఈశ్వర్ బాబు, గోపి,చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ - ప్రజల ఆరోగ్య రక్షణపై అవగాహన కల్పిస్తున్న ప్రకృతి ప్రేమికురాలు ధనలక్ష్మికి ప్రశంసలు




హైదరాబాద్, మహిన్యూస్, ఏప్రిల్ 29: ప్రకృతి ప్రేమికురాలు, సేంద్రియ మిద్దెతోట నిర్వాహకురాలు, నిరంతరం పర్యావరణ పరిరక్షణ,ఆరోగ్యం పై అవగాహన కల్పిస్తున్న హైదరాబాద్ నివాసి ధనలక్ష్మి అవార్డుతో పాటు ప్రశంసలు అందుకున్నారు. బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో వంశీ టీవీ వంశీ - మోర్డ్ ఫౌండేషన్ డాక్టర్. అందేకర్ శ్రీనివాస్ నేతృత్వంలో సోమవారం అంగరంగ వైభవంగా ఆరోగ్య మహోత్సవం అవార్డ్స్ -2026 కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ సినీ నటులు,మాజీ మంత్రి బాబు మోహన్, జబర్దస్త్ ఆర్టిస్టులు మరియు సినిమా నిర్మాతలు హాజరై ప్రకృతి ప్రేమికురాలు ధనలక్ష్మికి ఆరోగ్య మహోత్సవం అవార్డు-2026 అందజేశారు. ఈ సందర్భంగా ధనలక్ష్మి మాట్లాడుతూ అవార్డు అందజేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటేనే అన్ని సాధించవచ్చు అన్నారు. ఆరోగ్యానికి సంబంధించి సమాజానికి ఇన్స్పిరేషన్ కలిగించే విధంగా తన ప్రయత్నం ఉంటుందన్నారు. పర్యావరణ పరిరక్షణకు- ప్రజల ఆరోగ్య రక్షణకు నా వంతు బాధ్యతగా కృషి చేస్తా అన్నారు.




## గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం: 16 మందిపై పీడీ యాక్ట్ నమోదు

**రూ. 5.32 కోట్ల విలువైన గంజాయి దగ్ధం: అనంతపురం రేంజ్ ఐజీ డా. శేముషి బాజ్‌పాయి**

**మాదకద్రవ్యాల రహిత తిరుపతి జిల్లానే లక్ష్యం: జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు**



తిరుపతి, మహి న్యూస్ ఏప్రిల్ 28: తిరుపతి జిల్లా పరిధిలో గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీస్ శాఖ కఠిన చర్యలు చేపట్టింది. ఒకవైపు ప్రజల్లో అవగాహన కల్పిస్తూనే, మరోవైపు అక్రమ రవాణా మరియు విక్రయాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతున్నట్లు అధికారులు వెల్లడించారు.



### మాదకద్రవ్యాల దగ్ధం - పీడీ యాక్ట్ నమోదు

ఇటీవల వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో పట్టుబడిన గంజాయిని చట్టపరమైన నిబంధనల ప్రకారం దగ్ధం చేశారు. ముఖ్యంగా తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టుబడిన రూ. 5.32 కోట్ల విలువైన 1,064 కిలోల గంజాయిని అనంతపురం రేంజ్ ఐజీ డా. శేముషి బాజ్‌పాయి పర్యవేక్షణలో ధ్వంసం చేశారు. అలాగే పదేపదే మాదకద్రవ్యాల నేరాలకు పాల్పడుతున్న 16 మందిపై పిట్ ఎన్.డి.పి.ఎస్ (పీడీ యాక్ట్) నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.



### అక్రమ రవాణాపై కఠిన హెచ్చరిక

ఈ సందర్భంగా అనంతపురం రేంజ్ ఐజీ డా. శేముషి బాజ్‌పాయి మాట్లాడుతూ గంజాయిని సమూలంగా నిర్మూలించేందుకు ప్రత్యేక బృందాలను నియమించినట్లు పేర్కొన్నారు. మాదకద్రవ్యాల విక్రయం, వినియోగం లేదా రవాణాకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. యువత మత్తుకు బానిసై తమ విలువైన జీవితాలను, కుటుంబ గౌరవాన్ని నాశనం చేసుకోవద్దని ఆమె సూచించారు.

### ప్రజల భాగస్వామ్యం ఢ ఫిర్యాదుల సంఖ్య.

తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు మాట్లాడుతూ మాదకద్రవ్యాల రవాణాపై నిరంతర నిఘా ఉంటుందని తెలిపారు. గంజాయి వినియోగం యువత ఆరోగ్యం మరియు భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉన్న వారు టోల్ ఫ్రీ నంబర్ 112 లేదా ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 కు కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ షరీఫ్, అదనపు ఎస్పీలు, సబ్‌డివిజనల్ పోలీస్ అధికారులు, ఈగల్ టీమ్, ఇంటెలిజెన్స్ మరియు ఎక్సైజ్ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

### ఏప్రిల్ 29న అంకురార్పణ

### ఏప్రిల్ 30 నుండి మే 2వ తేదీ వరకు వసంతోత్సవాలు





తిరుచానూరు,మహి న్యూస్, ఏప్రిల్ 28 : తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం



సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి సహస్రనామార్చన, శుద్ధి నిర్వహించారు. అనంతరం ఉదయం 6 నుండి 9 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులను సర్వదర్శనానికి అనుమతించారు.

### ఏప్రిల్ 29న అంకురార్పణ :

అమ్మవారి ఆలయంలో వసంతోత్సవాలకు బుధవారం సాయంత్రం 6 గంటలకు అంకురార్పణ నిర్వహిస్తారు.

### ఏప్రిల్ 30 నుండి మే 2వ తేదీ వరకు వసంతోత్సవాలు :

ఉత్సవాల్లో భాగంగా మే 1వ తేదీ ఉదయం 9.30 గంటలకు స్వర్ణ రథోత్సవం కన్నులపండువగా జరుగనుంది. వసంతోత్సవాలు జరిగే మూడు రోజులు మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 4.30 గంటల వరకు శుక్రవారపు తోటలో అమ్మవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహించనున్నారు. రాత్రి 7.30 నుండి 8.30 గంటల వరకు ఆలయ నాలుగు మాడ వీధుల్లో అమ్మవారు విహరించి భక్తులను కటాక్షించనున్నారు. ఇందుకోసం భక్తులు ఒక్కొక్కరు రూ.150/- చెల్లించి వసంతోత్సవంలో పాల్గొనవచ్చు. ఈ ఉత్సవాల కారణంగా ఏప్రిల్ 30 నుండి మే 2వ తేదీ వరకు కల్యాణోత్సవం, ఊంజలసేవ, వేద ఆశీర్వచనం మే 1న లక్ష్మి పూజ, కుంకుమార్చన, బ్రేక్ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్, అర్చకులు బాబుస్వామి, సూపరింటెండెంట్ రమేష్ , టెంపుల్ ఇన్‌స్పెక్టర్ చలపతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆక్వాకల్చర్‌కు అండగా కూటమి ప్రభుత్వం

అమరావతి, మహి న్యూస్, ఏప్రిల్ 28: ఆంధ్రప్రదేశ్‌లో ఆక్వాకల్చర్ రంగం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తోందని రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2,34,617 హెక్టార్లలో ఆక్వాకల్చర్ సాగు జరుగుతోందని, అందులో 1,21,829 హెక్టార్లలో చేపల పెంపకం, 1,12,788 హెక్టార్లలో ఉప్పునీటి సాగు జరుగుతోందని పేర్కొన్నారు. శ్రింప్, సీ బాస్ వంటి వాణిజ్య పంటలు సాగు చేస్తున్న సుమారు 1.2 లక్షల హెక్టార్లకు 24 గంటల నిరంతర విద్యుత్ అవసరం ఉందని మంత్రి తెలిపారు. విద్యుత్ అంతరాయం ఉన్న సమయంలో రైతులు డీజిల్ జనరేటర్లపై ఆధారపడుతున్నారని చెప్పారు. ప్రస్తుతం రోజుకు సగటున 2 గంటల విద్యుత్ కోత ఉన్నట్లు అంచనా వేస్తూ, ఒక హెక్టారుకు రోజుకు సుమారు 5 లీటర్ల డీజిల్ అవసరం అవుతోందని వివరించారు. వారానికి ఒక హెక్టారుకు 40 లీటర్ల డీజిల్ అవసరం కాగా, మొత్తం 1.2 లక్షల హెక్టార్లకు వారానికి సుమారు 5000 కిలోలీటర్ల డీజిల్ అవసరం ఉంటుందని తెలిపారు.



### డీజిల్ సరఫరా పర్యవేక్షణలో కట్టుదిట్టమైన చర్యలు

ఆక్వాకల్చర్ రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా డీజిల్ సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. జిల్లాల వారీగా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు ప్రత్యేకంగా పరిస్థితిని సమీక్షిస్తూ, డీజిల్ అందుబాటును పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. జిల్లా మత్స్యశాఖ అధికారుల సహకారంతో ప్రతి ప్రాంతంలో సమన్వయం కొనసాగుతోందని చెప్పారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ వారి పక్షాన నిలబడి, అవసరమైన మద్దతు అందిస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. ఆక్వాకల్చర్ రంగ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

## ఆరోగ్యం కోసం పరుగు - అభ్యుదయం కోసం స్వీయ గణన

### - జిల్లా కలెక్టర్ డా.ఆర్.మహేష్ కుమార్




అమలాపురం, మహిన్యూస్, ఏప్రిల్ 29: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురంలో డిజిటల్ జనగణనపై చైతన్యానికి అద్భుతమైన అడుగులో నిర్వహించిన 5కే రన్ ద్వారా ప్రజల్లో స్వీయ గణనపై అవగాహన పెంచారు. జిల్లా కలెక్టర్ ర్యాలీని ప్రారంభించి, ప్రతి పౌరుడు డిజిటల్ జనగణనలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. మీ కుటుంబ వివరాలను మీరు స్వయంగా మొబైల్/కంప్యూటర్ ద్వారా నమోదు చేసుకోండి అని అన్నారు.సమయం ఆదా -- ఖచ్చితమైన సమాచారం, మీ డేటా పూర్తిగా గోప్యం మన గణన -- మన బాధ్యత అని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ , స్థానిక ఎమ్మెల్యే ప్రజలకు స్వీయ గణనలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## ఇంధన అధికారులతో జెసి భేటీ



గుంటూరు, మహి న్యూస్, ఏప్రిల్ 28 : హెచ్.పి.సి.ఎల్, ఐ.ఓ.సి.ఎల్, బి.పి.సి.ఎల్ కంపెనీల అధికారులతో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ మంగళవారం భేటీ అయ్యారు. కొండపల్లి ఇంధన నిల్వల ప్రదేశాన్ని జాయింట్ కలెక్టర్ సందర్శించారు. ఇంధన నిల్వలు అందుబాటు పరిస్థిని ఆరా తీసారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఇంధన నిల్వలు సరిపడా ఉన్నాయని, ఎటువంటి ఆందోళన అవసరం లేదని స్పష్టం చేశారు. జిల్లాలో ప్రజలకు అవసరమైన మేరకు ఇంధన సరఫరా నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలు అపోహలకు లోనుకావద్దని కోరారు. పెట్రోల్ బంకుల్లో సరఫరా వ్యవస్థను పర్యవేక్షిస్తూ ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి డా.షేక్ సలీం భాషా, ఇంధన కంపెనీల అధికారులు పాల్గొన్నారు.

## విద్యతోనే కురుబల అభివృద్ధి



తాడేపల్లి/అమరావతి, మహి న్యూస్, ఏప్రిల్ 28 : విద్యతోనే కురుబల అభివృద్ధి సాధ్యమని, ఆ సామాజిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. కురుబలను రాజకీయంగా, ఆర్థికంగా బలోపేతం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. టెన్త్, ఇంటర్ లో అత్యుత్తమ మార్కులతో ప్రతిభ చాటిన కురుబ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులను జిల్లాల వారీగా ఆ సామాజిక వర్గానికి చెందిన సంఘాలు సత్కరించాలని సూచించారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో కురుబ సామాజిక వర్గానికి చెందిన రాష్ట్ర కమిటీ సభ్యులు, ఆ సామాజిక వర్గీయులతో మంత్రి సవిత మంగళవారం సమావేశమయ్యారు. కురుబ యువత కేవలం తమ కులవృత్తికే పరిమితం కాకుండా, ఆధునిక విద్యను అందిపుచ్చుకుని అన్ని రంగాలలో రాణించాలన్నారు. కురుబలు రాజకీయంగా ఎదగాలంటే అది కేవలం విద్య, ఐక్యతతోనే సాధ్యమవుతుందన్నారు. కురుబల తమ బిడ్డల విద్యకు ప్రాధాన్యమివ్వాలన్నారు. టెన్త్, ఇంటర్ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించి ప్రతిభ చాటిన కురుబ సామాజిక విద్యార్థులను ప్రోత్సాహించాలి, సత్కరించాలని సూచించారు. విద్యతోనే అన్ని రంగాల్లోనూ ముందంజలో ఉండగలన్నారు. కురుబ కార్పొరేషన్ ద్వారా విద్యార్థులకు అవసరమైన ఆర్థిక సాయం, ప్రోత్సాహకాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి బీసీ కుటుంబం నుంచి ఒకరిని పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దాలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. దీనిలో భాగంగా కురుబ యువతకు ఎంఎస్ఎంఈ పార్కుల్లో వ్యాపారులుగా అవకాశమిస్తామన్నారు. ఖాదీ గ్రామీణాభివృద్ధి బోర్డు ద్వారా సబ్సిడీ రుణాలు అందజేసి, కురుబలతో గొర్రెలు, గేదెలు, కోళ్ల పెంపకం, పేపర్ ప్లేట్లు తయారీ వంటి యూనిట్లు మంజూరు చేస్తున్నామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కురుబలకు ప్రాధాన్యమిచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కురుబల ఆరాధ్య దైవం భక్త కనకదాస జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నామన్నారు. త్వరలోనే గుడికట్ల పూజారులకు గౌరవ వేతనం అందించేలా చర్యలు తీసుంటామన్నారు. అనంతరం మంత్రి సవిను కురుబ సామాజిక వర్గీయులు ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కురుబ సంక్షేమ సంఘం చైర్మన్ మల్లికార్జున, ఇతర ప్రతినిధులు, వివిధ జిల్లాలకు చెందిన ఆ సామాజిక వర్గీయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

RNI : APTEL/25/A0108
www.mahinewsindia.com
మహి న్యూస్
తెలుగు దినపత్రిక
epaper: https://epaper.mahinewsindia.com


## ఈ నెల 30వ తేదీన యల్.పి.జి. గ్యాస్ లీక్ రసాయన విపత్తు ఆఫ్-సైట్ మాక్ డ్రిల్లు నిర్వహణ

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

కర్నూలు, మహి న్యూస్, ఏప్రిల్ 28: ఈ నెల 30 వ తేదీన పర్ల గ్రామంలోని హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్, యల్. పి. జి. పైప్ లైన్ దగ్గర యల్.పి.జి. గ్యాస్ లీక్ రసాయన విపత్తు ఆఫ్-సైట్ మాక్ డ్రిల్లు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ, జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ సంయుక్తంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న రసాయన విపత్తు మాక్ డ్రిల్లులలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందన్నారు. మాక్ డ్రిల్‌లో భాగంగా, పర్ల గ్రామంలో ఉన్న భూగర్భ యల్.పి.జి. పైప్‌లైన్ ప్రమాదవశాత్తు దెబ్బతిని గ్యాస్ లీక్ ఐతే పరిస్థితిని అనుసరించి, అత్యవసర పరిస్థితులను ఎలా సమర్థంగా ఎదుర్కోవాలో ప్రదర్శించబడుతుందన్నారు. ఫైర్ సర్వీసులు, వైద్య ఆరోగ్య శాఖ, ఫ్యాక్టరీలు, కాలుష్య నియంత్రణ మండలి, పోలీస్, రెవెన్యూ, రవాణా శాఖలు, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (ాణ=ఖీ) తదితర శాఖలకు చెందిన అధికారులు ఈ మాక్ డ్రిల్లులో పాల్గొంటారన్నారు. రసాయన విపత్తుల సమయంలో అధికారుల సమన్వయం, అత్యవసర చర్యలు మరియు పరిశ్రమల పరిసర ప్రాంత ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం ఈ మాక్ డ్రిల్ ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు. ఈ మాక్ డ్రిల్ పూర్తిగా కల్పిత అత్యవసర పరిస్థితిని ఆధారంగా నిర్వహించబడుతున్నందున ప్రజలు ఎటువంటి భయాందోళనలకు లోనవ్వకూడదని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## వక్ఫ్, దేవాదాయ భూములను ఆక్రమణలకు గురి కాకుండా రక్షించాలి

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

కర్నూలు, మహి న్యూస్, ఏప్రిల్ 28:- వక్ఫ్, దేవాదాయ భూములు ఆక్రమణలకు గురి కాకుండా రక్షించాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు... మంగళవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో వక్ఫ్ మరియు ఎండోమెంట్ భూముల పరిరక్షణ పై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వక్ఫ్, దేవాదాయ భూములలో అక్రమ కట్టడాలు లాంటివి జరగకుండా ఫెన్సింగ్ వేయించి, బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వక్ఫ్, దేవాదాయ భూముల సర్వే నెంబర్ ల వివరాలను జిల్లా రిజిస్ట్రార్‌కు, సబ్ రిజిస్ట్రార్లకు పంపించాలని తద్వారా వాటిని రిజిస్ట్రేషన్ చేసుకోకుండా నిషేధిత జాబితాలో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనుమతులు లేకుండా వక్ఫ్ భూమిలో నిర్మాణాలు ఏమైనా చేపడితే ముందుగా వారికి నోటీస్ లు ఇచ్చి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. అదే విధంగా అటువంటి నిర్మాణాలకు విద్యుత్ కనెక్షన్ కట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో ఉన్న వక్ఫ్ ఖాళీ స్థలాల్లో న్యాచురల్ ఫెన్సింగ్ వేయాలని, మొక్కలు నాటాలని కలెక్టర్ ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో వక్ఫ్, దేవాదాయ భూములపై దృష్టి సారించాలని కలెక్టర్ మునిసిపల్ కమిషనర్లను ఆదేశించారు.. భూములను రిజిస్ట్రేషన్ చేసే సమయంలో నియమ నిబంధనలు పాటించాలని కలెక్టర్ రిజిస్ట్రేషన్ శాఖ అధికారులను ఆదేశించారు.. భవన నిర్మాణాలకు అనుమతుల విషయంలోనూ నియమ నిబంధనలను పాటించాలని కలెక్టర్ మునిసిపల్ కమిషనర్ లను ఆదేశించారు.. దేవాదాయ శాఖకు సంబంధించి పెండింగ్ లో ఉన్న భూములను కూడా వెబ్ ల్యాండ్‌లో నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో సుమారు 22,000 ఎకరాలకు సంబంధించి రీకాన్సిలేషన్ ప్రక్రియ సాగుతోందన్నారు. ఇందులో ఇప్పటికే 12,000 ఎకరాల పని పూర్తయిందని, డబుల్ ఎంట్రీలు ఉన్న 3,500 ఎకరాలను తొలగించామని కలెక్టర్ పేర్కొన్నారు. పెండింగ్ లో ఉన్న వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్, మైనార్టీ సంక్షేమ అధికారి సబిహా పర్వీన్, ఆన్లైన్ ద్వారా ఆర్డీవోలు,మునిసిపల్ కమిషనర్ లు తదితరులు పాల్గొన్నారు.

## రీ-సర్వే ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

కర్నూలు, మహి న్యూస్, ఏప్రిల్ 28 :- జిల్లాలో చేపట్టిన రీ-సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించడంతో పాటు ప్రతి రైతుకు ముందస్తు నోటీసులు తప్పనిసరిగా అందజేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి తెలిపారు. మంగళవారం ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామంలో జరుగుతున్న 5వ దశ రీ-సర్వే ప్రక్రియను జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ తో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో సుమారు 10,542 ఎకరాల విస్తీర్ణంలో జరుగుతున్న రీ-సర్వే పనులను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రీ-సర్వే ప్రక్రియలో పొలం సరిహద్దుల నిర్ధారణ, భూమి రికార్డుల సమీక్ష, రోవర్ సాంకేతిక విధానాల వినియోగం వంటి అంశాలను జాగ్రత్తగా అమలు చేయాలన్నారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా, సమయపాలన పాటిస్తూ రీ సర్వే పనులను పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రీ-సర్వేలో భాగంగా రైతులకు ముందస్తు సమాచారం అందించడం అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి రైతుకు వ్యక్తిగతంగా నోటీసులు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతుల సహకారం లేకుండా ఈ ప్రక్రియ విజయవంతం కాదని, కాబట్టి వారికి పూర్తి అవగాహన కల్పిస్తూ పారదర్శకంగా ముందుకు సాగాలని తెలిపారు. అదే విధంగా, వేసవి కాలంలో భూములను ఖాళీగా ఉంచకుండా పీఎండీఎస్ పద్ధతిలో వివిధ రకాల పంటలను సాగు చేయడం ద్వారా భూమి సారవంతం పెరుగుతుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. జిల్లాలో రీ-సర్వే ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయడం ద్వారా భూ సంబంధిత వివాదాలు తగ్గిపోవడంతో పాటు రైతుల హక్కులు మరింత బలపడతాయని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, జిల్లా సర్వే శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మురళీకృష్ణ, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాలలో రసాయన విపత్తు మాక్ డ్రిల్‌కు సన్నాహాలు



నంద్యాల, మహి న్యూస్, ఏప్రిల్ 28 :- నంద్యాల జిల్లాలో రసాయన విపత్తులపై అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఈ నెల 30 వ తేదీన ఆఫ్-సైట్ మాక్ డ్రిల్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అమరావతి నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్ఓ రాము నాయక్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ఈ మాక్ డ్రిల్ నంద్యాల పట్టణానికి సమీపంలోని ఉడుమాలపురం గ్రామంలో ఉన్న ఎస్.పి.వై. ఆగ్రో ఇండస్ట్రీస్ లిమిటెడ్ ప్రాంగణంలో జరుగనుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ, జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న రసాయన విపత్తు మాక్ డ్రిల్లులలో భాగంగా ఈ కార్యక్రమం చేపడుతున్నారు. ఈ మాక్ డ్రిల్‌లో భాగంగా పరిశ్రమలో ప్రమాదవశాత్తు ఇథనాల్ లీక్ అయి అగ్ని ప్రమాదం సంభవించినట్లుగా ఊహించి అత్యవసర చర్యలు చేపడతారు. అటువంటి పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలో ఫైర్, మెడికల్, ఫ్యాక్టరీలు, కాలుష్య నియంత్రణ, పోలీసు, రెవెన్యూ, రవాణా, రాష్ట్ర విపత్తు స్పందన దళం తదితర శాఖల అధికారులు సమన్వయంతో కార్యాచరణను ప్రదర్శిస్తారు. రసాయన విపత్తుల సమయంలో అధికారుల సంసిద్ధతను అంచనా వేయడం, పరిశ్రమ పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలు పాటించాల్సిన భద్రతా చర్యలపై అవగాహన కల్పించడం ఈ మాక్ డ్రిల్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఇది కేవలం అత్యవసర పరిస్థితులపై ముందస్తు సిద్ధత కోసం నిర్వహించే సాధన కార్యక్రమం మాత్రమేనని, ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సమగ్ర కార్యాచరణ అమలు చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి



కర్నూలు, మహి న్యూస్, ఏప్రిల్ 28 : జిల్లాలో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించి, అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన జిల్లా రోడ్డు రవాణా శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, సంబధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాల నివారణను అత్యంత ప్రాధాన్యతగా తీసుకొని, ప్రతి శాఖ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మిగనూరు మండలం రాళ్లదొడ్డి గ్రామంలో రోడ్డు విస్తరణ కు సంబంధించిన భూసేకరణ సమస్యలు పెండింగ్‌లో ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, వాటిని వారం రోజుల్లో పరిష్కరించేలా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. అనంతపురం దిశగా వెళ్లే ఎన్.హెచ్-44 రహదారిపై రోడ్డు ఇరువైపులా మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు రోడ్డు భద్రతను మెరుగుపరచాలని పేర్కొన్నారు. రోడ్డు మరమ్మతుల సమయంలో ఆర్ ఄ బి మరియు పైపులైన్ విభాగాలు పరస్పరం సమన్వయంతో పనిచేయాలని, ప్రణాళికతో పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. నగర పరిధిలో ఆర్ ఄ బి మరియు మున్సిపల్ శాఖలు కలిసి రోడ్లపై ఉన్న గుంతలను (పాట్ హోల్స్) గుర్తించి, మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఆర్ అండ్ బి మరియు పంచాయతీరాజ్ రోడ్డు ఇరువైపుల పెరిగిన చెట్ల పొదలను తొలగించి, డ్రైవర్లకు స్పష్టమైన విజిబిలిటీ కల్పించాల్సిన అవసరం ఉందని, ప్రమాదాలు జరుగు ప్రదేశాలలో స్పీడ్ బ్రేకర్లను వేయవలసిందిగా ఆదేశించారు కర్నూలు పట్టణంలోని ఆనంద్ టాకీస్ సమీపంలో ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జ్‌కు చేపట్టనున్న మరమ్మత్తుల సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా ప్రత్యామ్నాయ రహదారి ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు అలాగే, కిడ్స్ వరల్డ్ పార్క్ నుంచి కలెక్టరేట్ వరకు ఉన్న ప్రధాన రహదారిని విస్తరించి ట్రాఫిక్ రద్దీని తగ్గించేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ఇక పట్టణంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న అడ్డదిడ్డంగా ఉన్న తోపుడు బండ్ల దుకాణాలను క్రమబద్ధీకరించి, రహదారి సౌకర్యాన్ని మెరుగుపరచాలని స్పష్టం చేశారు ఆర్డీవోలు ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకుని తమ పరిధిలో ఉన్న రోడ్ బ్లాక్ స్పాట్లను గుర్తించి, పూర్తి వివరాలతో నివేదికలను సమర్పించాలని సూచించారు. ట్రాన్స్కో సంబంధిత పనులు రోడ్డుపై చేసేటప్పుడు సంబంధిత ఎస్ఈ ల పర్మిషన్ మరియు మున్సిపల్ కార్పొరేషన్ పర్మిషన్లు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ... జాతీయ రహదారులపై సమగ్రంగా, నిరంతరంగా లైటింగ్ సదుపాయాలు కల్పించేందుకు సంబంధిత శాఖలు తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. రాత్రి వేళల్లో ప్రమాదాల నియంత్రణలో సరైన వెలుతురు అత్యంత కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా, జాతీయ రహదారులపై సంచరించే వాహనాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ, ట్రాఫిక్ నిబంధనలు కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. జిల్లాలో రోడ్డు భద్రతను మెరుగుపరచడానికి ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను కచ్చితంగా అమలు చేసి, ప్రజల ప్రాణాలను కాపాడే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా డిటిసి శాంతకుమారి మాట్లాడుతూ జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటివరకు కాంపౌండ్ల రూపంలో రూ. 52 లక్షల 30 వేలకుపైగా వసూళ్లు చేసినట్లు చెప్పారు. అదేవిధంగా స్కూల్ బస్సుల ఫిట్నెస్ టెస్టులు నిర్వహిస్తూ, రాత్రి సమయంలో దీర్ఘదూర వాహనాల డ్రైవర్ల కోసం ఫేస్ వాష్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ చర్యలన్నీ రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్ ఈ మహేశ్వర్ రెడ్డి,ఎస్ఈ పి ఆర్ ప్రభాకర్ రెడ్డి,ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు, డి టీ సీ శాంత కుమారి, ఆర్టీవో భరత్ చౌహాన్, డి ఎం అండ్ హెచ్ వో కామేశ్వరరావు , కర్నూలు మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేష్ , మున్సిపల్ ఎస్ ఈ రమణమూర్తి, ఎన్ టి ఆర్ హెల్త్ కోర్డినేటర్ భాస్కర్ రెడ్డి ,ఎన్ హెచ్ పిడి లు,ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు . వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కర్నూలు పత్తికొండ ఆదోని ఆర్డీవోలు పాల్గొన్నారు...

## సంక్షేమ వసతి గృహాలను "నెట్ జీరో హెల్తీ క్యాంపస్"లుగా అభివృద్ధి చేయడం లక్ష్యం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

కర్నూలు, మహి న్యూస్, ఏప్రిల్ 28: జిల్లాలోని అన్ని సంక్షేమ రెసిడెన్షియల్ వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలు మరియు హాస్టళ్లను "నెట్ జీరో ఄ హెల్తీ క్యాంపస్ (ఛ్గీఎజ)"లుగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపడుతోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూల్స్ హాస్టళ్లలో నెట్ జీరో మరియు హెల్తీ క్యాంపస్ లుగా రూపొందించే అంశంపై సంక్షేమ శాఖలు, విద్యుత్, నెడ్ క్యాప్ తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... వసతి గృహాలను ప్రభుత్వం నెట్ జీరో ఄ హెల్తీ క్యాంపస్ లుగా తీర్చిదిద్దడం లో భాగంగా నెట్ జీరో ఎనర్జీ, పచ్చదనం పెంపు, నీటి సంరక్షణ, కార్బన్ ఉద్గారాల తగ్గింపు లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మొదటి దశలో రెసిడెన్షియల్ స్కూల్స్, తదుపరి దశలో సంక్షేమ వసతి గృహాలలో ఈ ప్రక్రియ అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నెట్ జీరో ఎనర్జీ ఏర్పాటు లో భాగంగా సంబంధిత హాస్టల్స్ విద్యుత్ వినియోగాన్ని అంచనా వేసి, తదనుగుణంగా సౌర రూఫ్‌టాప్‌లను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ మరియు నెట్ క్యాప్ అధికారులను ఆదేశించారు. వసతి గృహంలో వంటగది వ్యర్థాల నిర్వహణ లో భాగంగా వెజిటబుల్ డీకంపోజింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని, తడి మరియు పొడి/రీసైకిల్ వ్యర్థాల వర్గీకరణ వ్యవస్థను అమలు చేసి సమర్థవంతమైన రీసైక్లింగ్‌ను సాధించాలని కలెక్టర్ ఆదేశించారు. వర్షపు నీటి సంరక్షణ (ఝఱఅఞ్వతీ ఝతీజవర్‌ఱఅస్త్ర) వ్యవస్థను ఏర్పాటు చేసి భూగర్భ జలాలను పెంచాలని, సోక్ పిట్స్ ద్వారా ఉపయోగించిన నీటిని తిరిగి వినియోగించే చర్యలు చేపట్టాలన్నారు. హాస్టళ్లలో మొక్కలు నాటి పచ్చదనం పెంచాలని, కిచెన్ గార్డెన్ లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. డి ఆర్ డి ఎ, డ్వామా శాఖల అధికారులు ఇందుకోసం తగిన సహకారం అందించాలన్నారు. సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి, సంక్షేమ విద్యాసంస్థలను పర్యావరణహిత మరియు ఆరోగ్యకర క్యాంపస్‌లుగా అభివృద్ధి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

### హాస్టల్ విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలి

అరికేర వసతి గృహాల్లో ఇటీవల జరిగిన సంఘటనను దృష్టిలో ఉంచుకుని, విద్యార్థులను క్రమశిక్షణతో నడిపించడం అత్యంత అవసరమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా ప్రత్యేక పర్యవేక్షణతో పాటు, , కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు. వసతి గృహాల్లో పనిచేస్తున్న సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి, విద్యార్థుల భద్రత, ఆరోగ్యం మరియు ప్రవర్తనపై క్రమం తప్పకుండా నిఘా ఉంచాలని ఆదేశించారు. అదేవిధంగా, వసతి గృహాల్లోని టాయిలెట్ల మరమ్మత్తులను జూన్ 15 నాటికి పూర్తి చేయాలన్నారు. విద్యార్థులకు నిర్ణయించిన మెనూ ప్రకారం నాణ్యమైన మరియు పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలని సంక్షేమ శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి రాధిక, జిల్లా బీసీ వెల్ఫేర్‌అధికారి ప్రసూన,డ్వా మా పిడి నరసింహారెడ్డి, డి.ఆర్.డి.ఎ పిడి రమణారెడ్డి, డిపివో భాస్కర్, నెట్ క్యాప్ అధికారి వీరేంద్ర, రెసిడెన్షియల్ స్కూల్స్ కో ఆర్డినేటర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఆకస్మిక ప్రమాదాల పై తీసుకునే చర్యలు పటిష్టంగా ఉండాలి




కర్నూలు, మహి న్యూస్, ఏప్రిల్ 28: ఈ నెల 30 వ తేదీన అన్ని జిల్లాలలో నిర్వహించనున్న మాక్ డ్రిల్ ను సక్రమంగా ప్రమాణాలతో నిర్వహించాలి అని ఆకస్మిక ప్రమాదాల పై తీసుకునే చర్యలు పటిష్టంగా ఉండాలి అని జిల్లా అధికారుల ను రాష్ట్ర డిజాస్టర్ మేనేజ్మెంట్ ఎండి ప్రఖర్ జైన్ ఆదేశించారు. మంగళవారం ఉదయం విజయవాడ నుండి రాష్ట్ర డిజాస్టర్ మేనేజ్మెంట్ ఎండి ప్రఖర్ జైన్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఈ నెల 30 వ తేదీన రాష్ట్రమంతటా నిర్వహించనున్న మాక్ ఎక్సర్సైజ్ పై , ఏర్పాట్ల పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎండి మాట్లాడుతూ... ప్రమాదం జరిగిన వెంటనే సంబంధిత అధికారులకు అందరికీ సమాచారాన్ని వేగంగా అందజేయాలని,ప్రమాదాన్ని ఎదుర్కోవడానికి అన్ని విధాల అన్ని వసతులు సమకూర్చుకొని చర్యలు చేపట్టాలని కోరారు. ఆయిల్ మరియు కెమికల్ ప్రమాదాలు జరిగినప్పుడు ప్రమాదం తీవ్రతను అంచనా వేయగలగాలి , ప్రమాదం జరిగిన ప్రదేశంలో కావలసిన పరికరాలు , దుస్తులు , మంటలను ఆర్పుటకు నీరు - ఫోమ్, అగ్నిమాపక యంత్రాలు అంబులెన్సులు, స్ట్రెచర్లు, అనుభవం కలిగినడాక్టర్లు , మందులు అన్నీ ఉండేలాగా గాయపడ్డ వారిని అక్కడే వైద్యం చేయటానికి షెల్టర్ మరియు ఆసుపత్రులకు తరలించడానికి సౌకర్యాలు కల్పించాలని , ప్రమాద తీవ్రతను అంచనా వేసే విధంగా జిఐఎస్ మ్యాప్,సైట్ మ్యాప్ లు ఉంచుకోవాలని కోరారు. ప్రమాదం జరిగిన కంపెనీలో ఎంత మంది ఉద్యోగులు ఉన్నారు ఎంతమంది ప్రమాదానికి గురైనారు అన్న విషయాలు వెంటనే బేరీజు వేసుకొని కంపెనీని జోన్లుగా ఏర్పాటు చేసుకుని బాధితులకు సపర్యలు చేయాలని తెలిపారు అవసరమైతే రోడ్లను బ్లాక్ చేసి బాధితులను తరలించేందుకు ఏర్పాటు చేయాలని కోరారు. సామాన్య ప్రజలకు ఇబ్బంది లేకుండా సౌకర్యాలు కలగ చేసుకోవాలని కోరారు. స్థానిక పోలీసులు కూడా ఇందులో పాల్గొని సేవలు అందించాలని కోరారు. నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ రిటైర్డ్ కమాండెంట్ ఆదిత్య కుమార్ మాట్లాడుతూ...చాకచక్యం తో పరిస్థితులను అంచనా వేసుకుని సమిష్టి కృషితో ఆస్తి ప్రాణనష్టాన్ని నివారించాలని ప్రమాద తీవ్రతను వెంటనే తగ్గించే చర్యలు తీసుకోవాలని కోరారు . ఈ సమావేశంలో డి ఆర్ ఓ చిరంజీవి, జిల్లా ఇన్స్పెక్టర్ అఫ్ ఫాక్టోరీస్ నారాయణ రెడ్డి, డిజాస్టర్ మానేజ్మెంట్ డి పి ఎం సురేష్ కుమార్, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ అవినాష్ జయసింహా,జి ఎం ఇండస్ట్రీస్అశోక్ కుమార్,జి జి హెచ్ సూపరింటెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు,డి సి హెచ్ ఎస్ డాక్టర్ జాఫరూల్లా,డి ఎం హెచ్ ఓ కామేశ్వర్ రావు,డి ఈ ఓ సుధాకర్,పొల్యూషన్ కంట్రోల్ ఈ ఈ కిషోర్ రెడ్డి, మున్సిపల్ డాక్టర్ విషవేశ్వర్ రెడ్డి, హెచ్ పి సి ఎల్ మేనేజర్ ముకుంద రాఘవ, అనంతపురం అభిమన్యు దార్ ,సివిల్ సప్లై డి ఎం వెంకటరాముడు,మహేశ్వర్ రెడ్డి ఈ ఈ ట్రాన్సకో, ఎస్ డి ఆర్ ఎఫ్ బీసీ నాయక్, మహేంద్ర నాయక్, 108 అనిల్ కుమార్ ప్రవేట్ ఆసుపత్రుల యాజమాన్యం, పోలీస్ మొదలగు వారు పాల్గొన్నారు.

## జలధార - జలహారతి కార్యక్రమం కింద ఉప కాలువ పునరుద్ధరణ పనులకు శ్రీకారం

### జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి



నంద్యాల, మహి న్యూస్, ఏప్రిల్ 28 : మహానంది మండలంలోని అబ్బిపురం గ్రామంలో "జలధార - జలహారతి" కార్యక్రమం కింద ఉప కాలువ పునరుద్ధరణ పనులు వారం రోజుల క్రితం ప్రారంభమయ్యాయి. సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైన ఈ కాలువను పునరుద్ధరించాలనే రైతుల విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకున్న జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఈ పనులకు పరిపాలనా అనుమతి మంజూరు చేశారు. రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, సాగునీటి కొరత కారణంగా పంటలు దెబ్బతింటున్న విషయాన్ని గుర్తించిన కలెక్టర్, ఈ కాలువ పునరుద్ధరణ అత్యవసరమని భావించి వెంటనే చర్యలు తీసుకున్నారు. ఆమె ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి పనులను ప్రారంభించారు. ఈ చర్యలతో గ్రామ రైతుల్లో నమ్మకం పెరిగి, త్వరలోనే తమ పొలాలకు నీరు అందుతుందనే ఆశాభావం నెలకొంది. మందా రామకృష్ణ పొలం నుండి ఈర్ణ సునిత పొలం వరకు సాగుతున్న ఈ పనులు రూ. 2,31,966 వ్యయంతో చేపడుతున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా సుమారు 730 మ్యాండేస్ ఉపాధి కల్పించబడుతోంది. పనులు పూర్తయిన తర్వాత తెలుగుగంగ కాలువ 9వ బ్లాక్ నుండి నీరు సాఫీగా ఈ కాలువలో ప్రవహించేలా చర్యలు చేపడుతున్నారు. ఈ కాలువ ద్వారా ముందుగా బుక్కాపురం గ్రామంలోని బొల్లవానికుంటకు నీరు చేరి, అక్కడి నుండి నంద్యాల మండలం ఎ. కోడూరు గ్రామం వరకు సాగునీరు అందనుంది. సుమారు 5 ఎకరాల విస్తీర్ణం గల బొల్లవానికుంట కూడా నిండిపోవడం వల్ల పరిసర ప్రాంతాలకు అదనపు ప్రయోజనం కలుగనుంది. ఈ పనులు పూర్తయితే దాదాపు 32 మంది రైతులకు చెందిన 94 ఎకరాల భూమికి సాగునీరు అందుతుంది. ఇప్పటి వరకు వర్షాలపై ఆధారపడి ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు ఇది గొప్ప ఊరటనివ్వనుంది. కాలువలో నీరు ప్రవహించడం ప్రారంభమైతే, రైతుల పొలాలు పచ్చగా కళకళలాడుతూ మంచి దిగుబడులు అందించనున్నాయి. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ముందుచూపు, సమయోచిత నిర్ణయం వల్ల ఈ పనులు ప్రారంభమవడం గ్రామాభివృద్ధికి కీలకంగా మారింది. "జలధార - జలహారతి" కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో సాగునీటి వనరులు మెరుగుపడుతూ రైతుల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకువస్తున్నాయి. అబ్బిపురం గ్రామానికి చెందిన రైతు బాలుస్వామి మాట్లాడుతూ, తమ గ్రామంలో చేపడుతున్న తెలుగు గంగ కాలువ పూడికతీత పనులు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా 9వ బ్లాక్ పరిధిలో జరుగుతున్న ఈ పనుల వల్ల వర్షపు నీరు ఎలాంటి అడ్డంకులు లేకుండా సజావుగా కాలువ గుండా ప్రవహించి 'గొల్లవాని కుంట'లో చేరుతుందని ఆయన పేర్కొన్నారు. దీంతో సాగులో ఉన్న పంటలకు నీటి ముంపు ప్రమాదం తగ్గి, రైతులకు భద్రత కలుగుతోందని అన్నారు. అలాగే ఈ పనుల ద్వారా గ్రామంలోని కూలీలకు ఉపాధి అవకాశాలు కలగడం ఆనందకరమని, గత పది రోజులుగా పనులు నిరంతరంగా కొనసాగుతున్నాయని వెల్లడించారు. మొత్తంగా, ఈ పూడికతీత పనులు గ్రామ వ్యవసాయానికి రక్షణగా నిలిచేలా ఉండటమే కాకుండా, గ్రామ ప్రజలకు ఆర్థికంగా కూడా మేలు చేస్తున్నాయని పాలు స్వామి అభిప్రాయపడ్డారు

RNI : APTEL/25/A0108
మహి న్యూస్
www.mahinewsindia.com
తెలుగు దినపత్రిక
epaper: https://epaper.mahinewsindia.com
వై ఎస్ ఆర్ కడప జిల్లా
బుధవారం - 29 - ఏప్రిల్ - 2026

# ఏపీఎండిసి కార్మికుల అక్రమ బదిలీలను తక్షణమే రద్దు చేయాలి!




**సిఐటియు డిమాండ్!!**

**అవుట్ సోర్సింగ్ కార్మికులను బదిలీలు చేయడం చట్ట వ్యతిరేకం**

రైల్వే. కోడూరు . మహి. న్యూస్ ఏప్రిల్;28 రైల్వే. కోడూరు : ఓబులవారిపల్లె మంగంపేట, ఏపీఎండిసి లో పనిచేస్తున్న, అవుట్సోర్స్, కార్మికులను, కొందరిని, ఉన్నట్లుండి, దూరపు జిల్లా ప్రాంతాలకు బదిలీ చేయడం అన్యాయమని, తక్షణమే ఉపసంహరించాలని, సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సిహెచ్. చంద్రశేఖర్, విలేకరు సమావేశంలో డిమాండ్ చేశారు. ఏపీఎండిసి సంస్థ అభివృద్ధికి, ఇండ్లు, భూములు, ఇచ్చిన కుటుంబాలకు, రెగ్యులర్ ఉద్యోగం ఇవ్వకుండా, 18 సంవత్సరాలుగా, ఔట్సోర్సు, ట్రైనీ ఉద్యోగం కల్పించారన్నారు. నేటికీ అవుట్ సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా, వేతనాలు చెల్లిస్తున్నారని, ఇప్పుడు ఉన్నట్లుండి, కొందరిని, ఎటువంటి ఉద్యోగ భద్రత లేకుండా,వారికి ఎటువంటి బెనిఫిట్స్ కల్పించకుండా బదిలీ చేయడం చట్ట వ్యతిరేకం అవుట్ సోర్సింగ్ కార్మికులను ట్రాన్స్ఫర్ చేయడం ఏ చట్టం లో ఉందొ యాజమాన్యం చెప్పాలి. కనీసం యాజమాన్యం కార్మిక సంఘాలతో చర్చించకుండా ఏకపక్షంగా ఏప్రిల్ 22న, ట్రాన్స్ఫర్ నోటీసు ఇవ్వడం దుర్మార్గం అన్నారు. మేనేజ్మెంట్ కక్షసాధింపు దోరణలు మానుకొని, అక్రమబదిలీలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. బెరైటీస్ కి అంతర్జాతీయ డిమాండ్ ఉన్న, ఎండి, మేనేజ్మెంట్, లోపాయికారి ఒప్పందం వల్ల, నిల్వ ఉన్న, లక్షల టన్ను లు ముడిసరకు బెరైటీస్ ని తక్కువ ధర కమ్మి, సమస్తను లూటీ చేస్తున్నారని ఆరోపించారు. ప్రత్యమ్నయంగా, బెనిఫిరికేషన్ ప్లాంటు, ఏర్పాటు చేసి, పదికాలాలపాటు సంస్థ ఉండే విధంగా కృషి చేయాలి అన్నారు. లేకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో, సిఐటియు మండల కార్యదర్శి పి జాన్ ప్రసాద్, మండల నాయకులు, కరతోటి హరినారాయణ పాల్గొన్నారు.

# గ్రామాల్లో నీటి ఎద్దడిని నివారణకు చర్యలు తీసుకోండి

**వ్యవసాయ కార్మిక సంఘం ప్రొద్దుటూరు మండల కమిటీ.**



వైయస్సార్ కడప జిల్లా, ప్రొద్దుటూరు (మహి న్యూస్, ఏప్రిల్ 28): ప్రొద్దుటూరు మండలంలోని గ్రామాల్లో నీటి ఎద్దడిని అరికట్టాలని స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు మురళి కి వినతి పత్రం ఇచ్చి అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బాలాజీ శేఖర్ కార్యదర్శి గుర్రం డేవిడ్ రాజ్ లు మాట్లాడుతూ, వేసవి కాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవాలి. ప్రజలకు తాగునీటి కష్టాలు లేకుండా కొన్నిచోట్ల పైపు లీకేజీలు మరమ్మత్తులు చేపించాలి అని అన్నారు. గ్రామాల్లో మంచినీటి మోటర్లు తనిఖీ చేసి రిపేరు ఉంటే ప్రభుత్వమే చేపించాలి. ఈ వేసవి కాలంలో త్రాగునీరు సమస్య తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తు చొరవ చూపాలి అని అన్నారు. ఈ వేసవి కాలంలో కనీస అవసరమైన త్రాగునీరు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలి అని అన్నారు. ఈ వినతి పత్రంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు నోవా సహాయ కార్యదర్శ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం చెయ్యండి సారూలి

**రైతు భూమిని ప్రభుత్వ భూమిగా నమోదు.**




గాలివీడు:ఏప్రిల్28(మహి న్యూస్ ): తన స్వంత భూమిని ప్రభుత్వ భూమిగా రెవెన్యూ అధికారులు నమోదు చేశారని ఆరోపిస్తూ ఓ రైతు ఆవేదన వ్యక్తం చేశారు.గాలివీడు మండలం పేరంపల్లి గ్రామానికి చెందిన కోటకాడపల్లె నివాసి రైతు షేక్ రాజావలి మంగళవారం స్థానిక రెవెన్యూ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సం.2023లో జరిగిన రీసర్వేలో సర్వే నంబర్ 882 లో తనకు చెందిన మొత్తం 2.96 ఎకరాల భూమిలో దాదాపు 2.08 ఎకరాలను ప్రభుత్వ భూమిగా నమోదు చేయడం అన్యాయమని వాపోయారు. ఈ కారణంగా తాను తీవ్రంగా నష్టపోయానని, కుటుంబ జీవనోపాధి ప్రమాదంలో పడిందని తెలిపారు.ఈ సమస్యపై ఇప్పటికే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి పరిష్కారం లభించలేదని, స్థానిక రెవెన్యూ అధికారులను పలుమార్లు సంప్రదించినా స్పందన లేకపోయిందని కన్నీటి పర్యంతమయ్యారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి తన భూమిని తిరిగి తన పేరుమీద నమోదు చేసి న్యాయం చేయాలని రైతు షేక్ రాజావలి విజ్ఞప్తి చేశారు.

# దోమల బెడద... రోగాలతో దడ



పులివెందుల /తొండూరు మహి న్యూస్ ఏప్రిల్ 28 : లక్షలు ఖర్చు చేస్తున్నాం,పారిశుద్ధ్యం మెరుగుపరిచాం అని అధికారులు చెబుతున్నా,తొండూరు మండలం అగడూరు గ్రామంలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. మురుగు కాల్వలు పూడికతో నిండి,వ్యర్థాలు సకాలంలో తొలగించకపోవడంతో దోమలు విపరీతంగా పెరిగిపోయాయి. దోమల బెడదతో గ్రామస్థులు రోగాల బారిన పడి దడదడలాడుతున్నారు.

## క్షేత్రస్థాయిలో దారుణం

గ్రామంలోని ప్రధాన వీధుల్లో మురుగు కాల్వలు చెత్తాచెదారంతో నిండిపోయాయి. నీరు నిలిచిపోయి దోమలకు ఆవాసంగా మారాయి. సాయంత్రం 6 దాటితే చాలు ఇంట్లో దోమల మోత. "పిల్లల్ని బయట ఆడనివ్వలేకపోతున్నాం. రాత్రిళ్లు నిద్ర ఉండట్లేదు. డెంగీ వస్తుందేమోనని భయంగా ఉంది" అని గ్రామంలోని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## లక్షలు ఖర్చు... ఫలితం సున్నా

పారిశుద్ధ్య నిర్వహణ పేరుతో మండల అధికారులు పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తున్నట్టు రికార్డుల్లో చూపిస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో మురుగు సమస్య తీరకపోవడంతో ఆ ఖర్చంతా వృథా అయ్యిందని గ్రామస్థులు మండిపడుతున్నారు.

# జర్నలిస్ట్ జగన్మోహన్ రెడ్డి హత్యకు నిరసనగా జర్నలిస్టుల ఆందోళన




రాజంపేట.మహి. న్యూస్. ఏప్రిల్:28: కడప జిల్లా,రాజంపేట: చిత్తూరు జిల్లా, వి.కోటలో ఆంధ్రజ్యోతి జర్నలిస్టుగా పనిచేస్తున్న జగన్మోహన్ రెడ్డి అవినీతి, అధర్మం, అన్యాయం పై వార్తలు వ్రాసినాడని నేడు మంగళవారం తెల్లవారుజామున వాకింగ్ చేస్తుండగా అతి కిరతకంగా కొంతమంది రౌడీ షీటర్ లు తరిమి తరిమి కత్తులతో నరికి హత్య చేశారు. అందుకు నిరసనగా నేడు రాజంపేట పట్టణంలోని " తెలుగు జర్నలిస్ట్ సంక్షేమ సంఘము మరియు ఏపీ డబ్యూజె మరియు ఏపీ డబ్ల్యే జె యఫ్, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల సంఘల ఆధ్వర్యంలో నేడు రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయం లో జగన్మోహన్ రెడ్డి హత్యకు నిరసనగా ఆందోళన చేపట్టారు.ఈ ఆందోళనలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ఖండించాలని, దాడులపై ప్రభుత్వం ప్రత్యేక చట్టాలను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని,కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, ఆర్థిక సహాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ హెచ్ ఎస్. భావన ఐఏఎస్,కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో.... కొర్రపాటి నాగరాజ ఆచార్య, రామచంద్రయ్య, కళ్యాణ్, ఈశ్వరయ్య, రఘురామ రాజు, భాస్కర్, సుబ్బ నరసయ్య, రమేష్, సురేష్, అశోక్ రెడ్డి, రవి ప్రసాద్, వెంకట రెడ్డి, కార్తీక్, దుర్గయ్య, ప్రసాద్, రెడ్డి ప్రసాద్, నరసింహ పలు జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.



# 30న ఆఫ్-సైట్ ఎమర్జెన్సీ మాక్ డ్రిల్ ను విజయవంతం చేయాలి

**జిల్లా ఇన్చార్జి డిఆర్వో వెంకటపతి**



కడప, మహి న్యూస్ ఏప్రిల్ 28 : ఈ నెల 30వ తేదీన కొప్పర్తి ఇండస్ట్రియల్ ఎస్టేట్ పరిసరాల్లోని అదీప్ ల్యాబొరేటరీ యూనిట్ లో నిర్వహిస్తున్న ఆఫ్-సైట్ ఎమర్జెన్సీ మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ చేపట్టి.. విజయవంతం చేయాలని జిల్లా ఇన్చార్జి డిఆర్వో వెంకటపతి పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్రంలో ఆయిల్, కెమికల్ ఉత్పత్తి కేంద్రాల్లో విపత్తులను ఎలా ఎదుర్కోవాలో అవగాహన కల్పించే.. "ఆఫ్-సైట్ ఎమర్జెన్సీ మాక్ డ్రిల్ నిర్వహణ"పై ఏపీఎస్ డిఎంఏ అధికారులు అన్ని జిల్లాల సంబందిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా ఇంచార్జి డిఆర్వో వెంకటపతి, ఇండస్ట్రీస్ ఇన్స్పెక్టర్ చీఫ్ చిన్నారావ్ సంబందిత శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర సీఎస్ అన్ని జిల్లాల అధికారులతో ఆయిల్, కెమికల్



విపత్తులను సమర్ధవంతంగా ఎదుర్కొనే చర్యలపై అవగాహనను పెంచే.. ఆఫ్-సైట్ ఎమర్జెన్సీ మాక్ డ్రిల్ నిర్వహణ ఏర్పాట్లపై సమీక్షించారు. సిఎస్ విసి ముగిసిన అనంతరం ఇన్చార్జి డిఆర్వో మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు, జిల్లా కలెక్టర్ గారి సూచనల మేరకు, జిల్లా వ్యాప్తంగా అత్యవసర పరిస్థితుల నిర్వహణ సామర్థ్యాన్ని పరీక్షించేందుకు మరియు ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడానికి ఈ నెల 30వ తేదీన ఆఫ్-సైట్ ఎమర్జెన్సీ మాక్ డ్రిల్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మాక్ డ్రిల్ ప్రక్రియ.. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ మార్గదర్శకాల ప్రకారం నిర్వహించ బడుతుందన్నారు. జిల్లాలోని కొప్పర్తి పరిశ్రమల ప్రాంతంలో ఉన్న "అదీప్ ల్యాబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్" మరియు సమీపంలోని పరిశ్రమల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ మాక్ డ్రిల్ ప్రక్రియలో భాగంగా.. అగ్ని ప్రమాదం, ప్రమాదకర రసాయనాల లీకేజీ వంటి అత్యవసర పరిస్థితులను మోడల్ రూపంలో ప్రదర్శించి, సంబంధిత విభాగాల సమన్వయాన్ని పరీక్షించనున్నారన్నారు. మాక్ డ్రిల్ సమయంలో కొప్పర్తి పరిసర ప్రాంతాల్లో భద్రతా కారణాల రీత్యా కొన్ని పరిమితులు అమలులో ఉంటాయన్నారు. ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా, అధికారుల సూచనలను పాటిస్తూ ప్రజలు కూడా సహకరించాలని ఆయన కోరారు. ఈ మాక్ డ్రిల్ పూర్తిగా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగమే అని ప్రజల ప్రాణ, ఆస్తి భద్రతను దృష్టిలో ఉంచుకుని నిర్వహిస్తున్న ఈ విన్యాసానికి ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కెఎంసి కమిషనర్ రాకేష్ చంద్రం, ఇండస్ట్రీస్ ఇన్స్పెక్టర్ చీఫ్ చిన్నారావ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఇండస్ట్రీస్, విద్యుత్, ఫైర్, ఆర్టీవో, వ్యవసాయ అనుబంధ శాఖలు తదితరులు పాల్గొన్నారు.




# టిడ్కో గృహాలను లబ్ధిదారుల నివాసయోగ్యంగా మార్చండి

**ప్రజా చైతన్య యాత్ర సందర్భంగా సరోజిని నగర్లో పర్యటించిన సిపిఎం నేతలు.**

**సమస్యలు పరిష్కారం చేయకపోతే ఆందోళన తప్పదు.**

**సీపీఎం కడప నగర కార్యదర్శి రామమోహన్ హెచ్చరిక**



కడప. మహి. న్యూస్. ఏప్రిల్;28 : .కడప నగరం సరోజినీ నగర్ వద్ద ఉన్న టిడ్కో గృహాల సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలని లేని పక్షంలో సిపిఎం పార్టీ కడప నగర కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాల్సి వస్తుందని ఆ పార్టీ కడప నగర కార్యదర్శి రామమోహన్ హెచ్చరించారు. మంగళవారం నాడు ప్రజా చైతన్య యాత్రలో భాగంగా సిపిఎం నేతలు సరోజినీ నగర్ వద్ద ఉన్న టిడ్కో గృహాలను సందర్శించారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి రామమోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం టిట్కో ఇళ్లను



లబ్ధిదారులకు పంపిణీ చేసినట్టు అట్టహాసంగా ప్రకటన చేసిందన్నారు. దాదాపు 992 నివాస గృహాలు అక్కడ ఉన్నాయని వాటిలో ప్రజలు చేరడానికి సుముఖత చూపడం లేదన్నారు. దీనికి కారణం విద్యుత్తు మంచినీటి సమస్య తీవ్రంగా ఉండటం కారణంగా ప్రజలు అక్కడికి నివాసం ఉండడానికి సుముఖత చూపడం లేదన్నారు. విద్యుత్ మీటర్లు, వైర్లు కొంత మంది వ్యక్తులు దొంగతనానికి పాల్పడుతున్నారని, ఈ సమస్య పరిష్కారానికి సెక్యూరిటీ సిబ్బంది ఉన్నా వారి మీద కూడా దాడులు చేస్తున్నారని ఆయన తెలిపారు. ఇటీవల జరిగిన దొంగతనం సందర్భంగా కొంతమంది వ్యక్తులు గంగయ్య అనే సెక్యూరిటీ గార్డు మీద దాడి చేశారని అతను ఆసుపత్రిలో చేరాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. మోటార్ల ద్వారా మంచినీటిని పైన ఉన్న ట్యాంక్ ద్వారా నింపే ప్రయత్నం జరగడంలేదని, దీని కారణంగా ఇంటిలోకి నీరు వచ్చే అవకాశం లేకుండా పోయిందన్నారు. ప్రజల రోజువారి అవసరాలకు విద్యుత్, మంచినీరు సక్రమంగా అందుబాటులో లేకపోతే ఏ రకంగా నివాసం ఉంటారని ఆయన ప్రశ్నించారు. విడివిడిగా మీటర్లు ఉన్నా అవి నిరుపయోగంగా ఉన్నాయని ఆయన అన్నారు. టిడ్కో లబ్ధిదారులు బ్యాంకుల ద్వారా రుణాలు పొందే అవకాశం లేకుండా ప్రభుత్వమే తాకట్టు పెట్టిందని, దీని కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన విమర్శించారు. లబ్ధిదారులకు అనుకూలంగా నివాసయోగ్యంగా ఉండాలంటే విద్యుత్ సరఫరా, మంచినీటి సౌకర్యాన్ని నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాలని ఆయన




డిమాండ్ చేశారు. లేనిపక్షంలో లబ్ధిదారులతో కలిసి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ పర్యటనలో సిపిఎం నాయకులు దస్తగిరి రెడ్డి, చంద్రారెడ్డి, రామకృష్ణారెడ్డి, నరసింహ పాల్గొన్నారు

# చేనేత జౌళి రంగాన్ని బలోపేతం చేసి ఎగుమతులను ప్రోత్సహించాలి..!

**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**



కడప, మహి న్యూస్ ఏప్రిల్ 28 : భారతీయ వస్త్ర రంగాన్ని ప్రపంచ మార్కెట్ లో మరింత బలోపేతం చేసే దిశగా.. జిల్లాలో జౌలు పరిశ్రమను, ఉత్పత్తుల ఎగుమతులను మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం "టెక్స్ టైల్ ఎగుమతుల విజన్--2030" ప్రణాళికపై రాష్ట్ర చేనేత జౌలు శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి సిసోడియా.. ఆ శాఖ కమిషనర్ రేఖరాణితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. విసి ముగిసిన అనంతరం కలెక్టర్ ఛాంబర్ లో.. రాష్ట్ర ప్రత్యేక ముఖ్య కార్యదర్శి, కమీషనర్ వారి సూచనల మేరకు జిల్లా అధికారులకు టెక్స్ టైల్ ఎగుమతుల విజన్--2030 ప్రణాళికపై జిల్లా కలెక్టర్ పలు ఆదేశాలు, సూచనలిచ్చారు. భారతీయ వస్త్ర (టెక్స్ టైల్) రంగాన్ని ప్రపంచ స్థాయిలో మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం "టెక్స్ టైల్ ఎగుమతుల విజన్--2030"ను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. ఈ ప్రణాళిక ద్వారా 2030 నాటికి దేశ టెక్స్ టైల్ ఎగుమతులను 100 బిలియన్ డాలర్లకు పెంచాలని లక్ష్యంగా నిర్ణయించిందన్నారు. ప్రస్తుతం 2024-25 ఆర్థిక సంవత్సరంలో టెక్స్ టైల్ ఎగుమతులు 37.76 బిలియన్ డాలర్లుగా ఉండగా, ఈ రంగంలో సుమారు 4.5 కోట్ల మందికి ఉపాధి లభిస్తోందన్నారు. నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకోవాలంటే వచ్చే ఐదు సంవత్సరాల్లో దాదాపు 2.7 రెట్లు వృద్ధి సాధించాల్సిన అవసరం ఉందని అధికారులు పేర్కొంటున్నారన్నారు. మన దేశంలో పత్తి, జూట్, పట్టు మరియు మాన్-మేడ్ ఫైబర్స్ ఉత్పత్తిలో ప్రపంచంలో రెండో స్థానంలో ఉన్నప్పటికీ, టెక్స్ టైల్ ఎగుమతుల్లో మాత్రం ఆరో స్థానంలో నిలిచింది. దేశవ్యాప్తంగా 527 జిల్లాల్లో ఉత్పత్తి జరుగుతున్నప్పటికీ, కేవలం 25 జిల్లాల నుంచే 68 శాతం ఎగుమతులు జరగడం గమనార్హం అన్నారు. ప్రపంచ మార్కెట్‌లో మాన్-మేడ్ ఫైబర్స్, ఫాస్ట్ ఫ్యాషన్, టెక్నికల్ టెక్స్ టైల్ మరియు సస్టైనబుల్ ఉత్పత్తుల వైపు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో భారత్ వేగంగా తన ఉత్పత్తి విధానాలను సర్దుబాటు చేసుకోవాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ఈ లక్ష్య సాధన కోసం కేంద్ర టెక్స్ టైల్ మంత్రిత్వ శాఖ నాలుగు దశల కార్యాచరణ ప్రణాళికను రూపొందించిందన్నారు. మొదటి దశలో కాన్సెప్ట్ నోట్‌ను రాష్ట్రాలకు పంపించి అభిప్రాయాలను సేకరించగా, రెండో దశలో జాతీయ స్థాయి కన్సల్టేటివ్ వర్క్‌షాప్ నిర్వహించడం జరిగిందన్నారు. ప్రస్తుతం మూడో దశలో రాష్ట్రాల స్థాయిలో వర్క్‌షాప్‌లు నిర్వహిస్తూ జిల్లాల వారీ ఎగుమతుల సామర్థ్యాలను గుర్తించడం జరుగుతోందన్నారు. తదుపరి దశలో జాతీయ సదస్సులో తుది కార్యాచరణ ప్రణాళికను ఖరారు చేయనున్నారన్నారు. అయితే ఈ రంగం అభివృద్ధికి కొన్ని కీలక సవాళు కూడా ఉన్నాయని, ఎగుమతులు ప్రధానంగా అమెరికా, యూరప్ మార్కెట్లపైనే ఆధారపడటం, పత్తి ఉత్పత్తులపై అధిక మొగ్గు చూపడం, రవాణా మరియు విద్యుత్ ఖర్చులు అధికంగా ఉండడం, సస్టైనబిలిటీ ప్రమాణాల్లో లోపాలు, అలాగే మీఎస్ఎంఈ రంగంలో ఆర్థిక, సాంకేతిక పరిమితులు మొదలైన అంశాలు టెక్స్ టైల్ రంగం వృద్ధికి ఆటంకంగా మారుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక అవకాశాలు ఉన్నట్లు గుర్తించారన్నారు. విశాఖపట్నం, అనకాపల్లి, గుంటూరు, పల్నాడు జిల్లాలను చాంపియన్ జిల్లాలుగా ఎంపిక చేయగా, తూర్పు గోదావరి, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, ప్రకాశం, బాపట్ల, నెల్లూరు, తిరుపతి, వైఎస్సార్ కడప, అన్నమయ్య, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలను ఆస్పిరేషనల్ జిల్లాలుగా గుర్తించడం జరిగిందన్నారు. కాగా.. సమన్వయంతో కూడిన ప్రణాళిక, రాష్ట్రాల భాగస్వామ్యం, మరియు సమర్థవంతమైన అమలు ద్వారా భారత్ టెక్స్ టైల్ రంగంలో విశేష ప్రగతి సాధించి, 2030 నాటికి 100 బిలియన్ డాలర్ల ఎగుమతి లక్ష్యాన్ని చేరుకునే అవకాశాలు ఉన్నాయని ఆ దిశగా జిల్లాలోని టెక్స్ టైల్ ఉత్పత్తి వనరులను సమర్థవంతంగా సద్వినియోగం చేసుకుని.. భారత వస్త్ర ఉత్పత్తుల ఎగుమతుల వృద్ధిలో మనం కూడా భాగస్వామ్యం కావాలని కోరారు. జిల్లాలో ఉన్న చేనేత, జౌళి ఉత్పత్తులను గుర్తించి.. ఎగుమతులను ప్రోత్సహించాలన్నారు. ఇంకను ఎవరైనా కొత్త యూనిట్లను ప్రారంభించే ఆలోచన ఉన్న ఔత్సాహికులకు ప్రోత్సాహం ఇవ్వాలన్నారు. కొత్త యూనిట్ల ఏర్పాటుకు అవసరమైన వనరులను గుర్తించాలన్నారు. చేనేత సంఘాలను కూడా ప్రోత్సహిస్తూ జిల్లాలో చేనేత జౌలు పరిశ్రమ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్లూమ్స్ ఏడి పిచ్చేశ్వర నాయుడు, ఏపీఐఐసి జెడ్ఎం శ్రీనివాసమూర్తి, ఇండస్ట్రీస్ జిఎం చాంద్ బాషా, హ్యాండ్లూమ్స్ ఏడిఓ శేషగిరిరావు, టెక్సానా కంపెనీ హెచ్ఆర్ హరికృష్ణ, ఆదిత్య బిర్లా హెచ్ఆర్ ప్రభాకర్, సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED AT #1/704, PARK STREET, NEAR OLD BUSTAND, JAMMALAMADUGU-516434,YSR KADAPA DIST, A.P
PRINTED AT VSAR PRINTERS, YSR KADAPA DIST, 516004. RNI NO : APTEL/25/A0108. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com